SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక చందా వివరాలు

	పోస్టుద్వారా రు. పై.	ఏజంటుద్వారా రు. పై.
1 సంవత్సరము	62-00	44-00
6 నెలలు	31-00	22-00
3 నెలలు	15-50	11-00
1 నెల	5-25	3-75

మేనేజరు, ఆంధ్రపత్రిక

ఆంధ్రపత్రిక

Regd H NO 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 55, సంచిక 267

విజయవాడ, సోమవారం 30-12-1968 THE ANDHRA PATRIKA ఉదయం *** 6 పుటలు : 12 పైసలు



శ్రీకాకుళంలో తిరిగి గిరిజన ఉగ్రవాదులచే పోలీసులపై కాల్పులు

ముందెంకల్లు గ్రామంపై 1000 మంది నక్సలైట్ల దాడి: రు 20 వేల ఆస్తి లూటీ

తుపాకులు, గొడ్డళ్లతో ఒక ఇంటిపైన, రెండు దుకాణాలపైనఅఘాయిత్యం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాదు 29 డిసెంబరు: సుమారు వేయిమంది గిరిజన కమ్యూనిస్టు ఉగ్రవాదులు తుపాకులు, గొడ్డళ్లు మొదలైన మారణాయుధాలతో శ్రీకాకుళం జిల్లాలోని ముందెంకల్లు గ్రామంలోని ఒక ఇంటిపైన, రెండు దుకాణాలపైన దాడిచేసి రు. 20,000 విలువగల ఆస్తిని దోచుకుపోయారు.

ఈ సంఘటన గతశుక్రవారం రాత్రి జరిగినట్లు నేడిక్కడి పోలీసు కేంద్ర కార్యాలయానికి అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తోంది.

ఈ సందర్భంగా గిరిజనులకు, పోలీసులకు మధ్యకాల్పులు జరిగాయి. పోలీసులలో ఎవరికీ గాయాలు తగులలేదు. గిరిజనులు ఎవరైనా గాయపడింది లేదీ తెలియలేదు.

ముందెంకల్లు గ్రామంలో యీ సంఘటన జరిగింది. గిరిజనులు యీ గ్రామంలోని వెంకటేశ్వర్లు అనే ఆయన ఇంటిపైన, విఠల్ ప్రసాద్, జనార్ధనరావు అనేవారి దుకాణాలపైన దాడులు జరిపారు. ఈ సమాచారం తెలియగానే, అక్కడికి దగ్గరలోగల అవుట్‌పోస్ట్‌లో ఉన్న ఒక హెడ్‌కానిస్టేబులు, ముగ్గురు కానిస్టేబుల్సు ఆ చోటికి వెళ్ళారు. గిరిజనులు మొదట పోలీసులపై కాల్పులు జరిపారు. పోలీసులు ప్రతీకారంగా కొద్ది రౌండ్లు కాల్పులు జరిపారు.

గిరిజన ఉగ్రవాదులను ఎట్టుకొనడానికి అదనపు పోలీసు సూపరింటెండెంటు, పార్వతీపురం డివ్యూటీ సూపరింటెండెంటు దర్యాప్తు జరుపుతూ, గాలింపులు చేస్తున్నారు.

యిదే ప్రాంతంలో గిరిజనులు ఎనిమిది రోజుల కాలంలో పోలీసులపై దాడి జరపడం ఇది రెండవసారి. డిసెంబర్ రెండవ తేదీన ఫూల్ పత్తి కొండల సమీపంలో దుర్భేద్యమైన పొదల గిరిజనుల గుంపు ఒకటి మారణాయుధాలతో పోలీసులను ఎదుర్కొన్నది. వారిని చెల్లాచెదురు చేయడానికి పోలీసులు అప్పుడు 19 రౌండ్లు కాల్పులు జరిపారు.

సంతాప సూచకమైన వ్యోమగాములు

గ్లాస్గో, డిసెంబర్ 29: భారరహిత స్థితిలోనున్న అంతరిక్ష యాత్రీకులకు సంతాప సూచకమైన అమెరికా శాస్త్రవేత్తలు సంప్రదించుండదని అమెరికా శాస్త్రవేత్తలు సంవార్షిక సమావేశంలో పేర్కొన్నారు.

అంతరిక్ష యానంలో ఇప్పటివరకు అందిన సమాచారంబట్టి చూస్తే వ్యోమగాములు తమకు ఇంకా పిల్లలు కావాలనుకొంటే అంతరిక్ష యాత్రలను మానుకొనవలసి ఉంటుందని హోహియో బవులింగ్ విశ్వవిద్యాలయంలోని ఆచార్యుడు డా. ఇర్విన్ వ్రోస్టర్ అన్నారు.

అపోలో-8 యాత్రికుల ఆరోగ్యంలో విశేషంలేదు

అపోలో—8 అంతరిక్ష యాత్రికులను యార్క్‌టౌన్ నౌకమీద పరీక్షచేసిన వైద్యబృందం నిన్న ఒక ప్రకటనచేస్తూ వ్యోమగాముల ఆరోగ్యంలో ఆశ్చర్యపరచవలసిన కొత్త అంశాలేవీ బయటపడలేదనీ, అనుకున్న ప్రకారమే వారి ఆరోగ్య పరిస్థితులు ఉన్నదనీ పేర్కొన్నారు.

వారు మరొకసారి అంతరిక్ష యాత్ర చేయటానికికూడా ఎటువంటి అడ్డంకి లేదు. వారి బరువు ఏడు పౌనులు తగ్గింది అని వైద్యుల బృందం పేర్కొన్నది.

అపోలో—8 యాత్ర ముగించుకుని పూర్తి విశ్రాంతి తీసుకున్న తరువాత వ్యోమగాముల నాయకుడు ఫ్రాంక్ బోర్మన్ నిన్న యార్క్‌టౌన్ నౌకమీదికి వచ్చి తమను సుమారు 10 అడుగుల పైళ్లు తిప్పి సురక్షితంగా భూమికి చేర్చిన అపోలో—8 కెప్టెనుకు ఆప్యాయంగా చూస్తూ "అది అద్భుతమైన నౌక" అని అన్నారు.

భూమండలానికి తిరిగివస్తూ విశేషమైన వేడికి లోనైన అపోలో—8 నౌక నల్లబడి పోయింది.

ఆండర్స్‌కు ప్రమోషన్

అపోలో—8 అంతరిక్ష యాత్రీకులలో చిన్నవాడైన వైమానికదళ మేజర్ ఆండర్స్‌ను అమెరికా అధ్యక్షుడు జాన్సన్ లెఫ్టినెంట్ కర్నల్ హోదాకు ఉద్యోగాభివృద్ధినిస్తారు అన్నారు.

వ్యోమగాములు తాము తొలిసారిగా జరిపిన అంతరిక్షయానం అనంతరం వారి ఉద్యోగాలలో ఒక మెట్టు పైకి పదగలమని శ్రీ జాన్సన్ గత ఆగస్టులో చేసిన విధాన ప్రకటన ప్రకారము ఇప్పుడు మేజర్ ఆండర్స్‌కు కొత్త పదవి లభించినట్లు అధికార ప్రకటనలో పేర్కొన్నారు.



చైనా చే అణ్వస్త్ర పరీక్ష

పెకింగ్ అధికార ప్రకటన

హాంగ్‌కాంగ్, డిసెంబర్ 29: చైనా రెండవ హైడ్రోజన్ బాంబు ప్రయోగం జరిపినదని చైనా నిన్న ప్రకటించింది.

మొదటి హైడ్రోజన్ బాంబు పరీక్ష 18 మాసాల క్రితం జరిగింది.

ఈ నెల 27వ తేదీన పశ్చిమ ప్రాంతంలో జరిపిన ఈ ప్రయోగం విజయవంతమైనదని పెకింగ్ రేడియో, నవచైనా వార్తా సంస్థలు ప్రకటించాయి. ఇతర వివరాలు వెల్లడించలేదు.

ఇది మూడు మెగా టన్నుల శక్తి కలదని అమెరికా అణుశక్తి సంస్థ ప్రకటించింది. చైనా మొదటి అణ్వస్త్రాన్ని 1964 అక్టోబరు 16న పరీక్షించింది. ఇప్పటివరకు ఏడు అణ్వస్త్ర పరీక్షలు జరిపింది.

చైనాలో సాంస్కృతిక విప్లవం ఫలితంగా అణ్వస్త్ర పరీక్షల కార్యక్రమానికి అంతరాయం కలిగి ఉంటుందని పరిశీలకులు భావించారు. చైనా ఆర్థిక వ్యవస్థ దెబ్బతినడం కూడా ఇందుకు ఒక కారణంగా పేర్కొన్నారు.

మొన్న జరిపిన ప్రయోగం విజయవంతం కావడానికి మావో ఆలోచనా ధోరణికి ఘన విజయమని పెకింగ్ రేడియో ప్రకటించింది.

దూర లక్ష్యాలకు వెళ్లే రాకెట్ల కోసం చైనా అణ్వస్త్ర వాహకాలను వినియోగిస్తున్నది అని అమెరికా, జపాన్‌ల భావిస్తున్నవి.

అమెరికా, రష్యాల అణ్వస్త్ర గుత్తాధిపత్యాన్ని ఛేదించడమే తన ఉద్దేశమని పెకింగ్ రేడియో తెలిపింది.

అవసరమని భావించినప్పుడల్లా అణ్వస్త్ర పరీక్షలు జరుపుతామని, ఇవి సాధ్యమైనంత వరకు తక్కువే ఉంటాయని చైనా తెలిపింది.

ఉర్దూ భాషాభివృద్ధికి అన్యాయంజరుగదు

హైదరాబాద్ సభలో మంత్రి పి. వి. హామీ: మైనారిటీ భాషల పట్ల విశాల దృక్పథం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 29:

ఉర్దూ భాషాభివృద్ధికి ఎలాంటి అన్యాయమూ జరుగదని రాష్ట్రంలో మాట్లాడే ఉర్దూ, తదితర అల్పసంఖ్యాకుల భాషల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం విశాల దృక్పథాన్ని అవలంబిస్తోందని విద్య, అధికార భాషా వ్యవహారాలశాఖా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడు ఆంధ్రప్రదేశ్‌లోని ఉర్దూ మాట్లాడే ప్రజలకు హామీ ఇచ్చారు.

అంజుమాన్‌తరాక్కీ ఉర్దూ ఏ వార్షిక సమావేశపు శ్రీ నరసింహారావు నేటి ఉదయం ఉర్దూ హాలులో ప్రారంభోత్సవం చేశారు. అంజుమాన్ అధ్యక్షుడు, మాజీ అంతరంగిక శాఖామంత్రి శ్రీ మీర్‌అహ్మద్‌అలీఖాన్ సభకు అధ్యక్షత వహించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలనుంచి వచ్చిన ప్రతినిధులు సభకు హాజరయ్యారు.

శ్రీ నరసింహారావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, ఉర్దూ, తదితర అల్ప సంఖ్యాకభాషల విషయంలో రాష్ట్రప్రభుత్వం విశాల దృక్పథాన్ని అవలంబించినప్పటికీ, యింకా ఏవైనా లోటుపాట్లు వున్నట్లయితే ప్రభుత్వం వాటిని తప్పకుండా సరిదిద్దగలదన్నారు. అయితే ప్రజలు ముఖ్యమంత్రిని గాని, విద్యా మంత్రిని గాని నిందించకూడదన్నారు. తాను ఉర్దూ బోధనాభాషగా విద్యనభ్యసించాడని, ఉర్దూ అభిమానినని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉర్దూపై ప్రత్యేక శ్రద్ధ వహించడమే కాక ఉర్దూ భాషలోపాటుగా పరిపూర్ణంగా అది అభివృద్ధి చెందగలదని ఆయన చెప్పారు.

ప్రస్తుతం తెలుగును రాష్ట్రంలో అధికార భాషగా చేయడానికి ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తోందని ఆయన అన్నారు. అయితే ప్రభుత్వానికి పెక్కు ప్రతిబంధకాలు ఎదురవుతున్నందువల్ల ఈ పని అంత సులువైనదిగా కన్పించడం లేదన్నారు. జూనియర్ కళాశాలల ప్రారంభం విషయంలో కూడా పరిస్థితి యిలాగే వున్నదన్నారు. తెలుగు బోధనా భాషలో జూనియర్ కళాశాలలను ప్రారంభించిన తర్వాత యితర భాషలలో కూడా జూనియర్ కళాశాలలను ప్రారంభించే వ్యవహారాన్ని ప్రభుత్వం చేపట్టగలదన్నారు.

శాసనసభ ఆమోదించిన అధికార భాషా బిల్లు వల్ల ఉర్దూ ప్రతిపత్తి దెబ్బ తినగలదను కోవడం పొరబాటన్నారు. ఉర్దూతో పాటుగా యితర భాషలకు కూడా రక్షణలు కల్పించబడుతున్నాయి.

ఉర్దూ భాషాభిమానులు తొందరపడకూడదని, అందరికీ సంతృప్తికల్గించే పరిష్కారం కుదరగలదని శ్రీ నరసింహారావు చెప్పారు.

తెలుగు బోధనా ఒకగా వుండే కళాశాలలను ప్రారంభించవలసిందిగా వివిధ జిల్లాలనుంచి విన్నపాలు వస్తున్నాయని ఆయన వెల్లడించారు. తెలుగులో పాఠ్యగ్రంథాలు రాయగల వ్యక్తులు లేనందువల్ల నూ, తగినంతమంది ఉపాధ్యాయులు లభ్యం కానందువల్లను యిది సాధ్యంకాదన్నారు. అందుచేత మొదటి ఇంటర్మీడియెట్ దశనుంచి ప్రయోగాత్మకంగా తెలుగులో బోధన ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినదన్నారు.

ఇంగ్లీషు భాషవల్ల గొప్ప ప్రమాదం వున్న

(మిగతా 2 వ పేజీలో)

బెరూట్ విమానాశ్రయంపై ఇజ్రేలీ హెలికాప్టర్ల దాడి

13 పెద్ద విమానాలు దగ్ధం: టెల్ అవీవ్ చర్యపట్ల అమెరికా తీవ్ర నిరసన

బెరూట్, డిసెంబరు 29:

ఇజ్రేలీ హెలికాప్టర్లు నిన్న రాత్రి బేరూట్ అంతర్జాతీయ విమానాశ్రయంమీద ఆకస్మిక దాడిజరిపి బాంబులు వేసిన ఫలితంగా 13 విమానాలు దగ్ధమైనవని బెరూట్ రేడియో అధికారికంగా ప్రకటించింది.

ఈ అమానుషమైన దాడి ఫలితంగా విమానాశ్రయంలోని మిడిల్ ఈస్ట్ ఎయిర్ లైన్స్ సంస్థ విమానాలకు మంటలు వ్యాపించినవని, అగ్నిమాపక దళాలు ఇప్పటికీ మంటలు ఆర్పడానికి తీవ్ర కృషి చేస్తున్నవని రేడియో తెలిపింది.

ఈ దాడి నిన్న రాత్రి భారత కాలమానం ప్రకారం ఒంటిగంటకు జరిగింది.

ఏథెన్స్ విమానాశ్రయంలో ఇజ్రేలీకు చెందిన 707 బోయింగ్ విమానంపై అరబ్‌లు కాల్పులు జరిపిన రెండురోజుల తర్వాత నిన్న ఇజ్రేలీ విమానదళం ఈ దాడి జరిపింది.

అరబ్బులు ఏథెన్స్‌లో ఇజ్రేలీ బోయింగ్ విమానంపై పరుతుపాకులతో కాల్పులు జరిపారు. హెచ్చు శక్తిగల గ్రెనేడ్‌లను విసిరారు. విమానం పూర్తిగా దెబ్బతిన్నది.

బెరూట్ విమానాశ్రయం మీదుగా ఒక ఇజ్రేలీ హెలికాప్టర్ ముందుగా ఎగిరి, ఆ తర్వాత విమానాశ్రయంలో పెద్ద ప్రేలుడు వినిపించినదని ప్రత్యక్షంగా చూచిన వ్యక్తి ఒకరు చెప్పారు.

ఇంతలో మరొక హెలికాప్టర్ వచ్చి బాంబు వేయగా మళ్లీ ప్రేలుడు సంభవించింది. హెలికాప్టర్‌నుంచి మండుతున్న కాగితాలు క్రింద పడటం చూచారు. అవి క్రింద పడగానే నేలమీద మంటలు వ్యాపించాయి.

విమానాలు తదితర వస్తువుల దహనకాండ సుమారు రెండుగంటలసేపు జరిగింది. వెంటనే అగ్ని మాపక దళాలు వచ్చి మంటలు ఆర్పడం ప్రారంభించాయి.

లెబనాన్ ప్రజలు ఆగ్రహావేశాలు కాకుండా

(మిగతా 2 వ పేజీలో)

ఇజ్రేల్‌కు 50 ఫాంటం విమానాలు

అమెరికా ప్రకటనపట్ల అరబ్బుల నిరసన

కైరో, డిసెంబరు 29: ఇజ్రేల్‌కు 50 ఫాంటమ్ విమానాలను విక్రయిస్తున్నట్లు అమెరికా చేసిన ప్రకటనపై అరబ్ రాజధానులలో అధికారవర్గాలవారువ్యాఖ్యానిస్తూ పశ్చిమాసియా సమస్య గౌరవప్రదంగా పరిష్కారం కావడానికి ఈ చర్య తోడ్పడదని అన్నారు.

జాన్సన్ ఇజ్రేల్ పట్ల పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని, నిక్సన్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత ఫాంటమ్ విమానాల విక్రయం వ్యవహారాన్ని రద్దుచేయగలదని తాము ఆశిస్తున్నామని ఈజిప్టు అధికార వర్గాలవారు చెప్పారు.

పొగాకు పరిశ్రమ అభివృద్ధికి బోర్డు

మంత్రి శ్రీ నారాయణ రెడ్డి వెల్లడి: ఎగుమతి సుంకాల రద్దుకు సూచన

విజయవాడ, డిసెంబరు 29:

చట్టబద్ధమైన పొగాకు బోర్డు త్వరలో ఏర్పడగలదని అది ఏర్పడినప్పుడు పొగాకు పరిశ్రమ నిరంతరం ఎదుర్కొంటున్న చిన్న, పెద్ద సమస్యలన్నీ తొలిగిపోగలవు అని ఈ రోజు సాయంత్రం కెనాల్ అతిథి గృహంలో జరిగిన పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో కార్మిక, వాణిజ్య శాఖల మంత్రి శ్రీ కె. వి. నారాయణ రెడ్డి ప్రకటించారు.

ఈ విషయాన్ని తాము కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదించి, చట్టబద్ధమైన బోర్డు ఏర్పడేలా లేక చట్టబద్ధం కాని బోర్డు ఏర్పడేలా ఆదే అంశంపై చర్చలు జరుపుతామని, వీలైనంత త్వరలో బోర్డు ఏర్పాటానికి కేంద్రప్రభుత్వం నిశ్చయించిందని ఆయన విశదం చేశారు.

3వ్వల కోట్ల ఎలువగల నాటు, మధ్యరకం పొగాకు అమ్ముడుపోకుండా నిల్వలుండిపోవటం ప్రస్తావించి శ్రీ నారాయణరెడ్డి ఎగుమతి సుంకాలు రద్దుచేస్తే యితర దేశాల పొగాకు రేట్లతో మనదేశపు పొగాకు నిలవగలదని ఆయన సూచించారు.

పారిశ్రామిక ఉత్పత్తి అధికం చేయటానికి పారిశ్రామిక శాంతి నెలకొల్పటం ఎంతైనా అవసరం అని, అందుకు యజమానులు, కార్మికులు సంప్రదింపులు జరుపుకొని పరిష్కారం చేసుకోటం ఉత్తమోత్తమమైన మార్గం అని, యీ మార్గాన్ని ప్రభుత్వం ప్రోత్సహించేందుకే నేటివరకు పారిశ్రామిక తగాదాలలో ప్రభుత్వం జోక్యం కల్పించుకోటం లేదు అని స్పష్టం చేశారు.

ఈ సంప్రదింపులు విఫలమైనప్పుడు రాజీ యంత్రాంగం పని ప్రారంభిస్తుందని, అయితే యీ పని చాలా వ్యవధి తీసుకుంటోంది అని విశదం చేసి, యింత కాలయాపన కాకుండా ఒక కాల నిర్ణయం నియమించి తరువాత మధ్యవర్తి పరిష్కారానికి పదివేయటాన్ని ప్రోత్సహించాలి అని ప్రకటించారు.

డిబెంచర్ల ద్వారా గ్రామాల్లో మిగులు సొమ్ము సేకరణ

—డాక్టర్ గాడ్గిల్ సూచన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 29: గ్రామాలలోని మిగులు నిధుల సేకరణకుగాను నాల్గవ ప్రణాళిక కాలంలో సుమారు రు 300 కోట్లమేరకు గ్రామీణ డిబెంచర్ల విక్రయానికి ప్రణాళికా సంఘం ఆలోచనలు చేస్తున్నది.

ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ డి. ఆర్. గాడ్గిల్ నేడిచ్చట భారత అర్థశాస్త్ర సంఘం స్వర్ణోత్సవాల సందర్భంలో జరిగిన గోష్ఠిలో పాల్గొంటూ ఈ విషయాన్ని వెల్లడించారు.

గ్రామీణులనుంచి పంపుసెట్లు, ట్రాన్సిస్టర్లు, ఇంకా కొన్నిరకాల విలాసవస్తువులకు గిరాకీ హెచ్చుగా వుందని, టీవీసెట్ల వ్యవసాయ విస్తరణ (అధిక దంటలు) వల్ల రైతులలో సంప్రవృత్తి పెరిగిందన్న నిదర్శనం కనపడుతున్నదన్నారు.

స్వయపోషకపు రాజీవిధాన్ని విధించడానికి ముఖ్యమంత్రులు సహకరిస్తున్నట్లయితే, డిబెంచర్ల ద్వారాఅయినా గ్రామాలలోని మిగులు నిధుల సేకరణకు ప్రయత్నాలు జరగగలవనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

న్యూఢిల్లీ, డిసెంబర్ 29: దేశంలో వైద్య విద్య, వైద్య సౌకర్యాల పరిస్థితి ఏమీ బాగా లేదని కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ సత్య నారాయణసిన్హా నేడు ఆందోళన వెలిబుచ్చారు.

దేశంలో నక్సలైట్ల కార్యకలాపాలు

వివిధ రాష్ట్రాలలో పరిస్థితుల వివరాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 29:

దేశంలోని వివిధ ప్రాంతాలలో ఉగ్రవాదుల కార్యకలాపాలు మావో నినాదాలు వ్రాయడం, కరపత్రాలు పంచిపెట్టడం వరకే పరిమితమై వున్నవని ఇప్పట్లో పెద్దదెత్తున దౌర్జన్యచర్యలు జరిగే ప్రమాదం లేదని యు. ఎన్. ఐ. విలేఖరులు జరిపిన పరిశీలన ద్వారా వెల్లడైంది.

దేశంలోని వివిధ రాష్ట్రాలలో యు. ఎన్. ఐ. వార్తా సంస్థ విలేఖరులు మంత్రులతోను బాధ్యతగల ఉన్నతాధికారులతోను ఇంటర్వ్యూలు జరపడం ద్వారా ఉగ్రవాదుల కార్యకలాపాలను గురించి కొంత సమాచారం సేకరించారు.

కొన్నిచోట్ల, చెదురుమదురుగా ఉగ్రవాదులచే దౌర్జన్య సంఘటనలు జరిగి నప్పటికీ ఇప్పట్లో పెద్దఎత్తున పోరాటాలు సంభవించే అవకాశం లేదని, ఎలునా అధికారులు గట్టి నిఘాపేసి వుంచారని వెల్లడైంది.

నక్సలైట్లని పిలువబడుతున్న ఉగ్రవాదులు అఖిలభారత సమన్వయ కమిటీని ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుపుతున్నప్పటికీ ఇంకా వారు గ్రూపులుగానే విడిపోయివున్నారు. ఈ గ్రూపులను కూడగట్టే సమర్థవంతమైన నాయకత్వాన్ని ఉగ్రవాదులు కలిగిలేరు.

వివిధ రాష్ట్రాలలో ఉగ్రవాదుల పరిస్థితి క్రింది విధంగా వున్నది.

కేరళ: కేరళలో ఉగ్రవాదులు సమైక్యశక్తిగా లేరు. ఇటీవల పూతీపల్లి, తెల్లచేరి పోలీసు స్టేషన్లమీద దాడి చేసిన గ్రూపు గతివారినుంచి దూరమైంది. గత అక్టోబరులో కలకత్తాలో సమావేశమైన ఉగ్రవాదుల అఖిలభారత సమన్వయ కమిటీ నుంచి కూడా ఈ గ్రూపు వేరైంది.

ఈ గ్రూపునాయకుడైన కున్నికల్‌నారాయణన్‌ను రెండేళ్ళక్రితం పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టాడన్న ఆరోపణపై మార్క్సిస్టుకమ్యూనిస్టు పార్టీ తొలగించింది. పోలీసు స్టేషన్లపై దాడి జరగడానికి నాయకత్వం వహించిన వారిని అరెస్టు చేయడంలో ప్రజలు సహకరించినందున నారాయణన్ గ్రూపునకు ప్రజలలో సలుబడి లేదని వెల్లడైంది.

కేరళలో వివిధ గ్రూపుల నాయకుల మధ్య విభేదాల ఫలితంగానే ఉగ్రవాదగ్రూపులు విలీనంకాలేకపోతున్నవని పరిశీలకులు పేర్కొన్నారు. మిశ్రమ ప్రభుత్వంలో మెజారిటీ పక్షమైన మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఉగ్రవాదులను లాలిస్తూ విజ్ఞప్తులు చేస్తున్నది. ముఖ్యంగా నారాయణన్ కుమార్తె అజిత గొప్పవిప్లవకారిణిగా విద్యార్థులలో గౌరవాన్ని పొందుతున్నది. ఇది మార్క్సిస్టు పార్టీ వారికి తెలుపబడివున్నది. అయినా ఉగ్రవాదులకు అగ్రనాయకుడెవ్వరూ లేరని మార్క్సిస్టు పార్టీవారు సంతృప్తి పడుతున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో

ఆంధ్రప్రదేశ్‌లో ఉగ్రవాదుల కార్యకలాపాలను రాష్ట్రప్రభుత్వం అప్రమత్తంగా గమనిస్తున్నది. ఈ ఉగ్రవాదులకు ఆయుధాలకు ప్రాధాన్యం యివ్వకుండానే, అణచివేతకు గురయ్యే వర్గాలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఇటీవలే తొమ్మిది స్టేటూన్లప్రత్యేక సాయుధ పోలీసు దళాలు శ్రీకాకుళంజిల్లాలో తరలించబడినవి. శ్రీకాకుళంజిల్లా గిరిజన ప్రాంతాలలో కొన్ని దౌర్జన్య సంఘటనలు జరిగినాయి.

తెలంగాణా ప్రాంతంలోని నల్లగొండ, ఖమ్మం, వరంగల్లు జిల్లాలలో పోలీసుబిరాలు ఏర్పాటు చేయబడినవి.

శ్రీకాకుళంజిల్లా పార్వతీపురం గిరిజన ప్రాంతంలో మినహా రాష్ట్రంలో మరెక్కడా ఉగ్రవాదుల కార్యకలాపాలు లేవని రాష్ట్ర పోలీసుఛీఫ్ కెప్టెన్ జనరల్ వెల్లడించారు. శ్రీకాకుళంజిల్లాలోనైనా స్థానికంగా చెదురుమదురుగా జరిగిన సంఘటనలు తప్ప ఉగ్రవాదులు కదిలాలంటూ ఏమీలేవని ఆయన చెప్పారు

ఆంధ్రలో ఉగ్రవాదులకు వారిచర్యలకంటే ఎక్కువగా పబ్లిసిటీ లభించింది. భూస్వాములు, సంఘ వ్యతిరేక శక్తులు కొన్ని సందర్భాలలో ఉగ్రవాదుల కర్యలను తప్పనివారిచే ప్రోత్సహించబడిన కార్యకలాపాలను విమర్శించి తద్వారా చట్టబద్ధమైన చర్యలు తమమీదకు రాకుండా తప్పించుకోజూస్తున్నారు.

(మిగతా 2 వ పేజీలో)

ఆంధ్రసచిత్రవారపత్రిక

సంక్రాంతి ప్రత్యేక సంచిక

ఆకర్షణలు!

ఫిలిం బాలెట్

వనితాలోకం పోటీ ప్రకటన

సినీతారలవ్యాసాలు

ప్రత్యేక వ్యాసాలు, కార్టూన్లు

ఇంకా ఎన్నో!

ఎక్కువ పేజీలు - వెల మామూలే!

మీ కాపీని ఏజంటుపద్ద రిజర్వు చేసుకోండి

ఓపులూరు గ్రామపంచాయితీ

రెండవ నోటీసు

కృష్ణాజిల్లా, గన్నవరం తాలూకా ఓపులూరు గ్రామపంచాయితీ పరిధిలోని మాదిరి బస్తీలో రీడింగురూము కట్టుటకు పేర్కొనుచు తేది: 10—1—1969 తేదీ సాయంత్రం 4—30 గంటలకు పంచాయితీ సమావేశానికి చేరగాని, వారు అధికారం యిచ్చిన వారి చేరగాని తీసుకోబడును. లేదే లోపల సాయంత్రం 5 గంటలకు రెండవ నోటీసు ఇవ్వబడును. మరిగా వివరములు ఆఫీసు పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.

రీడింగురూమునిర్మాణపు అంచనా రు: 8000—00
ధనావత్తు రు: 250—

డి. వి. రామారావు,
సర్పంచి.

మిషనరీ అమ్మకము

మోడి—మెషినులు హైర్—పర్చేస్ పద్ధతుల మీద అరువిడబడును. ముందుగా మొదటి వాయిదా చెల్లించినట్లయితే, "అయిదు ఏండ్ల" కాలములో— నెలకు/మూడు నెలకు/ ఆరు నెలలకు ఒక మారు వరుసగా చెల్లించవచ్చును. అస్తి సెక్యూరిటీ అవసరము— రేయిలు—వెల్డింగ్, ట్రాన్స్‌ఫార్మర్లు—డ్రిల్లింగులు—గ్రైండర్లు, ప్రింటింగు కటింగు, బాండ్‌సా మెషినులు శ్రేష్టమైనవి! నమ్మదగిన ధర లతో గలవు. వేలకొద్దీ 'మోడి' మెషినులు ఏండ్ల తరబడిగా దక్షిణ ఇండియా యంతటా పనిచేయుచున్నవి. అయిదు ఏండ్ల గ్యారంటీ ఇవ్వబడును. ఉచితంగా యంత్రము నడిపి చూపబడును. వెంటనే రెడీకి చేస్తాము.

MODI AGENCY
145/8, Broadway, Madras—1.

మునిసిఫుపట్టం ఎస్టేటు ఎడాప్టేషన్ ట్రిబ్యునల్ జిల్లాజడ్జీవారి కోర్టులో

T. O. P. 40 of 1968

Between:

నిత్యనాథ వెంకటరావు — పిటిషనరు.

And

1 శ్రీ కొల్లా సత్యయ్యగారు Managing Trustee శ్రీ సీతారాములింగస్వామి వారు etc tempore of శ్రీ నగరి and 10 others — రెస్పాండెంట్లు

జనరల్ నోటీసు

ఇందుమూలన సమస్తమైనవారికి తెలియజేయునదేమనగా విజయ గరంలాలాకా, శ్రీ మంగళగిరిపురంలోని సీతారాములింగస్వామి, వెంకటేశ్వరస్వామి స్వయంవరమేశ్వరి దేవాలయముల భూములకు రైతువారిపట్టాలు జారీ కాబడినందున ఎవరు టెంపిల్సుకు ఎస్టేటు ఎడాప్టేషన్ ట్రిబ్యునల్ కోర్టులో పిటిషన్ కాబడిన లక్ష్మన్న, ఇంటరీం ఆర్డర్ పైనల్ కాంపెన్‌షనులో సదర్లకు నిమిత్తము కోర్టులో ఇదివరకో Interlocutory గా ఉంచి వేయబడిన రు. 20,106—35లో నుండి తిరిగి పిటిషన్ వాటాదార్లకు పంపకం చేయగా మిగుల్చుకు రావలసిన రు. 213—74లు తిరిగివ్వమని కోరుచూ దాఖలు చేసిన పిటీషను తే. 3—1—1969 న ఏగలు 11 గంటలకు హైకోర్టులో తీర్మానించడమవుతుంది. కనుక ఎవరికి ఎట్టి ఆక్షేపణలు ఉన్నను అట్టి నమనాని వకీలుద్వారాగాని హాజరై మనవి తెలియపరచవలెను లేని ఎడల పిటిషను మీద తీర్మానించవలసి వస్తుందని ఇందు మూలముగా అందరకు తెలియపర్చడమైనది.

విశాఖపట్నం 16-12-68 } D. V. Subbarao, Advocate for Petitioner.

పెట్టిపేట గ్రామ పంచాయితీ - రెండవ నోటీసు

ఇంటిమూలముగా తెలియజేయునది ఏమనగా పశ్చిమగోదావరిజిల్లా కొవ్వూరుతాలూకా పెట్టిపేటగ్రామపంచాయితీ పరిధిలోని లూ దిగువ ఉదహరించిన పనులకు సీలువేసిన రెండర్లు పెట్టిపేట గ్రామపంచాయితీ సర్పంచ్‌గారిచేగాని వారిచే అధికారము పొందిన మరి ఒకరిచేగాని 3—1—1969 సం: రం లేదీ ఉదయం గం 10లు లగాయితు గం3లు వరకు పంచాయితీ కార్యాలయమునందు స్వీకరించబడును. సీలువేయని రెండర్లు అంగీకరించబడవు. (యితర వివరములు పంచాయితీ ఆఫీసు పని వేళలందు తెల్సుకొనవలయును.) సదరు రెండర్లు అదే రోజు సాయంత్రము గం 3 లకు రెండరుదార్ల సమక్షమున తెరువబడును.

వరుస నెం.	పని యొక్క పేరు	ఎస్టిమేటు మొత్తం	వెల్లించవలసిన ధరావత్తు పైకము
1.	పెట్టిపేటలో పంచాయితీ ఆఫీసు కట్టుట.	20,000/—	500 —
2.	,, జడ్డు దేవయ్యగారి యిల్లు లగాయితు క్రిస్టియన్‌పేట చర్చి వరకు పెటలు గ్రావెలు వేయుట.	4900/—	122—50
3.	కాపకాయలచిన్నసత్యంగారియిల్లు లగాయితు రెల్లి గనిరాజుగారి యింటి వరకు గ్రావెలురోడ్డు వేయుట.	600/—	15—00
4.	కాపకాయలప్పాసిగారి యిల్లులగాయితు కటికి రెడ్డి వెంకటరత్నంగారి యింటివరకు గ్రావెలు రోడ్డు వేయుట.	700/—	17—50
5.	కొండేపూడివెంకటేశ్వరి యిల్లు లగాయితు చర్చి వరకు గ్రావెలు రోడ్డు వేయుట.	1200/—	30—00
6.	పెట్టిపేట బల్లకట్టు రేవు జనగా పి. దుర్గారావు డి. నెల్లసు ఆఫీసు లగాయితు పొడవు పేట వరకు రోడ్డు వేయుట.	3500/—	87—50
7.	తాళ్ళపాలెం క్రొత్త హరిజన పేటలోని రెండు వీధులు గ్రావెలు వేయుట—తాళ్ళపాలెం నుంచి	900/—	22—50
8.	డేగల రంగారావుగారియిల్లు లగాయితుమెయిన్ రోడ్డు వరకు గ్రావెలు రోడ్డు వేయుట.	600/—	15—00
9.	తాళ్ళపాలెంలోని రామసర్వంగారి కాఫీహోటలు లగాయితు సందడూరు రేవు వంతెన గ్రావెలు రోడ్డు వేయుట.	14,000/—	330—00
10	తాళ్ళపాలెంలోని వంగూరి వీరన్నగారియిల్లు లగాయితు చాకి రేవు వరకు, వాడపల్లి వరసింహోదార్యులుగారి యిల్లు లగాయితు వెంకయ్య రావుగారి వీధి. రేవు వరకునుంచి యింటి ఆఫీసులగాయితు బల్లపల్లి సెంట్రాలాప్పగారి యింటివరకు, రామాలయం నుండి మరొక రోడ్డు వరకు గ్రావెలు రోడ్డు వేయుట.	4150/—	103—75

(సం.) రావి [illegible] రాజు,
సర్పంచ్

గ్రామీణ ప్రాంతాల పునరుజ్జీవనం

మధురై సభలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్ సూచన

మధురై, డిసెంబర్ 29:

గ్రామీణ జీవితాన్ని పునరుజ్జీవింపజేసి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయకపోయినట్లయితే గత 15 సంవత్సరాలలో సాధించిన అభివృద్ధి వరదబడిన సరిత్రేణువులలో పడి ఒక్కసారిగా స్థంభించిపోగలదని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్ హెచ్చరించారు.

గాంధీ స్మారక సంగ్రహాలయ వారి ఆధ్వర్యాన నిన్న సాయంకాలం ఇక్కడ జరిగిన ఒక సభలో శ్రీ దేశాయ్ ప్రసంగిస్తూ భారతదేశపు చేసుకుంటున్న మెట్రోపాలిటన్ నగరాలపైనే కాక గ్రామీణ ప్రాంతాలపై ఆధారపడి ఉన్నదన్న గాంధీజీ అభిప్రాయంలోని నిజం నెమరువేసుకోగానే ఎవరికి తెలుసు కాబట్టి వల్ల ప్రజలకు తెలియవచ్చినదన్నారు. అందుచేత గ్రామీణ భారత నిర్మాణానికి ఎక్కువ ప్రాముఖ్యం యివ్వాలన్నారు.

వ్యవసాయాన్ని పిన్న చూపు చూస్తూ, పారిశ్రామికీకరణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తే దేశం మూలంగానే నేటి ఆర్థిక వ్యవస్థ అయోమయానికి లోనయిందని ఆయన అన్నారు.

మధురై నిన్నటి విద్యాలయంలో తెలుగులో ఆచార్యపీఠం నెలకొల్పడానికి అంగీకరించినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మధురై విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ టి. పి. మీనాక్షి సుందరం తన కృతజ్ఞత తెలిపారు.

శ్రీ దేశాయ్ నేడు గాంధీ గ్రామ్‌లో 21వ స్నాతకోత్సవసభకు అధ్యక్షతవహించారు.

దేశమంతటా విద్యా విధానంలో క్షీణ స్థితిని ఆయన ప్రస్తావించారు.

విద్యాధికులయిన యువకులు వారికి బోధించబడిన విషయాలలో నిపుణులయ్యేటట్లే కాకుండా ఉత్తమ పౌరులుగా తయారయ్యేటట్లు కూడా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

దేశంలో పెద్ద ఎత్తున విద్య బోధన జరగడం వల్ల, విద్య బోధనా స్థాయి క్షీణించడంవల్ల, విద్యార్థులలో ఒక రకమైన ఆందోళనతనం వల్ల దేశంలోని విద్యార్థులలో అశాంతి ఏర్పడినదనిఆయన పేర్కొన్నారు.

ఉర్దూభాష అభివృద్ధి

(1 వ పేజీ తరువాయి)

దని అయన హెచ్చరించారు. దీనిని తెలికగా నిస్మరించజాలని రీతిలో అది ప్రజలలో చొచ్చుకుని పోయినదన్నారు. విద్య సంస్థలలో ఇంగ్లీషుదు తొలగించినప్పుడే ప్రాంతీయ భాషలు అభివృద్ధి చెందగలవని ఆయన అన్నారు.

అల్పసంఖ్యాక భాషం అభివృద్ధి విషయంలో జాతీయ విధానాన్ని రూపొందించేందుకు భారతీయ విద్యాసంఘాలని తాను ఒప్పించగలిగానని, జనవరి 6, 7 తేదీలలో హైదరాబాద్‌లో జరిగే మండలి స్థాయి సంఘం సమావేశంలో ఈ లక్ష్యాన్ని పరిశీలించగలరని ఆయన వెల్లడించారు.

ఉర్దూకు సంబంధించి ప్రభుత్వం మాటలకు చేతలకు మధ్య గల తుబ్బతను శ్రీ నరసింహారావు సోదాహరణగా చెబుతూ, 945 పాటశాలల్లో ఉర్దూ బోధనాభాషగా వుందని, 1724 పాటశాలలో ప్రత్యేక తరగతులు వున్నాయని అన్నారు.

కాసునిభుయుడు శ్రీ బద్రీవిశాల్‌పిట్టి (ఎస్. ఎస్. పి.) మాట్లాడుతూ, ఉర్దూను బోధనా భాషగా పెట్టి ఉస్మానియా విశ్వవిద్యాలయం యింతకు ముందు ఒక ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించినందువల్ల, విశ్వవిద్యాలయంలో బోధనాభాషగా ప్రాంతీయ భాషకు ప్రవేశం కష్టం కాబోదన్నారు.

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ కె. ఎల్. మహేంద్ర మాట్లాడుతూ, ప్రభుత్వం ఉర్దూకు న్యాయం చేయడం లేదన్నారు. ఉర్దూ విషయంలో తన నష్టపైన నైతికి వచ్చే జూన్‌నాటికి ప్రభుత్వం ప్రకటించాలని కోరారు.

అంజుమాన్ ఉర్దూ కార్యదర్శి శ్రీ హబీబుర్ రహమాన్ స్వాగతం పలుకుతూ, ఉర్దూ తెలిసిన ప్రజలు నిరాశ చెందడానికి కారణాలున్నప్పటికీ ఉర్దూకు సముచితస్థానాన్ని సంపాదించేందుకువారు తమ ప్రయత్నాలను కొనసాగించాలని కోరారు.

ముందుమాట ఉన్నత విద్యాదశలో బోధనా భాషగా తెలుగు వుండగలదని తెలిసి ఉర్దూ ప్రజలు ఆందోళన చెందారని, త్వరలో ప్రారంభించబడనున్న జూనియర్ కళాశాలల్లో తెలుగు బోధనాభాషగా వుండగలదని, ఉర్దూ మాతృభాషగా గల విద్యార్థులకోసం ఎలాంటి ఏర్పాట్లు జరగలేదని ఆయన అన్నారు. అధికార ప్రకటన ఏదీ జరగక పోయినప్పటికీ, ఉర్దూబోధనా భాషగా గల కళాశాలను ప్రారంభించే బాధ్యత ఉర్దూ ప్రజల పై పడినదని, ప్రస్తుతం వున్న నిబంధనలకు అనుగుణంగా ప్రభుత్వం అలాంటి కళాశాలకు అర్థికంగా సహాయం చేయగలదని తనకు తెలిసినదని అన్నారు.

ఈ వదంతే నిజమైనట్లయితే ఉర్దూ ప్రజలకు చాలా అన్యాయం జరిగినట్లవుతుందన్నారు.

త్రిభాషా సూత్రాన్ని గురించి ఆయన ప్రస్తావిస్తూ, ఉర్దూ విద్యార్థులకు ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు అను భాషలు తెలుగులోకూడ అవసరమని పేర్కొన్నారు. ఆందుచేత ఉర్దూ విద్యార్థులకు మాతృభాషనే కాకుండా ప్రాంతీయ భాష అయిన తెలుగును బోధించడానికి కూడా నిర్బంధం జరగాలని ఆయన సూచించారు. అందుకోసం ఉర్దూ తెలుగులను నిర్బంధ బోధన భాషలుగాను, హిందీ, ఇంగ్లీషులను ఐచ్ఛిక భాషలుగాను చేయాలని ఆయన ప్రతిపాదించారు.

ఉర్దూ పాలు ప్రత్యేకమే ఉర్దూ కళాశాల ఏర్పాటుగ్రహం కోసం శ్రీ హబీబుర్‌రహమాన్ పరికొంత భూమిని విశాలంగా యిచ్చారని శ్రీ అబిద్‌అలీఖాన్ ప్రకటించారు.

ఇప్పుడు ఉర్దూ పాలుపున్న భూమి కూడా శ్రీ రహమాన్ యిచ్చినదే. గతిక్ భవనము త్యుత్సవాలను గతిక్ శతాబ్దాలుగ్రహించిన సంఘం రాష్ట్ర శాఖ పెద్ద ఎత్తున [illegible] కలిగిన శ్రీ అబిఖాన్ పేర్కొన్నారు. గౌరవ కార్యదర్శి శ్రీ శ్రీనివాస్ లోహియా వందన సమర్పణ చేశారు.

వైమానిక విజ్ఞానంలో మిత్రదేశాలతో సహకారం

భారత్ సంసిద్ధత: అర్జున్ సింగ్ ప్రకటన

బెంగుళూరు, డిసెంబర్ 29.

భారత వైమానిక దళం, తన విజ్ఞానాన్ని, స్నేహదేశాల వైమానిక దళాలతో సంయోజనం చేసి పెంచడానికి సిద్ధమేనని, వైమానిక దళం ప్రధానాధికారి ఎయిర్ చీఫ్ మార్షల్ అర్జున్ సింగ్ నేడిక్కడ చెప్పారు.

భారత వైమానిక దళ శిక్షణా కేంద్రం ఎయిర్ ఫోర్సు సిబ్బందంతా ముగియు సమ్మేళనంలో మాట్లాడుతూ, ఇరాన్ వైమానిక దళ నౌకాస్థావరాన్ని, భారత వైమానిక దళానికి చెందిన ఒకానొక విమానం ఎలాంటి దుష్పరిణామం లేకుండా 16 వేల గంటలపాటు ప్రయాణించి అరుదైన రికార్డును స్థాపించినందు ఆయన సగర్వంగా ప్రకటించారు. భారత వైమానిక దళం గ్రహణశక్తి, భద్రతా శక్తికి ఇది ఋజువని ఆయన చెప్పారు.

శిక్షణ ముగించుకున్నవారి పిన్నాడు చెందు కార్యక్రమం జరగడం ఇదే ప్రథమం. అంతే గాక దేశం జరిగిన విద్యాసంస్థలలో వైమానిక దళం వైపుల్ల శిక్షణా కోర్సు దిగిలేదు సరం ప్రారంభమైంది.

అన్ని విధాల అత్యున్నతమైన వైమానిక రాష్ట్రపతి పేరిట బంగారం మెడల్ ఆఫీసర్ శ్రీ ఆర్.సి. చిట్నిస్ గెలుపొందారు.

వైమానికదళం అత్యున్నత స్థాయిలో సమర్థవంతగా ఇప్పుడిన సూపర్ శ్రీ యిల్ ఎయిర్ వైమానిక దళానికి చెందిన స్క్వాడ్రన్ లీడర్ అర్జున్ సింగ్ ఆఫీసర్ సమాధిమీద ఒక ఆనాయ్ అవార్డు లభించింది.

వాంపైర్ జెట్‌ల ఉపసంహరణ

1968 నుంచి భారత వైమానికదళం వినియోగిస్తున్న వాంపైర్ జెట్ విమానాలు ఉపసంహరించి, భారత హెచ్.జి.ఎ. 2500 ఇంజన్లతో తయారైన హెచ్.జి.టి—16 విమానాలను ప్రవేశపెట్టడం జరుగుతుంది.

భారత వైమానికదళ శిక్షణా కేంద్రంలో కొద్ది సంవత్సరాలు వాంపైర్ జెట్ విమానాలు శిక్షణ నిమిత్తం ఉపయోగించబడ్డాయి. హెచ్.జి.ఎ. 2500 జెట్ ఇంజన్లు హిందుస్థాన్ ఏరోనాటిక్స్ కర్మాగారంలో రూపొందించబడినాయి. వాటిని త్వరలో పరీక్షించి పరం జరుగుతున్నది.

వాంపైర్ జెట్ విమానాల నిడి భాగాలు లభ్యం కాకపోవడంవల్ల వాటి ఉపసంహరణ జరుగుతున్నది. భారత్ తయారు చేసిన విమానాలు దాదాపు పీట వలెనే పనిచేస్తాయి. కనుక శిక్షణలుకూడా వాటిని ఉపయోగించవచ్చు.

హాన్టర్ స్టైలర్ బాంబర్ విమానాల కొనుగోలుకూడా త్వరలోనే కేంద్ర శాఖ సంప్రదింపులు జరిపి చేయబడ్డాయి. విశ్వసనీయంగా తెలుస్తున్నది. అంగీకారం ఇచ్చిన సూచనలతో తయారయ్యే విమానాలు మిగ్ విమానాలకన్నా బాగా పనిచేస్తాయని భావించబడుతున్నది. (యు.ఎస్.ఐ.)

వెనుకబడ్డ జాతుల కమీషన్

జనవరి 4 న కృష్ణాజిల్లాలో సాక్ష్యసేకరణ

విజయవాడ, డిసెంబరు 29 : ఆంధ్రప్రదేశ్ వెనుకబడ్డ జాతుల కమీషన్ జనవరి 4 న లేదీన కృష్ణాజిల్లాలో ప్రజాభిప్రాయం సేకరిస్తుంది.

ఆరోజు ఉదయం 9 గంటలనుండి 12 గంటలవరకు విజయవాడ సబ్‌కలెక్టరు ఆఫీసులోను, సాయంత్రం 4 నుండి 5—30 వరకు కలెక్టరు కార్యాలయంలోను సమావేశం జరుగుతుంది. ప్రజలు, ప్రజాసంస్థలు నివేదికలు సమర్పించవచ్చు. హాజరాలూ సేకరణ కూడా ఏర్పాటు చేయబడింది.

కమిటీ ముందు సాక్ష్యం యివ్వదలుచుకున్నవారు కృష్ణాజిల్లా కలెక్టర్ ఆఫీసులు పంపుదుగా రిజిస్టరుపరచవలెను.

తిరుపతి వ్యవసాయ కళాశాల నూతనభవనం

విజయవాడ, డిసెంబరు 29 : ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిచే తిరుపతిలోని వ్యవసాయ కళాశాల నూతన భవన ప్రారంభోత్సవం చేయబడే సభా సమావేశ వివరాలు 29 రాత్రి 8.30 గంటలకు ఆకాశవాణి, విజయవాడ కేంద్రం నుండి ప్రసారం చేయబడుతుంది.

వివిధ రాష్ట్రాలలో ఉగ్రవాదుల చర్యలు

(1వ పేజీ తరువాయి)

స్వరనికూడా అనుమానించబడుతున్నది.

పశ్చిమబెంగాల్: పశ్చిమబెంగాల్‌లో ఉగ్రవాదుల కార్యకలాపాలు గత రెండు మాసాలుగా పెచ్చరిల్లినవి. మావోయిస్టులు గత నెల్లాళ్ళుగా గోడలమీద అతికించడానికి పరిపాటిలో పున్నవి. గ్రామీణ ప్రాంతాలలో డెల్టా, నదియా, 24 పరగణాలు, మిడ్నాపూర్ జిల్లాలోని మారుమూల ప్రాంతాలలో పండుగను బలవంతంగా కోసుకుపోయే చర్యలు జరుగుతున్నవి.

ముఖ్యంగా కలకత్తానగరంలోని విద్యార్థులలో ఉగ్రవాదులకు ఆదరణ వున్నది. నాడియా జిల్లాలోని కృష్ణనగర్, శాంతిపూర్, మరికొన్ని ప్రాంతాలలో విద్యార్థులు ఉగ్రవాదుల వాయుకత్వంక్రింద పనిచేస్తున్నారు. ఇదిగాక మిడ్నాపూర్, 24 పరగణాల జిల్లాలలో కూడా విద్యార్థులలో ఉగ్రవాదుల ప్రాబల్యంవున్నది.

ఇక డార్జిలింగ్‌జిల్లా సిక్కిమ్ ప్రాంతంలో ఇప్పుడు ఉగ్రవాదుల కార్యకలాపాలనేవి లేవని అధికార వర్గాలవారు ప్రకటించారు.

సిద్ధమైన బోట్లు గంటరగోళం, ఆరాచకం, అల్లర్లు సృష్టించడమే ఉగ్రవాదుల లక్ష్యంగా కనిపిస్తున్నదని, తద్వారా పశ్చిమబెంగాల్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని సమీకరించగోరులున్నారని, ఈ ఎత్తుగడలోనే సంధ్యంతర ఎన్నికలు జరిపించడంవల్ల కాలు ప్రచారం చేస్తున్నారని రాష్ట్ర హోంశాఖ కార్యదర్శి తెలిపారు. కాని ఈ ప్రచార ప్రభావం ఎన్నికలపై పడుతుందని కాంగ్రెసుగాని, సిపిఎం, ,లతివాది కమ్యూనిస్టులుగాని, ఇతర పార్టీలుగానిభావించ డంలేదు.

ఉత్తరప్రదేశ్: లక్నో, అలహాబాద్, వారణాసి నగరాలలో మావోయిస్టు పోస్టర్లు కనిపించడం మినహా ఉగ్రవాదుల కార్యకలాపాలేవీ లేవు. బెనారస్, అలహాబాద్‌యూనివర్శిటీ విద్యార్థులలో స్వల్ప సంఖ్యలో మాత్రమే ఉగ్రవాదులు వున్నారు.

భూమిలాభ నిర్ణయం సమస్యలో జాగు జరుగుతున్నదన్న మాత్రమే ఉగ్రవాదులు తమ ప్రచారానికి సాధనంగా వినియోగించుకోవాలని రహస్యంగా మిమీయో ఇంతకుమించి వారికి మరే సమస్య ఇక్కడ లేదని అధికారవర్గాలవారు చెప్పారు. భూమి సమస్యలుగల ప్రాంతాలు నేపాల్ సరిహద్దులో వున్నవి. ఉగ్రవాదులు ఇక్కడ "సెల్స్" ఏర్పాటు చేసినట్లు తెలుస్తున్నది.

మార్క్సిస్టుపార్టీ నుంచి వైదొలగిన ఇద్దరులేదా ముగ్గురు నాయకులు ప్రవాసం లోకివెళ్ళిపోయి మావో పద్ధతిలో రైతులను సమీకరిస్తున్నట్లు చెప్పబడుతున్నది. వీరు గాక కొంతమంది యువనాయకులు విద్యార్థి సంఘాల రాజకీయాలలో అసంతృప్తి చెంది ఉగ్రవాదం కార్యక్రమానికి ఆకర్షితులవుతున్నట్లు నమ్మబడుతున్నది.

పీపోరు: పీపోరులో ఉగ్రవాదుల కార్యకలాపాలేవీ లేవని రాష్ట్ర ప్రభుత్వం, మిత్రవాద కమ్యూనిస్టు పార్టీ ప్రకటించాయి. బంకురా, పురులియా, బర్దవాన్ జిల్లాలలోతప్ప మార్క్సిస్టు పార్టీ కార్యకలాపాలు నిలుకుబడి లేదు.

పీపోరుమొత్తంలోనుంచి ఉగ్రవాదులనుకేవలం 250 మంది మాత్రమే కలిసి, కాయపూర్తిగా ఉగ్రవాదులు కూడా కాదని పేర్కొనబడింది. గ్రామాలలో ఆదాయాలు పెంచుట్ల, కార్యకలాపాలుగా ప్రచారం చేయబడుతున్నది.

ఈ ప్రచారం వెంట ప్రతిదీ పట్టుకోకూడదు సమయంలోని రాష్ట్రమార్క్సిస్టు వారు అన్నారు.

అస్సాం: అస్సాంలో కూడా ఉగ్రవాదుల ఉద్యమం కొనసాగుతుంది. అయితే అక్కడక్కడ ఉగ్రవాదుల గ్రూపులు పనిచేస్తున్నవి. బోర్జుట్‌లో గతయేడాదిలో పోలీసులు 11మందిని అరెస్టు చేసిన తర్వాత ఒక ఉగ్రవాదగ్రూపు నశించిపోయింది. అంతకుముందు మూడు మాసాలక్రితమే సిరంగా మార్క్సిస్టు పార్టీ నుంచి బహిష్కరించబడినవారు అధికారపర్గాలవారు తెలియజేశారు.

రాజస్థాన్‌లో నెలరోజుల క్రితం పిలాని పట్టణ పోలీసుస్టేషన్‌పై జరిగిన దాడి నక్సలైట్ పద్ధతిలో జరిగిన ఒకే ఒక సంఘటనగా పేర్కొనబడింది. ఈ సంఘటనకు ఏకాంత ప్రాధాన్యం లేదని రాష్ట్రహోం మంత్రి అన్నారు.

1974 లోగా భారత్ కొరకు 10రుమేనియా నౌకలతయారీ

జాతీయ నౌకామండలిలో మహిదా వెల్లడి: నౌకా పరిశ్రమ అభివృద్ధిపై వివరణ

విశాఖపట్నం, డిసెంబరు 29 : 14 వ్యక్తి డి. దుబ్బు, బ్యూలుగల 10 కోస్తీ కోస్తా నౌకలను భారతదేశానికి నిర్మించి ఇవ్వబోతామని రుమేనియా అంగీకరించింది. ఇవి 1971 నుంచి 1974 లోగా అందుతాయని భారతదేశానికి మంత్రి ఆయన అన్నారు. శ్రీ నరేంద్రసింగ్ మహిదా (సం. పి.) నిన్న యిక్కడ వెల్లడించారు.

జాతీయ నౌకా మండలి 23 వ సమావేశంలో శ్రీ మహిదా ప్రసంగిస్తూ, భారతదేశం నౌకా పరిశ్రమ అభివృద్ధికోసం నౌకా నిర్మాణ సౌకర్యాలను పెంచడానికి కేంద్ర నౌకాయాన మంత్రి శ్రీ ఎస్. జి. ఎస్. ఎ. రాజు చేస్తున్న కృషిని ప్రకటించారు.

నిన్న పాయంత్రం ఇచ్చిన జరిగిన జాతీయ నౌకా మండలి 28 వ సమావేశానికి శ్రీ నరేంద్రసింగ్ మహిదా అధ్యక్షత వహించారు. సమావేశంలో కేంద్ర నౌకాయాన శాఖ కార్యదర్శి శ్రీ ఎస్. చక్రపాణి, శ్రీ ఎస్. రాయపాటి, శ్రీ ఎం. పి. భార్గవ (సం. పి.) శ్రీ ఎస్. పి. సమంత్రా, శ్రీ పి. ఎస్. గోపాలయ్య (మండలి కార్యదర్శి) మరి 10 మంది సభ్యులు పాల్గొన్నారు. కేంద్ర శాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ కె. పి. మాథ్యు సమావేశానికి [illegible]

మండలి సమావేశంలో శ్రీ మహిదా ప్రసంగిస్తూ నౌకలను మన దేశంలోనే తయారు చేయటం ఎంతో అవసరమని అన్నారు. ఎన్నో అవరోధాలను ఎదుర్కొంటూ హిందూస్థాన్ నౌకా సంస్థ నాణ్యమైన నౌకల నిర్మాణంలో ప్రగతి సాధిస్తున్నదని. అతి త్వరలో ఇరవై సంవత్సరాలకు అరు నౌకలు నిర్మించే శక్తి సంపాదించనదోటన్నది. ప్రస్తుతం ఇక్కడ సంవత్సరానికి రెండు నౌకలు మాత్రమే నిర్మించబడుతున్నవి అని ఆయన అన్నారు.

నౌకా పెట్టుబడి లేకపోవటమే నౌకా పరిశ్రమ అభివృద్ధిపై ప్రధాన అడ్డంకి అని ఆయన అన్నారు.

ఈ సంవత్సరం జాతీయ ప్రముఖ నౌకా సంస్థలు ఆర్డరుగా వాగ్దానమిచ్చినట్లు తెలిపారు.

శ్రీ మహిదా సంతోషం వ్యక్తం చేశారు.

ఈనెలాఖరులో జరిగిన సమావేశంలో 'కంట్రోల్ నవిగేషన్'పై జరిగిన చర్చలు ప్రస్తావించి బొరలు చేశారు. ఇటువంటి సమస్యలను పరిష్కరించాలని అన్నారు. సమస్యలు చేసిన సూచనలను, సహకారాలను ప్రభుత్వం పరిశీలిస్తుందని తెలిపారు.

అపోలో-8 యాత్రికులు

హూస్టన్‌లో ఘన స్వాగతం

హూస్టన్, డిసెంబర్ 28 : అపోలో—8 లో చంద్రగ్రహాన్ని పరిభ్రమించి చరిత్రాత్మకమైన అంతరిక్ష యానం పూర్తి చేసుకుని తిరిగి వచ్చిన వ్యోమగాములు ఫ్రాంక్ బోర్మన్, విలియమ్ అండర్స్, జిమ్ లోవెల్‌లకు నేడు ఇచ్చిన ఘనమైన స్వాగతం ఇచ్చారు.

గత వారం అంతరిక్షం యానం ప్రారంభించిన అనంతరం అచ్చం భూమిపై కాలు పెట్టటం ఇదే మొదటిసారి.

మద్యనిషేధంపై మహారాష్ట్ర విధానం

పునరాలోచన జరుగాలని మొరార్జీదేశాయ్ విజ్ఞప్తి

పూణె, మహారాష్ట్ర, డిసెంబర్ 29: మద్యనిషేధంపై తన విధానాన్ని పునరాలోచించుకోవలసిందిగా మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ కోరారు.

అఖిలభారత 10వ గిరిజన సంస్కృతి సమావేశానికి శ్రీ దేశాయ్ నిన్న అధ్యక్షత వహిస్తూ మద్యనిషేధం పై మహారాష్ట్ర ప్రభుత్వం అనుసరించే విధానంపై గిరిజనులు సమిష్టిగా ఆందోళన సాగించబడినప్పుడు తాను వ్యక్తం చేశారు.

గిరిజనుల శ్రేయస్సుకు కట్టుబడి యామాయిలు సమ్మేళనాన్ని సిద్ధపడి ప్రభుత్వం మద్యనిషేధాన్ని అమలుచేయగా, అప్పుడు మహారాష్ట్ర ప్రభుత్వం కల్పించుకోవాలని పట్టు పట్టుతుందనుకుంటే ఆశ్చర్యమని అన్నారు.

ఈ సంవత్సరం జాతి ప్రముఖ నాయకుల ఆధ్వర్యంగా జాగ్రత్తపడినందుకు శ్రీ మహిదా సంతోషం వ్యక్తం చేశారు.

సమావేశంలో ఎత్తబడిన అంశాలను శ్రీ మహిదా అంగీకరించగా, అప్పుడు మహారాష్ట్ర ప్రభుత్వ కల్పించుకోవాలని పట్టు పట్టుతుందనుకుంటే ఆశ్చర్యమని అన్నారు.

వెనుకబడిన వర్గాలకు 50 శాతం ఉద్యోగాలకేటాయింపు

అఖిల భారత యాదవ మహాసభలో బీహార్ మాజీ ముఖ్యమంత్రి మండల్ సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 29: భారత రాజ్యాంగంలో పేర్కొన్నవిధంగా అన్నివర్గాలకు సమానత్వాన్ని సాధించాలంటే ప్రభుత్వరంగాలలోను మంత్రివర్గాలు శాసనసభలు లోక్ సభలో అధికార ప్రజాస్వామ్యాలలోను 50 శాతం సదుపాయం పొందుపరిచి కూడా కేటాయించడం అవసరమని బీహార్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ బి. పి. మండల్ నిన్న ఇక్కడ చెప్పారు.

శ్రీ మండల్ గతార్థ గోషామహాల్ స్టేడియంలో 43 వ అఖిలభారత యాదవ మహాసభను అనాథ్యాక్ష జరుగుతోంది సమ్మేళనంలో ప్రారంభించారు.

ప్రస్తుత రాజకీయ వ్యవస్థ సాయకత్వం కింద జాతి పురోగతిని సాధించజాలదని ఆయన అన్నారు. దేశమొత్తం జనాభాలో చాలా తక్కువ శాతం వున్న బ్రాహ్మణులు తమ పార్టీలను కంట్రోలు చేస్తున్నదని అన్న సంఖ్యాక కులాలవారిని తమ స్వప్రయోజనాల కోసం అధిక సంఖ్యాకులను వినియోగించుకుంటున్నారని ఆయన అన్నారు.

బీహార్ మాజీ మంత్రి, పి. సి. ఎ. ప్రధాన కార్యదర్శి శ్రీ రామలక్ష్మణ్ యాదవ్ ఉత్తర రంగాలలోను యాదవులు ముఖ్యస్థానాలలో వున్నారన్నారు. "మనం మనుగడకోసం పోరాడాలని వాదించజాలము" అని ఆయన అన్నారు.

ఆధ్యక్ష సంఘం అధ్యక్షుడు శ్రీ బి. ఎల్. భాటియా స్వాగతం పలికి సమావేశంలో యాదవ సంఘం చిత్రాలు ప్రదర్శించారు.

గర్భస్రావంవల్ల ఢిల్లీ మహిళ మృతి

కేంద్రమంత్రి దిగ్భ్రాంతి

న్యూఢిల్లీ, డిసెంబరు 29: అక్రమంగా గర్భస్రావం చేయించుకోవడానికి ప్రయత్నించి, అనే ఢిల్లీలో కాలుకుడైనట్లు నిన్న సర్వత్ర పత్రికలు కేంద్ర ఆరోగ్య సహాయమంత్రి డాక్టర్ చంద్రశేఖర్ నేడు 'పార్లమెంట్' ప్రకటించారు.

గర్భస్రావం సంబంధి చెడిన చేయడం చట్టబద్ధమే తెలియనివి లేదు ప్రజలందరికీ పత్రికా ప్రకటనలు గాను గర్భస్రావాన్ని [illegible] గా సదరించాలని అయన చెప్పారు.

గర్భస్రావం

పన్ను మదింపు విషయమై

కమీషనర్‌తో హైద్రాబాదు పాలక సంఘానికి వచ్చిన పేచీ

ప్రభుత్వానికి సంజాయిషీ ఇవ్వడానికి వ్యవధి కావాలని సర్వసభ్య సమావేశం నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 29: అదాయపు పన్ను మదింపు కార్యక్రమం, నిర్విఘ్నంగా జరగడానికి తన క్రింది అధికారులకు కమీషనరు ఇచ్చిన కొన్ని అధికారాలను ఉపసంహరించుకోవాలని స్థానియ సంఘం, సర్వసభ్య సంఘం చేసిన తీర్మానాలను ఎందుకు రద్దు చేయరాదు అని రాష్ట్రప్రభుత్వం కోరిన సంజాయిషీకి, నగర పాలక సంఘం సమాధాన మివ్వటానికి వేయరు పరికొంత గడువు కోరాలని నిన్న సర్వసభ్య సంఘం అత్యవసర సమావేశం నిర్ణయించింది.

ఈ విధంగా కాంగ్రెసు సభ్యుడు శ్రీ సత్యబాబ్ రావుఅలీ చేసిన ప్రతిపాదన ప్రతిపక్షం ఒత్తిడిపైన వోటింగుకు పెట్టిన ప్పుడు అనుకూలంగా 20 వోట్లు, ప్రతికూలంగా 13 వోట్లు రాగా ప్రతిపాదనకు ఆమోదం లభించింది. ఒక ప్రతిపక్ష సభ్యుడు శ్రీ నజీరుద్దీన్ మధ్యవర్తిగా ఉండిపోయారు.

ఈ నిర్ణయం ఏకగ్రీవం కమీషనరుకు, కాంగ్రెసు పక్ష సభ్యులకు మధ్య ఏర్పడిన తీవ్ర అభిప్రాయభేదాలు మరికొంత కాలం కొనసాగక తప్పని పరిస్థితి ఏర్పడింది. అనేక విషయాలపైన, ముఖ్యంగా ఆదాయపు పన్ను సమస్య గురించి కమీషనరుకు, కాంగ్రెసు సభ్యులకు మధ్య సత్సంబంధాలు తెగిపోయినవి. ఆదాయపు పన్నును గురించి అనేక పండల ఆజ్ఞలను తనకు కన్పిస్తుండటం వలన, అవన్నీ తానొక్కడే శీఘ్రంగా తేల్చడం కష్టం గనుకను, పన్ను విధింపు విషయంలో, వాటిపైన వచ్చే ఆజ్ఞలపైన తుది నిర్ణయాలు ఇవ్వటం విషయంలోను, కమీషనరు తమకు ఉన్న కొన్ని అధికారాలు స్థానియ సంఘం ఆమోదంలో క్రింది అధికారులైన అసెసర్—కలెక్టరు, అసిస్టెంట్ అసెసర్—కలెక్టరు, అసిస్టెంట్ కమీషనర్ మొదలైన వారికి అప్పగించారు. అయితే వారు ఇష్టం వచ్చినట్లు పన్ను విధిస్తున్నారని, ప్రజలకు చాలా అన్యాయం జరుగుతున్నదనీ, అన్ని పక్షాల సభ్యులు పదేపదే లోగడ ఫిర్యాదు చేశారు.

1957కు పూర్వం నిర్మించిన భవనాలలో యజమానులే నివసిస్తున్నప్పుడు, ఫలానా పరిమాణంలో పన్ను విధించాలని లోగడ శ్రీ అజీజ్‌సింగ్ కమీషనర్‌గా ఉన్నప్పుడు జారీ చేసిన ఉత్తర్వులను తప్పనిసరిగా అమలు జరపాలని స్థానిక కమీషనరు శ్రీ రాఘవ ఇటీవల సర్వసభ్య సమావేశంలో ఆదేశించారు. కానీ ఆ ఆదేశాలుకూడా క్రింది అధికారులు అమలు జరపడం లేదని సభ్యులు ఆరోపించటం జరిగింది. ఆ పిమ్మట, క్రింది అధికారులకు ఇచ్చిన అధికారాలు ఉపసంహరించుకొనమని స్థానియ కమీషనరును కోరాలనీ, శ్రీ అజీజ్‌సింగ్ ఉత్తర్వు గట్టిగా అమలు జరగాలని కోరుతూ సర్వసభ్య సమావేశం కమీషనరు క్రింది అధికారులకు ఇచ్చిన అధికారాలు ఉపసంహరించుకోవాలని కోరుతూ స్థానియ సంఘం రెండు తీర్మానాలు ఈ మధ్యన చేశాయి. వాటిపైన కమీషనరు శ్రీ రాఘవ ప్రభుత్వానికి వ్రాసిన రెండు లేఖల కారణంగా ప్రభుత్వం తీర్మానాలు రద్దు చేస్తూ కార్పొరేషన్‌ను సంజాయిషి అడిగిందనీ, కమీషనరు ఈ ప్రభుత్వాన్ని అందుకు ప్రేరేపించారనీ, తమ తీర్మానాలు సహేతుకమైనవేనని కాంగ్రెసు సభ్యులు వాదిస్తున్నారు.

కమీషనరు ప్రభుత్వానికి వ్రాసిన లేఖలు ఏవో తమ ముందు పెట్టాలని స్థానియ సంఘం కమీషనరును నిలదీసింది. కానీ, అవి అంతరంగికమయినవని గనుక తాను వెల్లడి చేయబోమని కమీషనరు స్థానియ సంఘం కోరికను తిరస్కరించారు. దాని ఫలితంగా కమీషనర్‌పైన స్థానియ సంఘ సభ్యులకు మరింతగా ఆగ్రహావేశాలు పెరిగాయి. ఈ కారణంగా సంజాయిషి నోటీసుతోనూ వివాదాన్ని సర్వసభ్య సమావేశానికి స్థానియ సంఘం నివేదించింది. దానిని చర్చించడానికి ఆరుగురు స్థానియ సంఘం సభ్యులు కోరికపై నిన్న అత్యవసర సమావేశం ఏర్పాటయింది.

అయితే కమీషనరుయొక్క చర్యలను ప్రతిపక్ష సభ్యులు సమర్థిస్తున్నారు. తమ స్వార్థం కోసం కమీషనర్‌ను అసమంజసమైన ఒత్తిడులకు కాంగ్రెసువారు గురి చేస్తున్నారని కొందరు ప్రతిపక్ష సభ్యుల వాదం.

కమీషనరు వ్యవహరిస్తున్న తీరుపైన ప్రతిపక్ష సభ్యులకు, కాంగ్రెసు పక్ష సభ్యులకు ఉన్న అభిప్రాయభేదాల కారణంగా నిన్న సమావేశంలో ప్రభుత్వ సంజాయిషి నోటీసుపై సమాధానం ఇచ్చే అంశంపైన మూడుగంటల గంటలసేపు తీవ్రవిమర్శ జరిగింది. ఇరువర్గాల సభ్యులు ఆగ్రహావేశాలతో అనేక మార్లు కేకలు వేసుకున్నారు.

సంజాయిషి నోటీసులో స్థానియసంఘం సర్వసభ్య సంఘం చేసిన రెండు తీర్మానాలు ప్రస్తావించబడినందువలన కమీషనరు గత నెల 28వ తేదీన ప్రభుత్వ నోటీసు అందగానే, దానిని గురించి రెండు సంఘాల దృష్టికి వ్రాతపూర్వకంగా తెచ్చారు. నోటీసు అందిన నెల రోజులలోగా సమాధానం ఇవ్వాలని కూడా ప్రభుత్వం స్పష్టీకరించింది.

ఈ విషయాన్ని నిన్న సమావేశంలో ప్రస్తావిస్తూ, సంజాయిషి నోటీసుకు జవాబు కార్పొరేషన్ ఇవ్వాలని ప్రభుత్వం స్పష్టంగా చెప్పినప్పుడు, సర్వసభ్య సమావేశానికే సరాసరి దానిని ఎందుకు కమీషనరు నివేదించలేదని ప్రశ్నిస్తూ, అందు నిమిత్తము నిజానికి కమీషనరు సమావేశం ఏర్పాటు చేయాలనీ, కాని ఇప్పుడు స్థానియ సంఘ సభ్యులు సమావేశాన్ని పిలిచారనీ, అందువల్ల సత్వర సమావేశం సమాధానం ఇవ్వటానికి నిన్నటిలోగడువు అయిపోయిందనీ, ఇంత ఆలస్యానికి కాంగ్రెసు పక్షమే కారణమనీ శ్రీ ఇనాయత్ నాథన్ (ఇండి) నిందించారు.

ఆ తరువాత శ్రీ గోస్వామి మరొక ఆక్షేపణ లేవదీస్తూ, కార్పొరేషన్ వ్యవహారాలకు సమాదరం క్రమమైనది కాదనీ శ్రీ దేవేంద్రపురి గోస్వామి (ఎస్.ఎస్.పి.) ఎత్తులు గట్టిగా వాదించారు. కానీ ఆ వాదనను అధ్యక్షస్థానంలో ఉన్న డిప్యూటీ మేయరు శ్రీ కాశీరాం కొంత తర్జనభర్జన, కమీషనరు సమాధానం అనంతరం త్రోసివేశారు. సంజాయిషి నోటీసుకు కలుగజేసే శక్తియోగము, పౌరుల శ్రేయస్సు దృష్ట్యాను న్యాయం గనుకనూ, ఏ ఒక్క సభ్యుడుగాని కోరే కమీషనరు అందరంగిక కాగితాలను బహిర్గతపరచటానికి అయిన లిఖిత సంతకపు కాగితాలు, ఆ కాగితాలు కోరటానికి స్థానియ సంఘానికి కార్పొరేషన్ చట్టంలో అధికారం లేదనీ అన్నారు.

చట్టంలో 97 (ఎఫ్.) నిబంధన ప్రకారం, స్థానియ సంఘం ఏ అధికారికి సంబంధించిన సమస్యలనూ చర్చించే సమయములో, ఆ అధికారికి చెందిన అన్ని కాగితాలు తెప్పించుకొనే అధికారం ఉన్నదని శ్రీ టి. గోవిందసింగ్ (కాం.) వాదించారు.

స్థానియ సంఘం, సర్వసభ్య సమావేశం చేసిన రెండు తీర్మానాలలో, పొరపాట్లు ఏమయినా ఉండి ఉంటే ఆ సమావేశాలలో పాల్గొనినటువంటి కమీషనరు ఆయా సంఘాలకు వెంటనే చెప్పవలసిన సర్దుకుపోయేవారు మనీ, అప్పుడు పూరుకుని, తరువాత ప్రభుత్వానికి ఫిర్యాదులు చేయటం కమీషనరు హుందాకు తగిన విషయం కాదనే అభిప్రాయం శ్రీ రహమత్ అలీ వెలిబుచ్చారు.

క్రింది అధికారులకు కొన్ని అధికారాలు ఇచ్చి ఆయా కేసులలో తుది నిర్ణయాలు మళ్ళీ కమీషనరు చేయటం శోచనీయమని శ్రీ కె.ఆర్. అబ్బయ్య (ఇండి.) అన్నారు. కొన్ని సందర్భాలలో ఆయా క్రింది అధికారులే తాము విధించిన పన్నును సవరించి, తుది నిర్ణయాలు ఇస్తున్నారని ఆలోచించాం.

ఏ విధంగా జరిగినా కేసులు తమ దృష్టికి తెస్తే, ఆయా అధికారులపైన కటిన చర్యలు తీసుకొంటామని కమీషనరు శ్రీ రాఘవ హామీ ఇచ్చారు.

శ్రీ అబ్బయ్య మాత్రం కమీషనరును నిశితంగా విమర్శిస్తూ, ఆయన వ్యవహరిస్తున్న తీరును ప్రభుత్వానికి ఇచ్చే సమాధానంలో పూర్తిగా వివరించాలని కోరారు.

ఈ సమయంలో, శ్రీ రహమత్‌అలీ సమావేశాన్ని ఇంతటితో వాయిదా వేస్తూ, మరికొంత గడువును మేయరును కోరమనటం సమంజసమని ప్రతిపాదించారు.

వెంటనే ప్రతిపక్షాల మంచి గట్టిగా వ్యతిరేకత వచ్చింది. ఇంత కాలం ఆలస్యంచేసి, తమ పరువు కాపాడుకోవానికి కాంగ్రెసువారు ఈ ప్రతిపాదన తెస్తున్నారనీ, ఈ అవకాశవాదం ఖండనీయమనీ ప్రతిపక్ష సభ్యులు బిగ్గరగా కేకలు వేశారు.

ప్రతిపాదనను శ్రీ గోస్వామి కోరికపై వోటింగుకు పెట్టి నప్పుడు, దానికి ఆమోదం లభించినప్పుడు, తాము బయటకు సభనుంచి నిష్క్రమిస్తున్నామని శ్రీ గోస్వామి ప్రకటించారు. పిదప బయటకు వెళ్ళి వెళ్ళక ముందే, సభను వాయిదా వేస్తున్నామని డిప్యూటీ మేయరు ప్రకటించారు.

విమానం కూలి 26 మంది మృతి

కెనడాలో దుర్ఘటన

షికాగో, డిసెంబర్ 29: నార్త్ సెంట్రల్ ఎయిర్ లైన్స్‌కు చెందిన ఒక జెట్ విమానం గత రాత్రి వాతావరణం సవ్యంగా లేకపోవడం వల్ల ఇక్కడ ఒహేర్ అంతర్జాతీయ విమానాశ్రయంలోని ఒక హాంగర్‌పై కూలిపోవడంతో 26 మంది ప్రణికులు మరణించారు. మర్లో 27 మంది గాయపడ్డారు.

నివ్వరు శ్రీ ఇంబాబాయ్‌నేతాయ్ ఈ నెల 26 న హైదరాబాదు స్టేట్ బి. సి. ఎ. లో మహిళా సెనానిమాజి వార్షిక సభలకు అధ్యక్షత వహించారు. కుమారి భారతిజెన్ దేశాయ్ చేతివస్త్రపుర ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు.

కేంద్ర సిబ్బంది డి. ఎ. పెంపుకు ప్రస్తుత సూత్రం

సవరించాలని సమిష్టి సంఘాల సంఘంలో సూచన: ప్రభుత్వ పరిశీలన

కేంద్ర ప్రభుత్వోద్యోగులకు కరువుభత్యం చెల్లింపునకు సంబంధించి ప్రస్తుతం అమలులో వున్న దామోదరమ్ సూత్రాన్ని సవరించాలని సిబ్బంది సంఘాలు చేసిన సూచనను పరిశీలించడానికి ప్రభుత్వం నిన్న ఆమోదించింది.

నిన్న ఉదయం సమిష్టి సంప్రతింపుల యంత్రాంగం జాతీయ మండలి ముగింపు సమావేశంలో సిబ్బంది ప్రతినిధులు ఈ కోరికను గట్టిగా వ్యక్తం చేశారు. దీనిని పరిశీలించి, మండలి ఈమేరకు సమావేశమైనప్పుడు తన అభిప్రాయాలను దానికి తెల్పడానికి ప్రభుత్వం అంగీకరించింది. సమిష్టి సంప్రతింపుల యంత్రాంగం జాతీయ మండలి 1969 జనవరి మాసాంతంలో మళ్ళీ సమావేశం కాగలదని భావించబడుతోంది.

ధరల పెరుగుదలకు అనుగుణంగా సకాలంలో పూర్తి పరిహారం లభించే పద్ధతి ప్రతి పదికగా మారిన సూత్రం రూపొందాలని సిబ్బంది నాయకులు సూచించారు. దామోదరమ్ కమీషన్ సూత్రం లోపభూయిష్టమైనదనీ ప్రమాణాలు ఆధారంగా తయారుఅయిందనీ ప్రస్తుత ధరలకు అది ఎంతమాత్రం అనుగుణమైనదికాదనీ, జీవన స్థాయిగూడా పెరిగినప్పుడు సహజంగా భత్యం పెంచవలసి అవకాశం ఇవ్వలేదనీ వారు వాదించారు.

పింఛన్ పథకం విషయంలో తమ అభిప్రాయాన్ని తెల్పేందుకు సిబ్బందికి ఈ సంవత్సరాంతంవరకు ఇచ్చిన గడువును 1969 మార్చి 31వ తేదీ వరకు పొడిగించాలన్నది మండలి నిన్న చేసిన మరొక ముఖ్యమైన నిర్ణయం.

కరువుభత్యంలో అధికభాగాన్ని మూల వేతనంలో విలీనం చెయ్యాలని మొన్న జరిగిన నిర్ణయంవల్ల పింఛన్ ప్రయోజనాలు పెరిగే అవకాశం దృష్ట్యా తమకు ప్రొవిడెంట్‌ఫండ్ పథకం కావాలనగానో, పింఛన్ పథకం రద్దులో తేల్చుకొనడానికి ఉద్యోగులకు (ప్రొవిడెంట్ ఫండ్ పథకంలో చేరినవారికి) మరి కొంత వ్యవధి ఇవ్వడమే పై నిర్ణయానికి కారణం.

మండలి దాదాపు 20 అంశాలను గూర్చి చర్చించినప్పటికీ, వాటిలో చెప్పుకు విషయాలు అన్ని స్థితి నిర్ణయాలకు రాలేదు. వాటిని వాయిదా వేయడమో, ఉపసంఘాల పరిశీలనకు నివేదించడమో జరిగింది.

తాత్కాలిక ఉద్యోగులను భాయం చేయడంలో జరుగు అన్యాయం నిన్న చర్చించబడిన మరొక ముఖ్యమైన విషయం. 1960 లోనూ, 1966లోనూ జారీ చేసిన రెండు ఉత్తర్వుల ద్వారా ఈ సమస్యపై చర్యలు తీసుకొనడం జరిగిందని ప్రభుత్వ ప్రతినిధులు తెల్పారు.

ఈ ఉత్తర్వులు ఉద్యోగులకు సంతృప్తి కలిగించనందున, వీటిని సమిష్టి సంప్రదింపుల యంత్రాంగం సభ్యులు యామమ్మందిడి ఆంధ్రజేసి, ఉద్యోగులను భాయంచేసే విధముపై ఎచ్చే నిర్దిష్టమైన చిక్కులను డిపార్ట్‌మెంట్ స్థాయిలో ప్రస్తావించే అవకాశం కల్పించడానికి అంగీకరించారు.

నెల్లూరులో ఆర్. టి. సి. బస్సు స్టాండు పరిస్థితి

నెల్లూరు, డిసెంబరు 29 సోథన్‌నగర్‌లో 4 సంవత్సరాల క్రితమే రోడ్డు రవాణా సంస్థ వారు స్థలాలు సేకరించి సంవత్సరం క్రితమే బస్సు డిపో నిర్మాణం చేశారని, అయితే బస్సు స్టాండు నిరుపయోగంగా లైట్ హౌస్‌టు మాత్రమే ఏనియోగపడుతున్నదని కొందరు సభ్యులు శ్రీ ఎ. మాధవరావు పేర్కొంటున్నారు. ఆర్. టి. సి. బస్సులకు టిక్కెట్లు ఇవ్వడం వేరేచోట్ల జరుగుతున్నది. అందువల్ల ప్రయాణికులకు అసౌకర్యంగా ఉంది. రెండు లక్షలు వ్యయంచేసి నిర్మించిన బస్సుస్టాండు ఎందుకు నిరుపయోగంగా ఉండాలని ఆయన ప్రశ్నించారు. ఆర్. టి. సి. అధికారులు అక్కడ బుక్కింగు ప్రారంభించనిపోతే అది కేవలం నిరుపయోగం మిగులుతుంది.

71వ తేదీకి ఆహారంలో స్వయం సమృద్ధి

జగ్‌జీవన్ రామ్ ప్రకటన అనంతపురంలో కేంద్ర ఆహారమంత్రికి పౌరసన్మానం

ఆహారం విషయంలో భారతదేశం 1971 నాటికి స్వయం పోషకత్వం కాగలదనే తాము విశ్వసిస్తున్నట్లు కేంద్ర ఆహారమంత్రి శ్రీ జగ్‌జీవన్ రాం చెప్పారు.

(అనంతపురం, డిసెంబరు 29:

దుర్వృష్టి పరిస్థితులు ఏర్పడినప్పటికీ, ఈ ఏడాది దేశంలో పంటల పరిస్థితి సంతృప్తికరంగా ఉన్నదన్నారు. ఆహారధాన్యాల ధరలు కూడా తగ్గాయంటూ, యిప్పుడీ తగ్గుదల సేకరణ ధరకన్నా తక్కువ కాకుండా చూడవలసి ఉన్నదన్నారు.

శ్రీ జగ్‌జీవన్‌రాం నిన్న ఇక్కడ పౌర సన్మానానికి సమాధానమిస్తూ, బుణాలకు సంబంధించి రైతులు ఎప్పటికీ సరిగా ఇబ్బందులు ఎదుర్కొనరనే నమ్మకం ఇచ్చారు. అయితే కార్పొరేట్ సంస్థలపై వ్యవసాయానికి బుణాలను వినియోగించాలన్నారు. సాగు విధానాన్ని విస్తృతపరిచి చేయనవసిన అవసరాన్ని రైతులందరూ—ముఖ్యంగా సన్నకారు రైతులు గుర్తించాలనీ, లేకపోతే ధనిక, పేద రైతుల మధ్య తారతమ్యం పెరుగుతుందనీ అన్నారు.

ఆధునాతన వ్యవసాయ పద్ధతులను భూమి తనఖా బ్యాంకులు సహకార సంఘాలు ప్రోత్సహించాలన్నారు.

ఆంధ్రలో దుర్వృష్టి నివారణ చర్యలలో పాటు, బోరింగులకు విద్యుచ్ఛక్తికూడా కేంద్రం మంజూరు చేసినట్లు శ్రీ జగ్‌జీవన్‌రామ్ చెప్పారు. అనంతపురంలాంటి నిరంతర క్షామ ప్రాంతాలలో అధికంగా గొట్టపు బావులు అవసరమన్నారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప మాట్లాడుతూ క్షామం పునరావృత్తం రాకుండా ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని చెప్పారు.

యాదవ సమావేశంలో హర్యానా మాజీ ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రసింగ్ ఉద్ఘాటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబరు 29

సామాజిక పరిధిని విస్తృతపరచుకొని క్రమబద్ధమైన జాతీయ సమైక్యతతో కృషి చేయవలసిందిగా హర్యానా మాజీ ముఖ్యమంత్రి రావు వీరేంద్రసింగ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

గోషామహల్ స్టేడియంలో జరిగిన 43 వ అఖిలభారత యాదవ మహాసభలో అధ్యక్షోపన్యాసం గావిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

వెనుకబడిన వర్గం అంటూ ఏదీలేదన్నారు. అవకాశానికి అనుగుణంగా సమాయత్తమై ప్రతిభను వృద్ధి పరచాలన్నారు.

దేశం అంతటా అయిదు కోట్ల యాదవులు ఉన్నారన్నారు. మొట్టమొదట వీరంతా సంఘటితం కావాలన్నారు.

ఇంగ్లీషుభాషను నేర్చడం సముచితం కాదన్నారు. ప్రజలందరికీ ఒక్క హిందీయే "లింకుభాష"గా ఉండతగిన దన్నారు.

దేశం పురోగమించడానికి అయిదు కోట్ల యాదవులలోను సమైక్యత అవసరమని శ్రీ వీరేంద్రసింగ్ అన్నారు. హర్యానాలోగల రెండు లక్షల మంది యాదవులు సంఘటితంగా ఉన్నారని వారిని ఎవరూ వేరు చేయలేరని ఆయన అన్నారు.

కులాలకు చెందిన సమావేశాలలో జాతీయ సాయకులు, రాజకీయ నేతలు పాల్గొనవచ్చునన్న అంశం ప్రస్తావిస్తూ, వారు పాల్గొనవచ్చునన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్త పరచారు. తమ తమ రాజకీయాలకు భంగం వాటిల్లకుండా ఏమతంవారు ఆ మతానికి సంబంధించిన సమావేశంలో పాల్గొనవచ్చునన్నారు. సమిష్టి సమస్యలను చర్చించ వచ్చునన్నారు.

21 సంవత్సరాల స్వాతంత్ర్య పరిపాలనలో రాజకీయంగా ప్రజలలో గలిగిన పరివర్తనను, మనసులలో నెలకొన్న భీతిని ఆయన ప్రస్తావించారు.

ధైర్యంతో తెదును ఎదుర్కొనాలన్నారు.

—:o:—

చెనా గుర్తుగల ఆయుధాలు

నాగాలపై దాడిలో అస్సాం పోలీసులచే పట్టివేత

గౌహతి, డిసెంబర్ 28: ఈ నెల 12, 13 తేదీలలో ఉత్తర కచార్ కొండల ప్రాంతంలో సుమారు 250 మంది నాగవిద్రోహులతో జరిగిన సంఘర్షణలో పోలీసులు చైనా గుర్తులు గల ఒక తేలికరకం పిస్తోలుకి, ఒక రైఫిల్, కొంత మందుగుండు సామగ్రి, కొన్ని పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు, అస్సాం పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ బి.కె. బారువా నిన్నఇక్కడ విలేకరులకు తెలియజేశారు. ఒక నాగవిద్రోహి మృతిచెందాడు. నల్గురు విద్రోహులను పట్టుకోటం జరిగింది. వీరిలో ఒకనికి గాయాలయినవి.

దొరికిన వస్తువులలోని విషయాలను వెల్లడించుటకు శ్రీ బారువా నిరాకరించారు. కాని పాకిస్తాన్‌తోను, చైనాతోను నాగవిద్రోహుల సంబంధాలను అవి ధ్రువీకరిస్తున్నవని మాత్రం ఆయన స్పష్టంచేశారు.

విద్రోహ మూటా పాకిస్తాన్‌కు దాటిపోవటానికి ప్రయత్నిస్తూ ఉండగా ఈ సంఘటన జరిగింది.

—:o:—

అస్సాం పునర్ వ్యవస్థీకరణ బిల్లు

పార్లమెంటు పరిశీలక సంఘానికి నివేదన

న్యూఢిల్లీ, డిసెంబరు 29: అస్సాంలోని నిర్దిష్టకొండప్రాంతాలలో స్వయం పరిపాలక ప్రతిపత్తిగల రాష్ట్రాన్ని ఒకటేర్పాటు చేసేందుకు రూపొందించబడిన రాజ్యాంగ (22వ సవరణ) బిల్లును పార్లమెంటు నిన్న ఉభయ సభల సమిష్టి పరిశీలక సంఘానికి నివేదించింది.

ఈ బిల్లును పరిశీలక సంఘానికి నివేదించాలని సూచిస్తూ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను లోక్‌సభ గతవారంలో ఆమోదించింది. రాజ్యసభ నిన్న ఏకాంతంగా చర్చతోనూ సమిత్తం లేకుండా లోక్‌సభ సిఫార్సును ఆమోదిస్తూ, సంఘంలో చేరింది.

దేశీయాంగశాఖ ఉపమంత్రి శ్రీ కె. పద్మనాభయ్యమి తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, అస్సాం పునర్వ్యవస్థీకరణకు ప్రభుత్వం రూపొందించిన సూత్రం ఆ రాష్ట్రంలో వివిధ సమస్యలకు సామరస్యంగా ఆమోదనీయం అయినదని తెల్పారు. గిరిజనులు, లోయలోని ప్రజలు, అస్సాం ప్రభుత్వం సుముఖత మీద దీనిని ఆమోదించినట్లు కూడా ఆయన చెప్పారు.

అంతకుముందు సభవారు కొద్దిపాటిచర్చ అనంతరం, లోక్‌సభ ఆమోదించిన రూపంలో టీయూర్ ద్రవ్య వినియోగంబిల్లును ఆమోదించారు. 1968—69 సంవత్సరానికిగాను బీహార్ సమాహారనిధి నుంచి సర్వీసులకు కొంత మొత్తం చెల్లింపునకు, వినియోగానికి ఈ బిల్లును అనుమతిస్తున్నది.

'న్యాయ విచారణ జరిపించేదిలేదు'

కీలవేణ్మణి దహనకాండపై అన్నాదురై ప్రకటన

మద్రాసు, డిశంబరు 29: తంజావూరు జిల్లా, కీలవేణ్మణి గ్రామంలో జరిగిన పశువు దహన కాండమూర్తి న్యాయవిచారణ జరిపించేది లేదనీ, అలాంటి విచారణ జరుగవలసిన అవసరం లేదనీ ముఖ్య మంత్రి శ్రీ అన్నాదురై నిన్నరాత్రి ఇక్కడ ప్రకటించారు.

ఆ గ్రామంలో తలెత్తించిన సంఘటనల సందర్భంగా చాలామందిని అరెస్టు చేయడం, కేసులు నమోదు చేసుకొనడం జరిగిందని, ఇంకా దర్యాప్తు జరుగుతున్నదనీ ముఖ్య మంత్రి చెప్పారు. ఈ చర్యల దృష్ట్యా న్యాయవిచారణకు ఉత్తర్వు చేయవలసిన ఆవశ్యకతలేదని కూడా ఆయన అన్నారు.

అయినప్పటికీ తంజావూరు జిల్లాలో వ్యవసాయ కూలీల సమస్యలు గూర్చి, భూస్వాములకీ సంబంధాలను గూర్చి ఏకసభ్య సంఘం న్యాయవిచారణ జరుపుతుందనీ, మద్రాసు హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ గణపతియాపిళ్ళే, ఏకసభ్య సంఘంగా వ్యవహరించడానికి అంగీకరించారనీ ఆయన తెలిపారు.

కీలవేణ్మణి గ్రామంలో డిశంబరు 25వ తేదీన రెండువర్గాల వ్యవసాయ కూలీలమధ్య సంఘర్షణ సంభవించిన దురదృష్టకర పూరి లోకి నిప్పుపెట్టబడినందున 42 మందిజనం సజీవంగా దహనమైపోయారు.

ఆ గ్రామంలో జరిగిన దహన కాండను గూర్చి దర్యాప్తు జరిపే బాధ్యత యావత్తు రాష్ట్ర సీ.ఐ.డి. అధికారి ఒకరికి అప్పగించినట్లుకూడా ముఖ్యమంత్రి చెప్పారు.

పాక్ అధ్యక్షపదవికి భుట్టో పోటీ

కరాచీ, డిశంబరు 29: పాకిస్తాన్ మాజీ విదేశాంగమంత్రి శ్రీ జుల్‌ఫికర్ అలీ భుట్టో నవంబరునెల మధ్యనుంచి పాకిస్తాన్ రక్షణ నిబంధనల ప్రకారం నిర్బంధించబడినప్పటికీ, పాకిస్తాన్ అధ్యక్ష పదవికి జరుగనున్న ఎన్నికలలో పోటీ చేస్తారని నిన్న ఇక్కడ ప్రకటించబడింది.

శ్రీ భుట్టో పాకిస్తాన్ పీపుల్స్‌పార్టీ అధ్యక్షుడు. ఆ పార్టీ తాత్కాలిక అధ్యక్షుడు శ్రీ ఫఖరుద్దీన్ అహమ్మద్ రహీమ్ నిన్న ఈ ప్రకటన చేశారు.

అదనంగా 50 వేల ఎకరాలదాళ్వా పంట

కృష్ణాజిల్లాలో నీరు సరఫరా: కలెక్టరు ఉత్తర్వు

విజయవాడ, డిశంబరు 29: నవంబరు 29న కృష్ణాజిల్లా కలెక్టరు జారీ చేసిన ఉత్తరువులో పేర్కొనబడిన 2,41,452 యకరాలుకాక అందిన, దివి, గుడివాడ, కైకలూరు, గన్నవరం తాలూకాలలో దాళ్వా నారు పంటకుగాను మరో 50 వేల ఎకరాలకు నీరు సరఫరా చేయబడు తుందని బిల్లా కలెక్టరు శ్రీ పి. ఎస్. శాస్త్రి నిన్న జారీచేసిన ఉత్తరువులో పేర్కొన్నారు.

అయితే కృష్ణా బారేజీవద్ద లభించే నీరు పరిమితంగా ఉండటంవల్ల, లభించే నీటిలో వీలైనంత ఎక్కువ పరిమాణం పండించాలనే ఉద్దేశ్యంతో ఆయా నీరు రెండు దఫాలుగా సరఫరా చేయబడు తుంది. మొదటి రెండవ పంట, ఆలస్యపు రెండవ పంట అని రెండు విధాలుగా పరిగణింపబడుతుంది.

మొదటి రెండవ పంటకు నారుమళ్ళు పెంచటానికి జనవరి 1వ తేదీ నుండి 20 వరకు, నాట్లకు 21 నుండి నీరు సరఫరా చేయబడుతుంది.

ఆలస్యపు రెండవ పంటకు నారుమళ్ళకు జనవరి 11 నుండి జనవరి 20 వరకు నీరు సరఫరా చేయబడుతుంది. ఆలస్యపు రెండవ పంటకు జనవరి 21 నుండి జనవరి 31 వరకు నీరు సరఫరా చేయబడదు. నాట్లకు ఫిబ్రవరి 1 నుండి నీరు సరఫరా చేయబడుతుంది.

నీరు ఏయే భూములకు సరఫరా చేయబడుతుందో ఆయా గ్రామాలలో ప్రకటించబడుతుంది. నీటిని వీలైనంత పొదుపుచేసి యా ప్రయత్నాన్ని విజయవంతం చేయవలసినదిగా జిల్లాకలెక్టరు విజ్ఞప్తి చేశారు.

—:o:—

దహనకాండ సంఘటనలో 33 మంది అరెస్టు

మద్రాసు, డిశంబరు 29: వెన్‌మణి గ్రామంలోని సంఘటనలకు సంబంధించి యింతవరకు 33 మందిని అరెస్టు చేశారు.

బుధవారంనాడు జరిగిన పౌరిక సంఘటనవల్ల రాష్ట్ర గవర్నర్ శ్రీ ఉజ్జల్‌సింగ్ విచారం వ్యక్తపరచారు. వివరాలు తెలుసుకవలసిందిగా మద్రాసు ముఖ్యమంత్రి శ్రీఅన్నాదొరైని కోరారు.

వెన్‌మణి నుంచి మంత్రులు శ్రీకరుణానిధి, మాధవన్‌లు మొన్నరాత్రి తిరిగి ఇక్కడకు వచ్చారు. వివరాలు అన్నాదొరైకి వివరించారు.

అధికారులతో, మంత్రివర్గ సహచరులతో గృహదహనానికి సంబంధించిన ఘటనను ముఖ్య మంత్రి శ్రీ అన్నాదురై నిన్నటంతా సమీక్షించారు.

ఎలాంటి దర్యాప్తు జరపాలన్న అంశానికి న్యాయవేత్తల అభిప్రాయాలను తెలుసుకున్నట్టు తెలుస్తున్నది.

దుర్ఘటన జరిగిన ప్రాంతం నుంచి తిరిగి వచ్చిన పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ చోకదేవన్ పరిస్థితిని ముఖ్యమంత్రికి వివరించారు.

పరిస్థితి అదుపులోనికి వచ్చిందని ఆయన పేర్కొన్నారు.

ఉపాధ్యాయులకు జాతీయ స్థాయిలో జీతాల స్కేలు

ఉన్నతాధికార సంఘాన్ని వేయాలని అఖిల భారత విద్యా మహాసభ విజ్ఞప్తి

(న్యూఢిల్లీ, డిసెంబరు 29:

ఉపాధ్యాయులకు జాతీయ స్థాయిలో వేతనాల స్కేలును నిర్ణయించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులతో ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని కోరుతూ అఖిల భారత విద్యామహాసభ 43 వ సమావేశం నిన్న ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ఉపాధ్యాయుల ప్రతిపత్తికి సంబంధించి ప్రత్యేకించి వారికి జాతీయ స్థాయిలో వేతనాల స్కేలు రూపొందించడానికి పాటించవలసిన ప్రమాణాల విషయంలో అంతర్ ప్రభుత్వ సహకారం చేసిన సిఫార్సులపై కేంద్ర ప్రభుత్వం చర్య తీసుకోవాలని కూడా సమావేశం కోరింది.

పై సంఘాన్ని నియమించేలోగా, జీతాల విషయమై కొఠారీసంఘం సిఫార్సులను అమలు చేయాలని అది అర్థించింది.

వేతనాల స్కేళ్లకు ఐదేళ్ళపాటు అమలు ఏరచేందుకు అవసరమయ్యే అదనపు ద్రవ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం లభింపజేయాలనీ, ఆ తరువాత రాష్ట్రాలు తామేస్వయంగా ద్రవ్యాధారాలు లభివృద్ధి పరచుకోవాలనికూడా తీర్మానం కోరింది.

ఆర్. టి. సి. సిబ్బంది సమస్యలు

జనవరి 2న ప్రదర్శన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 29: రోడ్డు రవాణా సంస్థ సిబ్బంది సంఘం కార్యాలయంవారు జనవరి రెండవ తేదీన ఆర్.టి.సి. కార్

సిబ్బంది కొరత వల్ల పనులు జరగని స్థితి

కర్నూలు జిల్లా పరిషత్ అధ్యక్షుని వివరణ

కర్నూలు, డిసెంబరు 29: సిబ్బందికొరత వల్ల నగరంలో నిధులు మంజూరు కానందున మంజూరు అయివున్న పథకాలు ఏవిధంగా పనులు జరక్క, కిటాబులవుతున్నదో కర్నూలు జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ లక్ష్మీకాంతరెడ్డి వివరించారు.

జిల్లాపరిషత్ సభ్యుల సమావేశంలో ఆయన ఈవిధంగా చెప్పారు. ఆ సభలో రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ తిమ్మారెడ్డి మాట్లాడారు. ఆయన ఇట్లా అన్నారు:

సహాయ కార్యక్రమాల తాలూకు పనులు మంజూరు చేయబడినా, అవసరమైన నిధులు అభింపజేసినా యీ పనులు ప్రారంభింపబడకుండా వుండటమో, పనుల అమలునిదానంగా జరగడమో జరుగుతున్నది. ఫలితంగా నిధులు ఖర్చుగాకుండా నిలిచిపోతున్నాయి. ఇందుకు ప్రధాన కారణము జిల్లా రాష్ట్ర స్థాయిలోని అధికారులమధ్య సక్రమమైన అవగాహన కొరవడటమే. ప్రస్తుతమున్న ప్రభుత్వోద్యోగుల వ్యవస్థలో క్రింది స్థాయిలోని అధికారులు తమ యిబ్బందులను పై స్థాయిలో అధికారులముందు పుంచేందుకు వీలులేదు. అదేవిధంగా పై స్థాయిలోని అధికారుల సంగతి సందర్భాలు క్రిందిస్థాయి అధికారులకు తెలియడం లేదు. కనుక ప్రభుత్వోద్యోగుల వ్యవస్థనే కట్టుగా పరిశీలించాలోదాలో నిమిత్తము లేకుండా అధికారులంతా సమావేశాలలో సమస్యలను చర్చించి ఆయా పథకాలను అమలు జరిపేందుకు వీలు కల్పించాలి.

జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎం. లక్ష్మీకాంతరెడ్డి మంత్రి శ్రీ తిమ్మారెడ్డికి, కానన పథ సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, తదితర అధికారులకు స్వాగతం చెబుతూ, కర్నూలు జిల్లాలో సహాయ కార్యక్రమాల అమలు పేబ్బందికొరతవల్ల మందగించినదని తెలియజేశారు. కర్నూలు జిల్లాలో రు. 65 లక్షలు ఖర్చుకాగ 500 పథకాలు మంజూరు అయివుండగా, పేబ్బంది కొరత కారణంగాను,నకాలంలో నిధులు మంజూరు కానందున 146 పనులు చేబట లేక పోవడం జరిగిందని, నిధులు ఆలస్యంగా మంజూరు అయినందున చేబట్టిన పనులు కూడా మందకొడిగా జరుగుతున్నాయని ఆయన చెప్పారు.

కర్నూలుజిల్లాలో మూడు "రిగ్గు"లు పనిచేస్తున్నాయని, 20 లోతుబావుల పని పూర్తి అయిందని, వీటిలో కొన్ని మంచివీటి బావులని శ్రీ లక్ష్మీకాంతరెడ్డి చెప్పారు. [illegible] ఇరిగేషన్ పనులను మంజూరు చేసేందుకు జిల్లా అభివృద్ధి మండలికి అధికారము యివ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

హమన్ కమిషనర్ శ్రీ విఠల్‌రావు, వ్యవసాయశాఖ డైరెక్టర్, శ్రీ టి. వి. రెడ్డి, [illegible] పరిశ్రమల కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ బి. ఎస్. రామన్, [illegible] కలెక్టరు శ్రీ జయకర్ జాన్సన్ యీ సమావేశంలో పాల్గొన్నారు.

—:o:—

ఆకివీడు సమితి బడ్జెట్ అంచనాలు ఆమోదం

ఆకివీడు, డిశంబరు 29: పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు పంచాయితీ సమితి 1969—70 బడ్జెట్ సమావేశం ఇటీవల జువ్వలపాలెం గ్రామంలో జరిగింది. సభకు సమితి అధ్యక్షులు శ్రీ పి. వి. పి. తిమ్మరాజు అధ్యక్షత వహించారు. 1968—69కి సంబంధించిన పరిరించిన అంచనాలు, 1969—70 బడ్జెట్ అంచనాలను బి. డి. ఒ. శ్రీ ఎం. డి. వి. రాజు సమర్పించారు. ఈ దిగువ ఖర్చులు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.

1968—69 ప్రారంభ నిల్వ 25,73,498 నుండి,20,81,115 ఖర్చు పెట్టగా, 1968—69లో అంత్య నిల్వ 4,92,383. 1969—70 కు బడ్జెట్ ప్రారంభ నిల్వ 24,88,652 నుండి 21,83,090 ఖర్చుచేయాలని నిర్ణయించగా 3,0[illegible],562 నిల్వ యుండును. 1969—70 లో పశుపోషణ క్రింద రు: 48,100లు, స్త్రీ మరియు శిశు సంక్షేమము క్రింద రు 21,000, సాంఘికసంక్షేమము క్రింద రు 1,17,900లు, రహదార్లకు రు 1,46,500లు, వైద్యం, ప్రజారోగ్యంకు రు 1,50,060 లు విద్యకు రు 10,21,509 గ్రామీణ చేతిపనులకు రు. 1,000, రుణములకు రు 47,775, నిర్వహణకు 2,22,700, కుటుంబ నియంత్రణ సబ్‌సెంటర్ల భవనములు కట్టుటకు రు: 54 వేలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రముల సిబ్బందికి క్వార్టర్లు కట్టుటకు రు: 60 వేలు, ఆఫీసు సిబ్బంది గృహనిర్మాణములకు 25 వేలు, ఆకివీడు గ్రామములో కొట్లుకట్టుటకు రు: 30 వేలు ఖర్చుపెట్టుటకు నిర్ణయించిరి.

ఈ సమావేశానికి హాజరైన అధికారి, అధికారులకు సమితి ఉపాధ్యక్షులు శ్రీ కలిదిండి గోల్లరాజు కృతజ్ఞత తెలియజేశారు. సమితి మేనేజరు శ్రీ జి. సీతారామరాజు వందన సమర్పణ చేశారు.

శ్రీ మాలే వెంకటనారాయణ

ఏలూరు, డిసెంబరు 29 : ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అధ్యక్షులుగా ఏర్పరచబడిన రాష్ట్ర వ్యాయామ సలహా సంఘంలో సభ్యులుగా శ్రీ మాలే వెంకట నారాయణ ఎం. ఎల్. ఏ.ను ప్రభుత్వంవారు నియమించారు. ఈ సభ్యత్వ పరిమితి 5 సంవత్సరములు. (స్వ. వి)

కడప హైస్కూలు భవనానికి [illegible] జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ సత్యనారాయణరావు ప్రారంభోత్సవం చేశారు.

పంచాయతీరాజ్ కమిషనర్ [illegible] గుంటూరులోని మార్కెట్ షెడ్డుకు ప్రారంభోత్సవం జరుపుతున్నప్పటి చిత్రం. సమితి అధ్యక్షులు శ్రీ మంగిన గోపాలం, సర్పంచ్ శ్రీ దారపురెడ్డి వెంకట్రామయ్య ఈ చిత్రంలో ఉన్నారు.

"ఫాదర్ ఫెరర్‌ను పంపివేయాలి"

గుంటూరు బహిరంగ సభలో తీర్మానం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

గుంటూరు, డిసెంబరు 29 : విదేశీ క్రైస్తవ మిషనరీ ఫాదర్ ఫెరర్‌ను రాష్ట్రం నుండి పంపివేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ, ఇక్కడ 'కళార్జున'లో జరిగిన బహిరంగసభలో తీర్మానించారు. ఫాదర్ ఫెరర్ ప్రస్తుతం వినుకొండలో వున్నారు. ఫాదర్ ఫెరర్ తన కార్యకలాపాలు జరుపుకోడానికి గుంటూరుజిల్లాలో అనుమతించడం గుండెలపై కుంపటిపెట్టుకోవడంగా వుందని వక్తలు విమర్శించారు. ఈ సభకు న్యాయవాది శ్రీ జి. వి. ఎల్. నరసింహారావు అధ్యక్షత వహించారు. ఫెరర్ బహిష్కరణోద్యమ సమితివారు బహిరంగసభను ఏర్పాటు చేశారు.

వివాదాస్పదమైన, ప్రమాదకరమైన, వ్యక్తిగా పరిగణింపబడుచున్న వ్యక్తికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆశ్రయం యివ్వడం అనర్థదాయకమని శ్రీ నరసింహారావు విమర్శించారు.

ఫెరర్ బహిష్కరణోద్యమ సమితి కార్యదర్శి శ్రీ వనమా పూర్ణచంద్రరావు మాట్లాడుతూ, ఫెరర్‌ను రాష్ట్రంనుండి పంపే వరకు సమితి విశ్రమించదని హెచ్చరించారు. శ్రీ రాయప్రోలు రామకృష్ణయ్య మాట్లాడుతూ విదేశీ క్రైస్తవ మిషనరీలవల్ల దేశానికి ఏర్పడిన ప్రమాదాలను వివరించారు.

—:o:—

అనంతపురంలో నక్సల్‌బరీ నినాదాలు

అనంతపురం, డిశంబర్ 29 : భారతీయ దళిత జాతుల 19వ మహాసభ నిన్నఇక్కడ ప్రారంభమైన సందర్భంగా, అభివృద్ధి నిరోధకులను ప్రతిఘటించవలసిందిగా దళిత వర్గ ప్రజలను ప్రబోధిస్తూ గోడలపై నక్సల్‌బరీ నినాదాలు ప్రత్యక్షం అయినాయి.

"దళితజాతి ప్రజలారా! నియంతృత్వానికిరోలో విప్లవ ధ్వజం యెత్తండి", "విప్లవమే ఏకైక మార్గం", "తుపాకి ద్వారానే రాజకీయాధికారం కైవశం అయేది", "కానూ సన్యాల్‌కు రాజకీయ ప్రతిపత్తి ఇవ్వాలి", "కామా సన్యాల్ వర్ధిల్లాలి, నక్సల్‌బరీ వర్ధిల్లాలి" అనే నినాదాలు కమ్యూనిస్టు విప్లవమైన సుత్తి కొడవలి ముద్రతో ఎర్ర సిరాతో చేతితో వ్రాయబడిన నినాదాలు కాగితాలను మహాసభకు వెళ్లే మార్గం పొడుగునా అంటించారు. కేంద్ర అహారమంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప, మహాసభకు పూర్తిగింపుగా వెళ్లే మార్గంలో ఈ నినాదాలు అంటించబడినవి.

అనంతపురం ఉగ్రవాది నాయకుడు శ్రీ టి. నాగిరెడ్డి జన్మస్థలం.

—:o:—

ప్రధాన మంత్రి నిధినుండి అగ్నిబాధితులకు సహాయం

గుంటూరు, డిసెంబర్ 29 : ఒంగోలు తాలూకా, ఏడుగుండ్లపాడు హరిజనవాడలో ఇటీవల సంభవించిన అగ్నిప్రమాద బాధితులకు ప్రధానమంత్రి సహాయనిధినుండి 75 కుటుంబాలకు కుటుంబానికి రు. 50 లు చొప్పున ఒంగోలు సబ్‌కలెక్టర్ శ్రీ యు. బి. రామచంద్రరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు శాసనసభ్యులు శ్రీ చింతా రామచంద్రారెడ్డి, పి. పి. సి. సభ్యుడు శ్రీ ఆలపాటి రెడ్డెయ్య, హరిజన ప్రతినిధి శ్రీ ఆరేటి కోటయ్య హాజరయ్యారు.

రాష్ట్ర వార్తలు

పేరూరు కు ఘంచినీరు

పంచాయతీరాజ్ కమిషనర్ శ్రీ నాయుడు చే ప్రారంభోత్సవం

అమలాపురం, డిసెంబర్ 29 : ఇక్కడకు నాలుగుమైళ్ళ దూరంలోగల పేరూరు గ్రామంలో రక్షిత మంచినీటి సరఫరా పథకానికి పంచాయతీరాజ్య కమిషనర్ శ్రీ జి. జె. నాయుడు ప్రారంభోత్సవం గావించారు. లక్షా 16 వేల రూపాయల వ్యయంతో దానిని నిర్మించారు.

పేరూరు సర్‌పంచ్ శ్రీ జె. వి. రామయ్య పంచాయతీరాజ్య కమిషనర్‌కు, పరిషత్ అధ్యక్షులు శ్రీ ఎస్. బి. వి. బి. కె. సత్యనారాయణరావుకు స్వాగతం పలికారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు సమితి అధ్యక్షులు శ్రీ ఒ. ఎస్. నాయుడు అధ్యక్షత వహించారు. ప్రధాన అతిథిగా, పరిషత్ అధ్యక్షులకు శ్రీ జె. వి. రామయ్య పూలమాలలు సమర్పించారు. పథకం పూర్తిగా అమలుపరచడానికి కావలసిన 41398 రూపాయలు మంజూరు చేయవలసిందిగా సర్‌పంచ్, గ్రామపంచాయతీ సభ్యులు వినతిపత్రం సమర్పించారు.

బండారులంక కాలువను పాడిగించవలసిందిగా శాసనసభ్యుడు శ్రీ బి. వి. రమణయ్య కోరారు. ఇందువల్ల ఇందుపల్లి, పాకూరు, తొండవరం, నందంపూడి, పాకూరు—గుచ్చేపల్లి గ్రామాలకు ప్రయోజనం కలుగుతుందన్నారు. రెండువేల ఎకరాలు పాగులోకి వస్తుందన్నారు. సెంట్రల్ డెల్టాలో మురుగు కాలవలకు మరమ్మతు చేయాలని, కమ్మానికేష్వన్లను మెరుగుపరచాలని కోరారు.

జిల్లా అభివృద్ధి మండలుల ఏర్పరచిన తరువాత వచ్చిన సాధకబాధకాలను పరిషత్ అధ్యక్షులు శ్రీ సత్యనారాయణరావు వివరించారు.

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని మెరుగుపరచడానికి 25 వేల రూపాయలు మంజూరయిందని, ప్రభుత్వం దగ్గరనుంచి సంక్షేమ నిధినుంచి ఉత్తర్వులు వచ్చాయని, జిల్లా కలెక్టరు శ్రీ పి. ఎస్. కృష్ణన్ అన్నారు. వెనుకబడిన వర్గాలకు ఇళ్ల స్థలాలకు 900 పట్టాలు మంజూరు చేయడం జరిగిందని, యింకా 1335 పట్టాలు మంజూరు చేయవలసి ఉందని అన్నారు. బరాజిలెపిని త్వరగా చెల్లించవలసిందిగా గ్రామస్థులకు విజ్ఞప్తి చేశారు.

పరిపాలన వికేంద్రీకరణలో తమకు గట్టి విశ్వాసం కలదని శ్రీ ఐ. జె. నాయుడు అన్నారు. మంజూరు చేయడానికి సంబంధించిన అధికారాలు ఎక్కువగా పంచాయతీరాజ్య సంస్థలకు యివ్వాలన్నారు.

సర్‌పంచ్ శ్రీ జె. వి. రామయ్య వందన సమర్పణ చేశారు. (స్వ. వి)

కొత్త జిల్లాగా విజయపురి

నర్సరావుపేట వస్త్ర వ్యాపారుల సంఘ తీర్మానం

నర్సరావుపేట, డిసెంబర్ 29: కొత్తగా ఏర్పాటు చేయదలచిన జిల్లా నర్సరావుపేట ప్రాంతమునకు నాగార్జునసాగర్ ప్రాంతమును కలిపి, కొత్తజిల్లాకు విజయపురి జిల్లాగా నామకరణంచేసి, నర్సరావుపేటను ప్రధాన కేంద్రంగా ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ, ఇక్కడి క్లాత్‌మర్చంట్స్ అసోసియేషన్‌వారు తీర్మానించారు.

విజయపురిని విశ్వవిద్యాలయం కేంద్రంగా ఏర్పాటు చేయవలసిందిగా కోరారు.

రాజోలు తాలూకా వర్తకుల సంఘం

రాజోలు, డిసెంబరు 29 : రాజోలు తాలూకా వర్తకుల సంఘం చతుర్థ వార్షికోత్సవం శ్రీ వీరభాను పురుషోత్తంరావు అధ్యక్షతను జరిగింది. దేశమునకు జీవగ్రర్యైన వర్తకుడు నేటి సమాజములో దోపిడీదారు, దొంగగా చిత్రీకరింపబడుట నగ్నసత్యమనియూ ఈ దురదృష్టకర పరిస్థితిని వర్తకులు గుర్తించి తమ నీతినిజాయితీలు పెంపొందించుకొని, సంఘంలో గౌరవ స్థానమును పొందుటకు ప్రయత్నించి సంఘటితశక్తిని పెంపొందించుకొని, తమ సమస్యల పరిష్కారమునకు కృషి చేయవలసినదిగా సభాధ్యక్షులు కోరారు. రాష్ట్రమములోని ఎలు వర్తక సంఘములు తమ శుభాకాంక్షలను అందజేశారు. అమలాపురం వర్తకసంఘం కార్యదర్శి శ్రీ కుంచట్ల వెంకటరావు వర్తకులందరూ సంఘములలో చేరి సంఘటితశక్తిని పెంపొందించుకోవాలన్నారు.

శ్రీయులు బోయి భీమన్న, యర్రప్రగడ సత్యనారాయణమూర్తి, పేరిడి రామారావు, దారపురెడ్డి వెంకట్రామయ్య, పెచ్చెట్టి సూర్యనారాయణలు ప్రసంగించారు.

సంఘ సహాయ కార్యదర్శి శ్రీ తాళ్ల వెంకటసుబ్బారాజు జమాఖర్చులను తెలియజేశారు.

నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీ లక్కింశెట్టి లక్ష్మీ నృసింహమూర్తి అధ్యక్షులు, శ్రీ లక్కింశెట్టి చలపతిరావు ఉపాధ్యక్షులు, శ్రీ సుతాపల్లి సుబ్బారావు కార్యదర్శి, శ్రీ తాళ్ల వెంకట సుబ్బరాజు సహాయ కార్యదర్శి, శ్రీ నార్లెడిమిల్లి శ్రీరామమూర్తి కోశాధికారి, శ్రీయుతులు గోకరపు నాగేశ్వరరావు, చేగొండి సత్యనారాయణమూర్తి, బలభద్ర సూర్యనారాయణమూర్తి, అప్పన మాటేర్యాలరావు, కార్యవర్గ సభ్యులు. సంఘ కార్యదర్శి శ్రీ సుతాపల్లి సుబ్బారావు కృతజ్ఞతాభివందనము సమర్పించారు.

మంగళగిరిలో గుంటూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు శాఖ

తెనాలి, డిసెంబరు 29 : మంగళగిరిలో గుంటూరుజిల్లా సహకార కేంద్రబ్యాంకు బ్రాంచి ప్రారంభం జరిగింది. శ్రీ వి. సత్యనారాయణరావు అధ్యక్షతను జరిగింది. శ్రీ గాదె వెంకటరెడ్డి ఎం. ఎల్. ఎ. సహకార పతాకాన్ని ఎగురవేశారు. బ్యాంకు భవనంలో శ్రీ తెన్నేటి చలపతిరావు ఎం. ఎల్. ఎ., శ్రీ కాను వెంగళరెడ్డి (బ్యాంకు అధ్యక్షులు) వాయాచిత్రాన్ని ఆవిష్కరించారు. శ్రీ హనుమంతరావు అంకిరెడ్డి ప్రసంగించారు. శ్రీ ఎం. ఎల్. ఎ. అధ్యక్షతన సభ జరిగింది.

శ్రీ కాను వెంగళరెడ్డి స్వాగతం చెబుతూ, బ్యాంకు ఆదర్శములనుగూర్చి సహకార పరపతి సంఘాల ఆవశ్యకతను గురించి వూట్లాడారు. హార్టికల్చరింగు సొసైటీ అధ్యక్షులు శ్రీ సింహాద్రి వెంకటరంగారెడ్డి అతిథులను వందనం చేశారు. ఉపాధ్యక్షులు శ్రీ పాలడుగు సాంబశివరావు వందన సమర్పణ చేశారు.

వెనుకబడిన జాతుల మీషన్

విజయవాడ, డిసెంబరు 29 : ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన జాతుల కమీషన్‌వారు రాష్ట్రపతి జనవరి 5 వ తేదీన విజయవాడ వచ్చి, వారికి విజ్ఞప్తి అందించి వెళ్లనున్నారని కమీషన్ సభ్యులు తెలుస్తున్నది. ఈ కమీషన్‌వారికి విజ్ఞప్తి అందజేయగోరువారు ముందుగా వారి ప్రతులు జిల్లా సాంఘిక సంక్షేమశాఖాధికారికి అందజేయాలి. (స్వ. వి)

తిరుపతి అభివృద్ధి

శ్రీ వి. వి. గిరి ప్రశంస

తిరుపతి, డిసెంబరు 29: తిరుమల తిరుపతి దేవస్థానం వారు దేవాలయ నిధులను సద్వినియోగం చేస్తున్నారు. ఇది ఆంధ్రప్రదేశ్‌కే పెద్ద ఆసరాగా ఉంది. విశ్వవిద్యాలయం తదితర సంస్థలు నెలకొల్పారు. దేవస్థానం వారు వాటిని నిర్వహిస్తున్నారు" అని ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నిన్న చెప్పారు.

తిరుపతికి బ్రాడ్‌గేజి సౌకర్యం వచ్చింది. విమానాశ్రయ సౌకర్యం సమకూర్చే పని చేబూనారు. అందువల్ల ఎక్కువ మంది తిరుపతికి రావడానికి సౌకర్యం సమకూరుతుంది. ఇది యాత్రిక కేంద్రంగా అభివృద్ధి పొందుతుందని శ్రీ వి. వి. గిరి అన్నారు. కేంద్రమంత్రి చాలా శ్రద్ధగా పని చేస్తారని అన్నారు.(స్వ.వి.)

గోదావరి జిల్లాల ఇన్‌కంటాక్సు అధికారుల ఆటలపోటీ

ఏలూరు, డిశంబరు 29: గోదావరిజిల్లాల ఇన్‌కంటాక్సు అధికారుల ఆటల పోటీలు ఇటీవలం యిక్కడ జరిగాయి. కాకినాడ ఇరిగేషన్ కాస్టింగ్ ఇన్‌కంటాక్సు అసిస్టెంటు కమిషనర్ అధ్యక్షతనహించారు. అప్పెలెట్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ కె. విశ్వనాథన్ అనుమతి ప్రదానం కావించారు.

కాకినాడ ఐ. ఎ. కె. కార్యాలయంవారికి శ్రీ డి. ఎస్. రాజు రోలింగ్‌షీల్డు లభించింది. కాకినాడుపర్సిల్—11కు చెందిన శ్రీ బి.ఎం.ఎం. కేశవరావుకు షటిల్‌బ్యాట్‌మెంటన్ సింగిల్స్‌లో శ్రీ కె. విశ్వనాథన్ రోలింగ్ ట్రోఫీ లభించింది.

ఏలూరు కార్యాలయం సభ్యులు ఆశ్రయం నాటకం ప్రదర్శించారు. శ్రీ జి. రామదాసు అతిథులకు స్వాగతం చెప్పారు.

ఏలూరులో వినోద యాత్ర వారోత్సవం

ఏలూరు, డిసెంబరు 29 : "వినోద యాత్రా వారోత్సవ"ముల సందర్భంలో అటుమొన్న సాయంత్రం జనసంబంధశాఖవారి ఆధ్వర్యాన జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ, శ్రీ మాలే వెంకటనారాయణ ఏలూరు పట్టణమును విహారయాత్రా స్థలముగ్రింద చేయుటకు చాలా అవకాశాలున్నాయనీ, పురపాలకసంఘము, ప్రభుత్వము ప్రయత్నిస్తే ఆ విధముగా ఏలూరు ప్రముఖస్థాన మాత్రమింగలదనీ అన్నారు. శ్రీ దేవరకొండ శేషకుమార శాస్త్రి అధ్యక్షత వహించారు. శ్రీ పి. వి. రంగన్ తమ ఇంగ్లాండుయాత్రానుభవాలను వివరించారు.

జనసంబంధశాఖ సహాయ ఉద్యోగి శ్రీ పి. రామకృష్ణారావు విహారయాత్రలను ప్రోత్సహించే నిమిత్తం అనుశాఖవారు చేసుకుంటున్న చర్యలను వివరించారు. (స్వ. వి)

తూర్పు గోదావరిజిల్లా హోంగార్డుల శిబిరం

రాజమండ్రి, డిసెంబరు 29: రాజమండ్రి తాలూకా గోకవరంకు 6 మైళ్లలో వున్న 'సూరిబొందరో' తూర్పుగోదావరి జిల్లా హోంగార్డుల క్యాంపు 1968 జరిగిన సందర్భంలో సైనిక వందన వగయిరా జరిగింది. ఈ క్యాంపులో రాజమండ్రి, కాకినాడ, అమలాపురంకు చెందిన సుమారు 200 మంది హోంగార్డులు 10 రోజులుగా పొందిన శిక్షణ పొందారు. ఈ సందర్భంలో జరిగినపోటీలో హోంగార్డుల డి. ఐ. జి. శ్రీ యస్. సర్వాన్ బహుమతులు, గత 5 సంవత్సరాలుగా యీ హోంగార్డుల శిక్షణ రాష్ట్రస్థాయిలో నిర్వహింపబడుతున్నప్పటికీ యీ సారికూడా హోంగార్డుల [illegible] బాధ్యత మీద నిర్వహింపబడుచుండ [illegible] శాఖనియమ ఆధారమే [illegible] యీ సారి హోంగార్డుల [illegible] పర్యవేక్షణలో స్వంతంగా జరిగిన తొలి యీ [illegible] అయినప్పటికీ, పూర్తి సామర్థ్యం [illegible] యీ వ్యవస్థలోకి [illegible] హోంగార్డుల క్రమ శిక్షణ [illegible] ఆనందాన్నిచ్చినట్లయినవన్నారు.

[illegible] అసిస్టెంట్ ఎస్. పి. శ్రీ డి. సత్యారెడ్డి సైనికవందన [illegible] పరిశీలించి బహుమతులు అందార్చారు. [illegible] గోదావరిజిల్లాలఫోర్మెంట్ [illegible] స్వాగతం ఎదురాడారు. హోంగార్డుల తరపున శ్రీ ఎస్. నరసింహారావు స్వాగత సమావేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ [illegible] రాజమండ్రి(హోంగార్డు— కాకినాడ)వందన సమర్పణ చేశారు. (స్వ. వి.

ఆసియా దేశాలకు పొగాకు ఎగుమతి

పరిశీలనకై గుంటూరు ప్రతినిధివర్గం పయనం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

గుంటూరు, డిసెంబరు 29 : విదేశాలకు పొగాకు ఎగుమతి చేయడానికి కొత్తమార్కెట్ లను అన్వేషించడానికి వెడుతున్న ప్రముఖ పొగాకు వ్యాపారులు శ్రీ మల్లవరపు అన్నయ్య, శ్రీ వాగంటి కూనయ్యలకు వీడ్కోలు ఇచ్చేందుకు స్థానిక పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ చేబ్రోలు హనుమయ్య అల్పాహారవిందు, అభినందనసభ ఏర్పాటు చేశారు. పురపాలక సంఘం హాలులో జరిగిన ఈ సభకు జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ పేడూరి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

శ్రీ హనుమయ్య ఈ సందర్భంలో మాట్లాడుతూ, పొగాకు పరిశ్రమ ప్రస్తుతం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదని, పొగాకు విక్రయంగాక రైతులు అవస్థపడుతున్నారని శ్రీ అన్నయ్య, శ్రీ కూనయ్యగారల పర్యటన పొగాకు విక్రయానికి దోహదం చేయగలదని ఆశాభావం వ్యక్తం చేశారు.

తరలకు జరిగిన సత్కారానికి శ్రీ అన్నయ్య, శ్రీ కూనయ్యగారలు ఉచితరీతిని కృతజ్ఞత తెల్పారు. వీరు ఇండోనేషియా, సింగపూర్ మలేషియా, బ్యాంకాక్, హాంకాంగ్, జపాన్‌లు సందర్శిస్తారు.

విశాఖ కార్మికుల సమ్మె

సంక్రాంతికి ఎక్కువగా అడ్వాన్సు కావాలని కోరుతూ

విశాఖపట్నం, డిసెంబరు 29 విశాఖపట్నంలోని వ్యాగనులు నింపే కార్మికులు 1800 మందిఅటుమొన్నరెండుషిఫ్టులు చేసిమ్మెచేస్తున్నారు. సంక్రాంతికి ఎక్కువ అడ్వాన్సుకావాలని కోరుతున్నారు. డాక్ లేబర్‌బోర్డు కార్మికులతోను, పోర్టు కార్మికులతోను సరిసమానంగా అడ్వాన్సు యివ్వాలని కోరుతున్నారు. వీరి అడ్వాన్సులు యీ సంవత్సరం పెంపుదల చేశారు. మాంగనీసు, ఇనుప ఖనిజం ఎగుమతి కార్యక్రమానికి సమ్మెవల్ల అంతరాయం కలిగింది.

ఈ పరిస్థితులలో నిన్న యిక్కడ జాతీయ నౌకాసంస్థ సమావేశం కానున్నది. (స్వ. వి)

'సుస్థిర ప్రభుత్వస్థాపన విద్యావంతులకర్తవ్యం'

తాడేపల్లిగూడెం, డిసెంబర్ 29 : జన సంఘం ఉభయ గోదావరి, విశాఖ జిల్లాల విభాగ కార్యదర్శి, శ్రీ కొమరగిరి కృష్ణమోహన్‌ఇక్కడ ఒక సమావేశంలో ప్రసంగిస్తూ నేటి విద్యావంతులు, యువకులు నానాటికి దిగజారుతున్న దేశ రాజకీయ తీవ్ర పరిస్థితినిగురించి సుస్థిర ప్రభుత్వ స్థాపనకు, జాతీయకేంద్ర రాష్ట్ర ఎన్నికలలో పాల్గొన వలసిన అన్నారు.

శ్రీ గొల్లపూడి రాధాకృష్ణమూర్తిని అడ్హాక్ కమిటీ కార్యదర్శిగా నియమించారు.

పశ్చిమ్ బరీ నుంచి, శ్రీకాకుళం, అవనుంచి ఉభయ గోదావరి ఏజన్సీ ప్రాంతములకు ప్రాంతి పశ్చిమ గోదావరిలోని బుట్టాయిగూడెం బ్లాక్‌కు సహా వ్యాపించిన నక్సల్‌బరీ ఉద్యమాలను ఆయన స్వయంగా పూనాడనియు, కమ్యూనిస్టు ఉగ్రవాదుల తిరవేసుకు ఉండే, బుట్టాయిగూడెంలోని దు. 25ల సన్యాసుని గిరిజనులను ప్రోత్సహించి కోయిందిరనియు, మూ బిల్ కలెక్టరు వెంటనే అవటి శాంతి రక్షణలకు వ్యతిరేకించెనియు, శ్రీ కృష్ణ సోహన్ కోరారు.

ప్రభుత్వ విధానాలను విమర్శిస్తూ ఆయన ప్రసంగించారు.

రేడియో కార్యక్రమాలలో దక్షిణ భారత భాషలు

తిరుపతి, డిసెంబర్ 29 [illegible] ప్రసారంచేసే కార్యక్రమాలలో దక్షిణ భారత భాషలకు సంబంధించిన సమస్యలు [illegible] హైదరాబాద్‌లో సమావేశం కానున్నదని రాష్ట్రీయ సమాచార మంత్రులు [illegible] శ్రీ కొండా అప్పలస్వామి ఈ మధ్య పత్రికా విలేకరులతో చెప్పారు. రేడియో కార్యక్రమాలకు సంబంధించిన విధానాలను రూపొందించడంలోను, కార్యక్రమాలను నిర్వహించడంలోను రాష్ట్రాలకు కూడా [illegible] ఉండాలన్నారు. ఈ అంశాలన్నీ మధ్యలో సమావేశంలో చర్చకు వస్తాయి. (స్వ.వి) రయినారు.

దినఫలం

నూతన వ్యవహారాలకు డిశంబరు 30 సోమవారం మధ్యాహ్నం గం. 1—56 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిదికాదు. 31 మంగళవారం సాయంత్రం గం. 4—29 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. సాయంత్రం గం. 3—37 వరకు నక్షత్రం మంచిదికాదు. తరువాత మంచిది.

ప్రయాణాలకు: డిసెంబరు30సోమవారం మధ్యాహ్నం 1—56 వరకు తిథిమంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిదికాదు. (మధ్యాహ్నం గం 1—39 వరకు స్థిరయోగం మంచిదికాదు. తరువాత స్థిరయోగం సామాన్యం) 31 మంగళవారం సాయంత్రం గం. 2—29 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. సాయంత్రం గం. 3—37 వరకు నక్షత్రం మంచిదికాదు (గదాయోగం మంచిదికాదు) తరువాత సామాన్యం (మాతంగయోగం మంచిది)

(వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను.)

జన్మదినఫలం: డిశంబరు 30 ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో ఆందోళన కలిగించే పరిస్థితి తరచుగా ఏర్పడుతుంది. ముఖ్యమైన వ్యవహారాలు భాగస్వాముల నిర్ణయానికి వదలి వేయడం మంచిది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. డబ్బు ఇచ్చి పుచ్చుకోవడాల్లో చికాకులు వస్తాయి. ఉద్యోగంలో మార్పులు ప్రయత్నం చేయడానికి ఇది సమయం కాదు. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాల్లో చికాకులు ఏర్పడి సర్దుకుంటాయి. విద్యార్థులు మొదటినుంచి శ్రద్ధగా చదవడం మంచిది.

30_12_1968 సోమవారం

శక. సం. 1890 పుష్య మాసం 9

మేషం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకున్నట్లుగా నెరవేరతాయి. ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలను పొందగలరు. ఆరోగ్యం బాగా ఉంటుంది. భరణీ నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

వృషభం

కొన్ని వ్యవహారాల్లో అధిక వ్యయం జరగడంవలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం తగదు. ప్రయాణాలోచనలు చేస్తారు. కృత్తికా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మిథునం

మీరు చేయవలసిన ముఖ్యమైన పనులు ఈ దినం పూర్తి చేయడం మంచిది. ఆర్థిక వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. నూతన విషయాలను తెల్సుకుంటారు. ఆర్द्रా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కర్కాటకం

వృత్

క్షామం శాశ్వత నివారణకు ప్రత్యేక పథకం ఏర్పాటు

రాయలసీమకు అవసరమని కేంద్రానికి శ్రీ వెంకన్న, శ్రీ బాలిరెడ్డిల విజ్ఞప్తి

తిరుపతి, డిసెంబరు 29 : రాయలసీమ జిల్లాలలో శాశ్వత క్షామ నివారణకు ప్రత్యేక పథకం రూపొందించాలని కేంద్ర ప్రభుత్వానికి శాసనసభ్యులు, రాయలసీమ క్షామ నిర్మూలన సంఘం కార్యదర్శి శ్రీ జి. సి. వెంకన్న, ప్రదేశ్ కాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీ సి. బాలిరెడ్డిలు విజ్ఞప్తి చేశారు.

దేశంలోని క్షామ పీడిత ప్రాంతాలలో శాశ్వతంగా క్షామ నివారణకు సంబంధించి ప్రత్యేక పథకం కావాలని వారు కోరారు.

తమ ప్రాంతంలో క్షామ నివారణకు ప్రత్యేక పథకం రూపొందిస్తుందని రాయలసీమ జిల్లాలవారు స్వాతంత్ర్యానంతరం భావిస్తున్నారు. దీనికితోడు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ బ్రహ్మానందరెడ్డి లూ అంశాన్ని తమకు కేంద్రం దృష్టికి, ప్రణాళిక సంఘం దృష్టికి తెస్తున్నారు. అయితే పథకాన్ని ప్రణాళిక మొదలయిదా యీ ఆశలను రుచిని పెట్టింది అని వారు పేర్కొన్నారు.

అయినా యింతవరకు జరిగినది మనసొయిదా రచనయే గనుక ఈ లోపాన్ని గురించి యోచించడానికి యింకా వ్యవధి ఉంది.

దక్షిణాదిన క్షామానికి గురయే 97,780 చదరపు మైళ్లలో జనాభా 2.27 కోట్లు. అందునా ఆంధ్రప్రదేశ్‌లో 59,890 చదరపు మైళ్లలో 1.49 కోట్ల జనాభా లూ క్షామానికి గురవుతున్నారు.

ఆంధ్రప్రదేశంలో క్షామ పీడిత ప్రాంతం 90 శాతం రాయలసీమ అని చెప్పాలి.

స్వాతంత్ర్యం లభించి 20 సంవత్సరాలయినా యింకా దేశంలో శాశ్వతంగా క్షామానికి లోనయిన ప్రాంతాలు ఉన్నాయని చెప్పక తప్పదు లేదని వారు పేర్కొన్నారు.

దేశంలో తలెత్తిరిగా క్షామం సంభవించిన తదుపరి యికనయినా శాశ్వత నివారణకు చర్య తీసుకోలేదు. తిరుపతిలో దక్షిణాది ముఖ్య మంత్రుల సభ శ్రీ బ్రహ్మానందరెడ్డి ఏర్పాటు చేయడమే మొదటి చర్య. జాతీయ పథకంగా నివారణకు పూనుకోవాలని ఆ సమావేశం కూడా ప్రభుత్వానికి ప్రణాళికా సంఘానికి విజ్ఞప్తి చేశారు.

శాశ్వత క్షామ నివారణకు సంబంధించిన పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా చెల్లించలేదన్న అంశం తమకు తెలుసునన్నారు. అయితే రాయలసీమ ఎక్కువగా క్షామానికి గురవుతున్నదన్నారు.

అందువల్ల దేశంలో శాశ్వతంగా క్షామ నిర్మూలనకు, ప్రత్యేకించి రాయలసీమ ప్రాంతంలో నిర్మూలనకు ప్రత్యేక పథకం రూపొందించవలసిందిగా వారు కేంద్రాన్ని, ప్రభుత్వాన్ని కోరారు.

10 సంవత్సరాలలో గాని 20 సంవత్సరాలలో గాని ఆ పథకాన్ని అమలు పరచాలన్నారు. ఎలాంటి చర్యలు తీసుకోకుండా వదలితే శాంతిభద్రతలకు రాయలసీమలో అమలు పరచే వివిధ పథకాలకు రు. 500 లక్షల కోట్లు కేటాయించాలన్నారు. అయితే యీ మొత్తాన్ని పూర్తిగా కేంద్రం భరించాలన్నారు.

రాయలసీమ ప్రాంతంలోగల ఇరిగేషన్ పనులను, పారిశ్రామికాభివృద్ధిని లూ ప్రణాళికా రచన సందర్భంలో పరిగణనలోకి తీసుకోవాలన్నారు. భూమి సంపద విషయానికి పరిశీలన జరుపాలి. వ్యవసాయ పరిశ్రమలను వెలకొల్పాలని కూడా పేర్కొన్నారు.

ప్రధానికి, ఉపప్రధానికి, శ్రీ ఎస్. కె. పాటిల్‌కు యీ అంశాలను శ్రీ జి. సి. వెంకన్న వివరించి ఉన్నారు.

చతుర్థ ప్రణాళికకు తుది రూపంయిచ్చే సందర్భంలో క్షామ నివారణకు ప్రత్యేక పథకం రూపొందించవలసిందిగా కేంద్రానికి, ప్రణాళికా సంఘానికి వారు విజ్ఞప్తి చేశారు. (స్వ.వి.)

—:o:—

కోర్టు ధిక్కార నేరాల బిల్లు సవరణ

పత్రికా సంపాదకుల మహాసభ విజ్ఞప్తి

బెంగుళూరు, డిసెంబరు 29 : న్యాయం విషయంలో ఆధునికమైన ఆలోచనలకు విరుద్ధమైన అధికరణాలను తొలగించడానికి గాను, కోర్టు ధిక్కార నేరాల బిల్లును తిరిగి రూపొందించవలసిందని, అఖిల భారత వార్తాపత్రికల సంపాదకుల మహాసభ నిన్న తన తీర్మానంలో ప్రభుత్వాన్ని కోరింది. మహాసభ 20వ వార్షికోత్సవం మొన్న ముగిసింది.

కోర్టుధిక్కారమంటే ఏమిటో ఆ బిల్లులో స్పష్టంగా నిర్వచించాలని మహాసభ తన తీర్మానంలో కోరింది. బిల్లును రూపొందించినవారు, కొత్తగా ఆవిర్భవిస్తున్న సాంఘిక శక్తులను, ప్రజాస్వామ్య వ్యవస్థగా స్వేచ్ఛాయుత పత్రికలు అపరాధం గనానోకి తీసుకోవలేదని మహాసభ అభిప్రాయపడింది.

ఆర్థిక బట్టలలో వున్న వార్తా పత్రికలను ఆదుకోవడానికి స్వయం నిర్ణయాధికారం గల పెట్టుబడి సంస్థను నెలకొల్పాలని మహాసభ మరొక తీర్మానంలో కోరింది. దేశంలోని పెద్ద వార్తాపత్రికలు, ముఖ్యంగా చిన్న, మధ్యతరహా పత్రికలు తమ ఉనికికే ప్రమాదకరం కాగల ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నవని, మహాసభ పేర్కొన్నది. త్వరగా సమగ్రమైన నివారణ చర్య గైకొనడం అవసరమని తీర్మానం వివరించింది.

ద్రవ్య వినియోగం బిల్లు రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబర్ 29 : 1968—69 ఆర్థిక సంవత్సరంలో భారత సమూహారి నిధి నుంచి, సర్వీసుల నిమిత్తము మరియు రు. 74.07 కోట్ల మొత్తాన్ని చెల్లింపులకు వినియోగించేందుకు పార్లమెంటు ప్రభుత్వానికి అధికారం ఇచ్చింది. రాజ్యసభ మొన్న 1968 సంవత్సరపు ద్రవ్య వినియోగం బిల్లు ఆమోదించడంతో పార్లమెంటు ఈ విధంగా అధికారం ఇచ్చినట్లయింది.

బిల్లు మూడవ పఠనం సమయంలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ దహ్యాభాయ్ పటేల్ (స్వతంత్ర), ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ జగన్నాథ్‌పహాడియాపై కొన్ని ఆరోపణలు చేసినప్పుడు, శ్రీ పటేల్‌కు, శ్రీ చంద్రశేఖర్ (కాం)కు తీవ్ర వాదోపవాదాలు జరిగాయి. చివరకు శ్రీ పటేల్ శ్రీ జగన్నాథ్‌పహాడియా గురించి అన్నమాటలను రాజ్యసభ ఉపాధ్యక్షురాలు శ్రీమతి వయొలెట్ ఆల్వా సభా రికార్డులనుంచి తొలగించి వేశారు.

గుప్త వ్యాపారస్తులు ఏజంటు అయిన వ్యక్తికి ఒక పారిజన మంత్రిపై నిందారోపణలు చేసే హక్కు లేదు అని శ్రీ చంద్రశేఖర్ కోపంగా ఎదిరించారు. హరిజన సభ్యులతోసహా మరికొంతమంది కాంగ్రెసు సభ్యులు శ్రీ పటేల్ చేసిన ఆరోపణలను నిరసన వ్యక్తం చేశారు.

శ్రీ పహాడియాను గురించి అన్న మాటలను తమ ఉపసంహరించుకొనవలసిందని శ్రీమతి ఆల్వా శ్రీ పటేల్‌ను అడిగారు. లేని పక్షంలో ఆ మాటలను రికార్డునుంచి తొలగించటం జరుగుతుందని చెప్పి. అన్యాయంగా ఎవరినీ అనకూడదని కూడా ఆమె అన్నారు.

వరదలకు, తుఫానుకు, అనావృష్టికి, కరువుకు లోనయిన రాష్ట్రాలకు సహాయంగా కేంద్రం రు. 85.72 కోట్లు మంజూరు చేసిందని ఇందులో రు. 36.13 కోట్లు ఆందజేయటంకూడా జరిగిందనీ చర్చకు జవాబిస్తూ, శ్రీ పహాడియా పేర్కొన్నారు.

పంచవర్ష ప్రణాళికలపై విమర్శ గురించి ప్రస్తావిస్తూ శ్రీ పహాడియా, గ్రామీణ ప్రజలకు, మెరుగైన కమ్యూనికేషన్ సర్వీసులు, ఎక్కువ సంఖ్యలో ఆస్పత్రులు, పాఠశాలలు వచ్చినవంటే అవి మూడు ప్రణాళికల ఫలితాలేనని అన్నారు.

నాల్గవ పంచవర్ష ప్రణాళిక పార్లమెంటు బడ్జెటు సమావేశంలో చర్చకు రాగలదని, ఆ ప్రణాళికకు తుది మెరుగులు దిద్దటం జరుగుతుందనీ అన్నారు.

ప్రధానమంత్రి పర్యటన వ్యయంపై శ్రీ భూపేశ్‌గుప్తా చేసిన విమర్శ సబబు కాదనీ, దేశ ప్రధానమంత్రిగా, ఆమె ఎన్నికల పర్యటన జరిపినా పరే విధమైన పర్యటన జరిపినా ఆమెకు రక్షణ కల్పించటం ఆవశ్యకమనీ, జాతీయ సంఘ వ్యతిరేక శక్తులను విశ్వసించేందుకు వీలుకాదనీ శ్రీ పహాడియా అన్నారు.

—:o:—

మహారాష్ట్ర మంత్రి మరణం

రాజ్యసభ సంతాపం

బొంబాయి, డిశంబరు 29: మహారాష్ట్ర సహకార శాఖామంత్రి శ్రీ వినాయక్‌రావ్ పి. పాటిల్ గుండెపోటు కారణంగా నేడు మరణించారు. ఆయన వయస్సు 42 సంవత్సరాలు.

ఈయన కొంతకాలంగా మూత్రపిండం వ్యాధికి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈయన కు గురువారం సాయంత్రం గుండెపోటు వచ్చింది. ఈయనకు భార్య, నలుగురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

శ్రీ పాటిల్ యిదివరలో రాజ్యసభ సభ్యులు. అందువల్లనే యీయన మరణానికి రాజ్యసభ నేడు సంతాపాన్ని తెలియజేసింది.

సభ్యులు ఒక నిముషం పాటు లేచి మౌనంగా నిలబడ్డారు. ఉపాధ్యక్షురాలు శ్రీమతి వయొలెట్ ఆల్వా, వివిధ పక్షాల సభ్యులు శ్రీ పాటిల్ మరణానికి సంతాపాన్ని వ్యక్తం చేశారు.

—:o:—

ఎట్టి అంగీకారం లేకుండా

భారత్-పాక్ అధికారుల సంప్రదింపులు పరిసమాప్తి

కలకత్తా, డిశంబరు 29: బెరుబరిపై సరిహద్దు గుర్తింపుకు సంబంధించిన అంశంపై ఎట్టి అంగీకారానికి భారత్, పాకిస్తాన్ అధికారులు రాలేదు. వారు రెండురోజులు జరిపిన సమావేశాలు నిన్నటికక్కడ పూర్తి అయినవి.

బెరుబరి గుర్తింపుసందర్భంలో నెహ్రూ—నూన్ ఒప్పందాన్ని అమలు జరపాలని పాకిస్తాన్ కోరుతున్నది. బెరుబరి సమస్య సుప్రీం కోర్టులో అపరిష్కృతంగా ఉన్నందున అలాజరుపడానికి వీలులేదని భారత ప్రతినిధి వర్గం నాయకుడు శ్రీ ఆర్. వెంకట్టా పేర్కొన్నారు.

చైనీయుల చేతికి మొరేస్

అరుణాచల్‌ప్రదేశ్ నేపాల్‌లో సంఘటన

అల్మోరా, డిసెంబరు 29: ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ముఖ్య సంపాదకుడు శ్రీ ఫ్రాంక్ మొరేస్‌ను అమెరికన్ పాత్రికేయుడు కుమారి సెలిక్ సిల్వర్‌స్టైన్‌ను చైనీయులు మన్ సాయంత్రం సంకోసి ప్రాంతపు సమీపంలో దాదాపు రెండు గంటలసేపు నిలవేశారు. చైనీయులు నిర్మించిన ఇళ్ళమధ్యనూ వారిరోడ్డులో ఇక్కడకు 80 మైళ్ళ దూరంలో ఈ సంఘటన జరిగింది.

స్థానిక దినపత్రిక సంపాదకుడు శ్రీ సి. ఆర్. త్రేస్త్ర నడుపుతున్న కారులో శ్రీ మొరేస్, కుమారి సిల్వర్‌స్టైన్‌లు ప్రయాణం చేస్తుండగా చైనా సాంకేతిక నిపుణులు నడుపుతున్న ఒక ట్రక్కు వారి కారును దూసుకొంటూ పోయి రోడ్డుకు అడ్డంగా నిలిచింది.

కారులోనివారు పొరపాటు తీసుకున్నారని చైనీయులు నిందించారు. ఏమైనాసరే ఆ ప్రాంతంలో పొరపాటు తీయడాన్ని నిషేధిస్తూ ఏలాంటి బోర్డులు లేవని నేపాలీ అధికారులు కూడా సమర్థించారు. ఇంతలో మనవారు ఇతరులు పొరపాటు తీయడానికి అభ్యంతరం చెప్పారు.

కారునుంచి దిగి కెమెరాలను మోటర్ ఫిల్మ్‌లను ఇవ్వడానికి శ్రీ మొరేస్ కుమారి సిల్వర్‌స్టైన్ నిరాకరించడంలో చైనీయులు మరి కొంత మంది వచ్చి మొత్తం 20 మంది కారు చుట్టూ మూగి కారులోనివారిని కొట్టగలమని బెదరించారు. కారును బడబడాబాదారు. అడ్డాలను పగలకొడతామని జడిపించారు. దాదాపు రెండు గంటల సేపు దూషణలు చేశారు.

కెమెరాలు ఫిలింలు స్వాధీనపరిచేస్తే నేపాలీ అధికారులకే ఇస్తామని నేపాలీ భూభాగంలో చైనీయులకు ఎలాంటి అధికారంలేదని పాత్రికేయులు చెప్పగా చైనీయులు మాట్లాడకుండా వెళ్లి రోడ్డుపై రెండోవేపునకూడా ట్రక్కులను అడ్డంపెట్టి వచ్చారు.

కుమారి సిల్వర్‌స్టైన్ అమెరికాకు చెందిన ఎవరో తాను భారతీయుడనని తెలుసుకోగానే చైనీయులు మరి పెచ్చరిల్లిపోయారని శ్రీ త్రేస్త్ర పట్టుదల శాంత స్వభావం మూలంగా తాము బయటపడ్డామని శ్రీ మొరేస్ పి. టి. ఐ తో చెప్పారు.

విదేశాంగశాఖ ఖండన

న్యూఢిల్లీ, డిసెంబరు 28 : నేపాలీ భూభాగంలో శ్రీ ఫ్రాంక్ మొరేస్ మన చైనీయుల అసంగతమైన తలబిరుసుతో కూడిన ప్రవర్తనను విదేశాంగ శాఖ ప్రతినిధి ఖండించారు.

నేపాలీ భూభాగంలోని వివేకియులు భారతీయ పౌరుల పట్ల ఇలా అమర్యాదగా బెదరింపోరణితో ప్రవర్తించకుండా భారతీయ పౌరులకు రక్షణ కల్పించాలని భారత ప్రభుత్వం నేపాల్ ప్రభుత్వాన్ని కోరనున్నదన్నారు.

—:o:—

వారణాసి డిసెంబర్ 29 : సమాచారమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న సారనాథ్‌లోని ప్రఖ్యాత బుద్ధధామాన్ని సందర్శించినప్పుడు అనేక మంది బౌద్ధ భిక్షువులు లామాలు విద్యార్థులు అమెకు ఘన స్వాగతం యిచ్చారు. 2500 సంవత్సరాల క్రితం ఇక్కడే ప్రశాంతమైన లేళ్ళవనంలో బుద్ధ భగవానుడు సత్యం శాంతి కరుణ అహింసలను గురించి తొలి బోధ చేశారు.

అమెరికానుంచి 23 లక్షల టన్నుల గోధుమలు, ఇంకా ఇతర వ్యవసాయ సరుకులు సరఫరాకు కుదిరిన ఒప్పందంపై భారత ఆర్థిక వ్యవహారాలశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ బంబావాలే, అమెరికన్ రాయబార కార్యాలయంఅధికారి శ్రీ హెర్బర్ట్ స్పిన్‌కెల్ సంతకాలు చేశారు.

యు. పి. ఉపాధ్యాయులపై అత్యాచారం: రాజ్యసభలో ఫిర్యాదు

నైని సెంట్రల్ జైలు సూపరింటెండెంట్‌ను తొలగించాలన్న సూచనకు శుక్లా తిరస్కృతి

న్యూఢిల్లీ, డిసెంబరు 29 : ఉత్తర ప్రదేశ్‌లో అరెస్టయిన ఉపాధ్యాయులు, విద్యార్థులపై లాఠీలు జరిగిన లాఠీఛార్జీని గురించి సక్రమంగా దర్యాప్తు జరిపించుటకు వీలుగా నైని సెంట్రల్ జైలు సూపరింటెండెంట్‌ను తొలగించాలని, లేదా సస్పెండు చేయాలని మొన్న రాజ్యసభలో కొందరు సభ్యులు చేసిన సూచనను దేశీయాంగ శాఖ సహాయ మంత్రి శ్రీ వి. సి. శుక్లా తోసిపుచ్చారు.

శ్రీ భూపేశ్‌గుప్తా, పలు అయిదుగురు సభ్యులు ప్రవేశపెట్టిన సవరణ తీర్మానం పరిశీలన సందర్భంలో కమ్యూనిస్టు, ఎస్. ఎస్. పి. పి. ఎస్. పి. సభ్యులు పై విధంగా కోరారు.

శ్రీ శుక్లా మాట్లాడుతూ ఆ సంఘటనలను గురించిన వాస్తవాలు కేంద్రానికి తెలియజేయబడినవని, అయితే ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం వాటిపై న్యాయ విచారణకు ఏర్పాటు చేసినందువల్ల తాను ఆ సంఘటనలను గురించి ప్రస్తావించజాలనని అన్నారు.

శ్రీ భూపేశ్‌గుప్తా తమ ప్రసంగంలో ఈ సంఘటనను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ, దర్యాప్తుకై దేశీయాంగ మంత్రి నైని ఎందుకు వెళ్లలేదని ప్రశ్నించారు.

ముందుగానే అనుకున్న ఏర్పాటు ప్రకారం "ఉపాధ్యాయులను నిర్దాక్షిణ్యంగా కొట్టారని" ఆయన ఆరోపిస్తూ, ప్రజాస్వామ్యం శ్రేయస్సు దృష్ట్యా జైలు సూపరింటెండెంటు, ఇతర అధికారులను తొలగించాలన్నారు.

శ్రీ గోల్ బర్నోరా (ఎస్. ఎస్. పి.) మాట్లాడుతూ పాటశాల ఉపాధ్యాయులు వేతనాలపై కొటారి సంఘం సిఫార్సులు త్వరలో అమలు జరుపుతారా? అని ప్రశ్నించారు.

శ్రీ శుక్లా బదులు చెబుతూ నీటి అమలు తమ మంత్రిత్వ శాఖకు సంబంధించిన అంశం కాదన్నారు.

శ్రీ బంక బిహారీదాస్ (పి. ఎస్. పి.) మాట్లాడుతూ నైని జైలు సూపరింటెండెంటును సస్పెండ్ చేయాలని అన్నారు. నేరస్థులైన నవాబ్‌గంజ్‌లోని ఉపాధ్యాయులు, విద్యార్థులను కొట్టించారని ఆయన ఆరోపించారు.

శ్రీ శుక్లా మాట్లాడుతూ ఈ వివిధ అంశాలను న్యాయ విచారణలో పరిశీలిస్తారని, ఆ విధేదిక రాగానే ప్రభుత్వం తగు చర్య తీసుకుంటుందని అన్నారు.

శ్రీ చంద్రశేఖర్ (కాం) మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ శాంతి భద్రతల పరిస్థితి క్షీణిస్తున్నట్టు తమ చాలాసార్లు దేశీయాంగ మంత్రిత్వ శాఖకు విన్నవించానని అన్నారు. అక్కడ జైలులో 12 నేల మంది ఉపాధ్యాయులు మగ్గుతున్నారని, రాష్ట్ర పర్యంతర ఎన్నికల భృష్టాచార రాష్ట్రంలో దీనివల్ల ప్రత్యేక పరిస్థితి ఏర్పడిందని ఆయనన్నారు.

ప్రతిపక్షాలు, సంఘ వ్యతిరేకశక్తులు దీనిని తమకు మంచి అవకాశంగా తీసుకుంటారని, అందువల్ల కేంద్రం ఈ ఉపాధ్యాయులను విడుదలచేసి, వారి కోర్కెలపై సంప్రదింపుకన్న అనుకూల వాతావరణం ఎందుకు కల్పించరాదని ప్రశ్నించారు.

ప్రజాకవి శ్రీ జాషువ

గుంటూరు సన్మానసభలో మంత్రి శ్రీ వెనిగళ్ళ ప్రశంస

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, డిసెంబర్ 29 . స్థానిక సాహితీ క్లబ్ వార్షికోత్సవ సందర్భంగా మొన్న సాయంత్రం ఇక్కడ నవయుగ కవి చక్రవర్తి శ్రీ గుర్రం జాషువాకు మహా సన్మానం జరిగింది. ఈ సభకు రాష్ట్ర సమాచార నిషేధం, మత్స్య శాఖల మంత్రి శ్రీ వెనిగళ్ల సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు. క్లబ్ అధ్యక్షుడు శ్రీ బి. పాపయంతరావు అతిథులకు స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ కె. ఎన్.ఎం. గుప్త నివేదిక చదివారు.

మంత్రి శ్రీ సత్యనారాయణరావు మాట్లాడుతూ జాషువా తన కష్టసుఖాలను సర్వజనులకీ-చి వాటి పరిష్కారం మార్గాలు ఎలా చూపుకోవాలో శ్రీ జాషువా కవిత్వం ప్రబోధిస్తున్నదని అన్నారు. సమస్యలను ఎంచుకోవడంలోనే కవిత్వాదికి పటుత్వం వస్తుందని ఆయన అన్నారు. శ్రీ జాషువా రచనలు సామాన్య పాఠకులకు సుబోధకంగా ఉంటాయని, సమాజంలోని వైషమ్యాలను ఆధునికదృక్కుగా అభివర్ణించినముహో కవియని శ్రీ వెనిగళ్ల శ్లాఘించారు. పీడిత ప్రజల సమస్యలను తన రచనలో చక్కగా వివరించి నందుకు శ్రీ జాషువా ప్రజాకవి అయ్యారని మంత్రి వివరించారు.

శ్రీ స్ఫూర్తిశ్రీ మాట్లాడుతూ ఒక కవిని సన్మానించడం ఒక జాతిని సన్మానించడమని అన్నారు. శ్రీ జాషువా కావ్యాలలోని కొన్ని ముఖ్య ఘట్టాలను శ్రీ స్ఫూర్తిశ్రీ వివరించారు. ప్రకృతిని వెయ్యి కళ్లతో దర్శించిన మహాకవి శ్రీ జాషువా అని, శ్రీ స్ఫూర్తిశ్రీ పేర్కొన్నారు.

డాక్టర్ అమరేంద్ర ప్రసంగిస్తూ, శ్రీ జాషువా గుంటూరు మండలానికే గర్వ కారణమనిలన్నారు. శ్రీజాషువాకవిత్వం అపాత మధురమైనదని ఆయన భావనావటము ఏ భాషలోకి అనువదించినా ప్రజలను ఉత్తేజపరచగలదని డాక్టర్ అమరేంద్ర నిశదీకరించారు. శ్రీ జాషువా రచనా వస్తువులోనే కొత్త దనం చూపడంవల్ల ఆయన రచనలు విశిష్ట స్థాయికి వచ్చాయని డాక్టర్ అమరేంద్ర పేర్కొన్నారు.

మహామహోపాధ్యాయ శ్రీ జమ్మలమడక మాధవరావుశర్మ మాట్లాడుతూ శ్రీ జాషువా కవిత ఆకారముగల కావ్యములను దేశానికి అందించారని పేర్కొన్నారు. శ్రీ జాషువా ప్రత్యేకంగా ఒక భాషను సృష్టించుకున్నారని శ్రీ శర్మ చెప్పారు. నవీన కాల సాహిత్య ఉద్యమాలపై పాశ్చాత్య సాహిత్య ప్రభావాన్నిఆయన ప్రస్తావించారు. దేశం బానిసత్వంలో ఉన్నప్పుడు కవులు పాశ్చాత్య సామ్రాజ్య వాదులను ప్రత్యక్షంగా తమ రచనలో విమర్శించలేక పోయారని, శ్రీ జాషువాకూడా ఆనాటి బ్రిటిష్ పాలకులను పత్యక్షంగానూ 'గిజిగాడు' కావ్యములో పరోక్షంగా విమర్శించారని శ్రీ శర్మ వివరించారు.

శ్రీ జాషువా రచనలపై విమర్శనాత్మక గ్రంథం వెలువరించవలసిన అవసరం ఎంతయినా కలదని శ్రీ శర్మ అభిప్రాయం వ్యక్తం చేశారు.

శ్రీ తెల్లాకుల బాలయ్య, శ్రీమతి హేమలత లవణంగారలు ప్రసంగించారు. శ్రీ జాషువా తమకు జరిగినసత్కారానికి ఉచితరీతిని కృతజ్ఞత తెలియజేశారు. అంతకుముందు క్లబ్ తరపున మంత్రి శ్రీ సత్యనారాయణరావు జాషువాకు నూతన వస్త్రములు, రు. 1116 లను ఇచ్చి సత్కరించారు. శ్రీ జి. సోమశేఖరరావు సందర్భసమర్పణ చేశారు.

షాక్ అబ్జార్బర్స్ కావలెను

గ్రేట్ బ్రిటన్ లేక అర్మస్ట్రాంగ్ తయారీ ఆటోమొబైల్ షాక్ అబ్జార్బర్స్ 3000 నమ్మకమైన అమ్మకందారులకు ఆర్డర్లు కోరబడుతున్నవి. ఆసక్తిగల వారు ఇచ్చే డిస్కౌంటు వివరములతో సహా 30% కు తక్కువ డిస్కౌంట్ గల ఆర్డర్లు అంగీకరింపబడవు. వివరములకు బాక్స్ నెం. 4461, C/o ఆంధ్రపత్రిక, మద్రాసు—1.

ఏజెంట్లు కావలెను

నెలకు 500 మీదగాని లేక ఆకర్షణీయమైన కమీషన్ పైనగాని అర్టు సిల్కు చీరలు, చెరిలిన్ చుడీదార్లు, పాంట్ సిల్కులు, స్టైయిన్‌లెస్ స్టీలు పాత్రలు వగైరాలకు ఆర్డర్లు పొందుటకు ఇండియా అంతటా ఏజంట్లు కావలెను. మా ఉచిత నమూనాలు, కాటలాగు, పూర్తి నిడుపుగల కాంటిక్స్‌కు వ్రాయండి:

Arvind Agencies (A. P. M. 44)
P. O. Box 1408, Delhi—6.

వాయిదాలచెల్లింపుపై ట్రాన్సిస్టర్



"ఎక్‌కార్ 68" రు. 320 వెలగల ప్రఖ్యాత 3 బ్యాండ్ ఆల్ వర్ల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్‌ను వెలకు రు. 10 వంతున చెల్లించేస్థితిని పొందండి. ప్రతి గ్రామములకు, నగరములకు పంపగలము.

Japan Agencies (E-10)
P. B. 1194, Delhi—6.

ఉచితము! ఉచితము!! ఉచితము!!!

తెల్లమచ్చలకు ఉచిత వైద్యము

శక్తివంతమైన మా ఆయుర్వేద అవుషధము "SWETARI" తెల్ల మచ్చలను కొద్దిరోజులలో తొలగించును. పాంఫిక సంక్షేమం కొరకు 1000 రోగులకు ఒక్కొక్క ప్యాకెట్ ఉచితంగా ఇవ్వబడును. వెంటనే వ్రాయండి.

Sri Krishna Chandra Vaidya
(A.P.D.) P.O. Katrisarai (Gaya)

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముఖ్య రిజిస్టర్‌లో గల (రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా మినహాయింపు) వాటాదారుల యొక్క సాధారణ సమావేశము ఈ క్రింది వ్యవహారములను నిర్వహించుటకు గాను బొంబాయి, ఆహ్మదాబాద్‌లో ఏరిలోగల స్థానిక ప్రధాన కార్యాలయములో 29 జనవరి 1969 తేది బుధవారం సా. 4 గంటలకు జరుగునని ఇందు మూలముగ నోటీసు ఇవ్వడమైనది.

"సెంట్రల్ బోర్డులో డైరెక్టర్లుగనుండిన శ్రీయుతులు శ్రీ జె. డి. చోక్సీ, ప్రతాప్ పిన్ మాథుర్‌దాస్‌ల తమ డైరెక్టర్ల పదవులకు రాజీనామా యిచ్చిన కారణముగా వారి స్థానమునే 1955 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టము యొక్క సెక్షను 19 (1) (సి) నుపరించి సెంట్రల్ బోర్డుకు యిద్దరువ్యక్తులను డైరెక్టర్లుగ ఎన్నుకొనుట.

(సం.) వి. టి. థెహెడియా,
చైర్మన్.

మదరాసు రేసులు 1968-69

బుధవారం, 1 జనవరి 1969
* ది గోల్డ్ ఇండియా కప్
* ది హైదరాబాదు గోల్డు కప్
ది డిస్‌రోజ్ కప్

పుస్తకములు

5 పుస్తకముల సెట్టు రు. 5—50
(1) కొక్కోక శాస్త్రం (2) సుభాషిత (3) చుంబన పద్ధతులు (4) 84 ఆసనములు (5) రహస్య పాటల్బుం. ఒక్కొక్క పుస్తకం, రు. 2/— పోస్టేజి, ప్యాకింగు అదనం. ఇంగ్లీషులో వ్రాయండి.

SULEKHA TRADERS,
(WAT-7) Beat No. 13, Aligarh.

హోమియోపతి

ఇంగ్లీషులోను తెలుగులోను హోమియోపతి వైద్యంపై పెద్దపుస్తకాలు ఇవ్వబడును. వైద్యం చేయుటకును, ప్రతిరోగికు స్పెసిఫిక్‌ను సంపాదించి సంపాదించుటకును యిది పెట్టికి ఉపయోగిస్తుంది. విద్యార్థులుగల తెలుగు ప్రిస్క్రిప్షన్ కొఱకు ఆదివారము వ్రాయండి.

ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీస్,
6, స్ప్రింగర్ స్ట్రీట్, మద్రాసు-1.

పాదాలలో మేకులా?

శాంతపరచుడు పాదాలలోని మేకులను వేళ్లలో పొగాట్టి నొప్పులు పరమ పై పూతమందు వెల రు. 3/-
స్వయంగా లేక వి.పి.పి. ద్వారా పొందవచ్చును.
శ్రీ అంబికా మెడికల్ హాల్
పి.బి. నెం. 300, 19, కుమరప్పముదలి వీధి, (మురుగన్ టూ కీల్ పలీసం) మద్రాసు-1. ఫోన్: 37533.

1969 లో మీ అదృష్టము



మీరు ఒక పోస్టుకార్డుమీద యే వృత్తము పేరునైనా వ్రాసి, మీ అడ్రసు తెలుపండి. మేము మీకు రాబోవు వత్సరం వెలలోజరుగు ముఖ్య సంఘటనలు అనగా వ్యాపారంలో లాభ నష్టాలు, సర్వీసులో ప్రమోషన్ & ట్రాన్సఫరు, పిల్లల జననం, వివాహం మొదలగు సంతోషకర మరియు చెడు నక్షత్రాలకు శాంతిచేసుకొను విధానములు రు. 1—25 లకే పంపెదము. పోస్టేజీఅదనం. ఒకదఫాచూచినతృప్తిచెందగలరు.

PT. DEV DUTT SHASTRI
RAJ JYOTSHI (A.P.M)
P.B. 86 JULLUNDUR CITY

హైవే డ్రైవర్ ఎక్కువ బరువును తోలగలడు

డన్‌లప్ హైవే టైరులను వాడితే ప్రతి ట్రిప్పుకు మీరు ఎక్కువ లాభం సంపాదించవచ్చు. ఈ టైరులకు అదనపు హెవీ డ్యూటీ కేసింగ్ వున్నందున అవి ఎక్కువ బరువును మోయగలవు కనుక ఎక్కువ లాభాలు తీయవచ్చు. డన్‌లప్ టైర్ విశిష్టమైన ప్రత్యేక పద్ధతిలో తయారుచేయబడినందున ఎంత దూరం ప్రయాణంచేసినా అవి పేడెక్కవు. అందుచేత మధ్యలో ఆగి కాలాన్ని వ్యర్థపరచవలసిన అవసరం వుండదు. అదనపు హెవీ డ్యూటీ కేసింగ్ ఎక్కువసార్లు రీట్రెడ్‌లు చేయడానికి అనుకూలమైనది కూడా.

డన్‌లప్ హైవే

ఇప్పుడు అదనపు హెవీ డ్యూటీ కేసింగ్‌తో

గట్టిదేగాక, నడిచినంతసేపు వేడెక్కకుండా వుండేది

DGC-43 TEL

మతాంతీకరణ సాగితే 'క్రిస్టియన్‌స్థాన్' ఉద్యమంతధ్యం

జగ్‌జీవన్‌రామ్ హెచ్చరిక: అనంతపురంలో అఖిలభారత దళితజాతుల 19వ మహాసభ ప్రారంభం

అనంతపురం, డిసెంబర్ 29:

హరిజనులను క్రైస్తవులుగా మార్చడం ఎన్నుతం మాదిరిగా కొనసాగితే, భారతదేశంలో "క్రిస్టియన్ స్థాన్" ఏర్పాటు చేయాలని మరో 10-15 ఏళ్ళలో కోరడం తప్పదని కేంద్ర ఆహార శాఖామంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ అఖిల భారత దళిత జాతులలోగ 19 వ మహాసభలో మాట్లాడుతూ హెచ్చరించారు.

శ్రీ జగ్జీవన్‌రామ్ నిన్న ఇక్కడ ఈ మహాసభలో మాట్లాడుతూ, ఇటీవల కొన్ని సంవత్సరాలుగా, హరిజనులను క్రైస్తవులుగా మార్చడం మిషనరీల కార్యకలాపాలు చాలా హెచ్చుగా ఉన్నాయన్నారు. ఈ మార్పిడి త్వరలో దేశానికి ఒక పెద్ద జాతీయ సమస్య కాగలదన్నారు.

హిందూమతానికే ప్రమాదం వాటిల్లుతోందని, షెడ్యూల్డు తరగతుల వారిని దోపిడీ చేస్తున్న సవర్ణ హిందువులు గుర్తించాలని కేంద్రమంత్రి అన్నారు.

ఈ మహాసభకు వివిధ రాష్ట్రాల నుంచి మాత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు సహా ఆరువందల మందికిపైగా ప్రతినిధులు హాజరయినారు. ఈ సభ నేడు కూడా జరుగుతుంది.

అస్పృశ్యతను నివారించి గ్రామాలన్నిటిలోని మంచినీటి బావులను సమిష్టి బావులుగా చేయాలనీ, దళిత జాతులవారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలనీ, లేకపోతే గ్రామీణ ప్రాంతాలలో పరిస్థితి మన చేయి దాటి పోవచ్చునని శ్రీ జగ్జీవన్‌రామ్ అన్నారు. కుల, మతాలతో నిమిత్తము లేకుండా అందరికీ, దేశంలోని గ్రామాలలో గల మంచినీటి బావులు వినియోగపడాలనీ, అలా వినియోగంగాని బావులుగల గ్రామాలు ఉండరాదనీ రాజకీయ పార్టీలన్నీ తీర్మానించుకోవాలన్నారు. బ్రాహ్మణులైనాసరే, హరిజనులైనాసరే గ్రామాలలో పాత ఇంటిస్థలం లేని కుటుంబం ఏదీ ఉండరాదన్నారు. బాసవన్నాని గాంధి శత జయంతి సంవత్సరంలో నిర్మూలించాలని మనం అంతా నిశ్చయించుకోవాలన్నారు.

బావులను హరిజనులు కూడా ఉపయోగించేటట్లు తీవ్రమైన కృషి చేయడానికి ఈ శతజయంతి సంవత్సరంలో దేశవ్యాప్తముగా ఒక పక్షాన్ని నిర్వహించాలని కేంద్ర మంత్రి సూచించారు.

ఈ ఇరవయ్యవ శతాబ్దంలోకూడా భారతదేశంలో అస్పృశ్యత ఉన్నదని వూహించడం నమ్మశక్యం కాదన్నారు. కేవలం హరిజనులు కావడంవల్ల వారిని హత్య చేస్తున్నారనీ, నానా హింసలు పెడుతున్నారనీ కూడా నమ్మలేమన్నారు. మన సంఘ మంతా జాతీయ మానవతా సంఘంగా మారేవరకు హిందువులలో ఉన్నత బావాలు గలవారు, హరిజనులు "విముక్తి పోరాటాన్ని" నడపాలన్నారు. కుల ప్రసక్తి లేని ప్రజాస్వామ్య సోషలిజాన్ని స్థాపించడానికి దళిత జాతులు ముందుకు రావాలన్నారు.

"మీ అభివృద్ధి మీపైనే ఆధారపడి ఉంది. మేల్కొని, అందుకు కృషి చేయండి. ఉపన్యాసాలు చేసే రోజులు పోయాయి. ఇప్పుడు కార్యాచరణయే కావాలి. శతాబ్దాలుగా మీరు అన్యాయాలకు గురి అవుతున్నారు. భారతదేశంలో ఏడున్నర కోట్ల మంది షెడ్యూలు జాతులవారున్నారు. వారి అభివృద్ధి కోసం, వీరిలో కొన్ని వేలమంది చనిపోయినా సరవాలేదు. మీ త్యాగాన్ని భావితరాలవారు గుర్తుంచుకొంటారు" అన్నారు శ్రీ జగ్‌జీవన్‌రామ్.

అంతకుముందు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప చేసిన ప్రకటనను శ్రీ జగ్జీవన్‌రామ్ ప్రస్తావించి ఇలా అన్నారు:

"గాంధి శతజయంతి సంవత్సరంలో అస్పృశ్యతను నిర్మూలించాలని గోవాలో జరిగిన కాంగ్రెస్ మహాసభ తీర్మానానికి ప్రజలు మంచి ఎలాంటి సమాధానం ఇస్తుందో వేచి చూడదలిచాను. అస్పృశ్యతా నివారణకు సంబంధించి కనీసం రెండు కార్యక్రమాలనయినా అమలుచేయండి, మొదట ఇళ్ల స్థలాలను ఇవ్వండి.

"షెడ్యూల్డు తరగతులవారు తమ హక్కులను, ప్రత్యేక సౌకర్యాలను చాలా జాగ్రత్తగా చూసుకోవాలి. వీటిలో ఏవయినా లోపాలు జరిగితే, వాటిని ఎత్తి చూపాలి." అన్నారు

హరిజనులను హత్యచేయడం, హింసించడం జరుగుతున్నట్లు వచ్చే ప్రతివార్త తమకు ఆశను రేకెత్తిస్తోందంటూ, హరిజనులు మేల్కొనడం, తమ హక్కులు న్యాయంకోసం ఎలాంటి త్యాగాలకైనా వారు సిద్ధంగా ఉన్నారనీ అన్నారు.

"ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లలో జరిగిన సంఘటనల వంటివి ఇంకా జరగవచ్చు. సవర్ణ హిందువుల మనస్సులోనికి నాటుడానికి ఎక్కువమంది హరిజనులు చనిపోవలసి రావచ్చు. అది చారిత్రాత్మక సందేశం విముక్తికి అభివృద్ధికి ఎగిసి ధగ చెల్లించాలి. అప్పుడే విముక్తికి దీరు దగ్గరపడుతారు. ఈ విముక్తి ఉద్యమంత్వరితగతిని నడిపే పాత్రధారులు షెడ్యూల్డు జాతులవారిదే. ఈ విషయంలో నేడు రైతు కృషి చేయదలచాను. ప్రతిగ్రామంలోను అన్ని షెడ్యూల్డు తరగతులనుంచి మాత్రమే కాక, అన్ని కులాలవారినుంచి విముక్తి సంఘాలు ఏర్పాటు చేయాలి. ఆర్థికాది పరిస్థితులలో హరిజనుల మాదిరిగా అనేక కులాలవారున్నారు. వారిని కూడా ఈ ఉద్యమంలో కలుపుకోవాలి. హరిజనులకు విముక్తి అంటే, మానవ విలువలకు విముక్తి చేకూరినట్లే." అన్నారు శ్రీ జగ్‌జీవన్‌రాం.

ఈ మహాసభను కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప ప్రారంభిస్తూ, హరిజనులను తప్పుడు త్రోవ పట్టించాలని కమ్యూనిస్టులు, ఇతర శక్తులు ప్రయత్నిస్తున్నాయని చెప్పారు. అందువల్ల కమ్యూనిస్టులను, ఇతర శక్తులను విడనాడాలని దళితజాతులను హెచ్చరించారు.

దళిత జాతులకోసం తాము భూమి చేయగలమనీ, అన్యాయాలను తొలగించడానికి తాము ప్రాణాలను కూడా విడనాడగలమనీ అన్నారు.

షెడ్యూల్డు తరగతులవారికి న్యాయం కలుగజేయడంలో తమ పార్టీ ఎలాంటి పని కైనా సిద్ధంగా ఉన్నదని కాంగ్రెస్ అధ్యక్షుడు చెప్పారు.

హరిజనులకు ప్రవేశంలేని హోటళ్లకు, సంస్థలకు ఆర్థిక సహాయం చేయడాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు విరమించాలని ఆయన సూచించారు.

అంతకు ముందు అధ్యక్షత వహించిన శ్రీమతి బి. రుక్మిణీదేవి స్వాగతం చెబుతూ ఇరవై సంవత్సరాల స్వాతంత్ర్యం తర్వాత కూడా హరిజనులపై అమానుష చర్యలు విపరీతంగా తగ్గలేదన్నారు. గ్రామాలలో పంచాయతీరాజ్య వ్యవస్థ తర్వాత, ఈ దారుణాలు మరింత హెచ్చాయన్నారు. తమ తమ కక్షలను సాధించుకొనడానికి రాజకీయ పార్టీలు హరిజనులను ఉపయోగించు కుంటున్నాయన్నారు.

కృష్ణా జిల్లాలోని కంచికచర్ల సంఘటనకు అసలు కారణం ఇదే అన్నారు. అనంతపురం జిల్లాలో జలాల్పూర్ సంఘటనకు, తిమ్మాపురంలో కోతిపై ఒక హరిజనుని స్నానం చేయించడానికి కూడా ఇదే కారణమన్నారు. సవర్ణ హిందువులు తమ ఆటంక దోరణిని విడనాడి, సర్వమానవ సౌభ్రాతృత్వ దృష్టిని అలవరచుకొన్నపుడు మాత్రమే హరిజనులు తక్కినవారితో సమానంగా జీవించగలరన్నారు.

మహాసభ జయప్రదం కావాలని కోరుతూ ఉప రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి, కొందరు కేంద్ర మంత్రులు, హర్యానా, గుజరాత్ మహా రాష్ట్రాల సభాపతుల సందేశాలు పంపారు.

రాజాజీ ప్రతిపాదన విపరీతమైనది

న్యూఢిల్లీ, డిసెంబరు 29: అమెరికా, రష్యా, బ్రిటన్‌ల సంయుక్తంగా నాయకులచే కంట్రోలు బోర్డు ద్వారా 10 సంవత్సరాల పాటు కాశ్మీరు పరిపాలనను నిర్వహించాలని స్వతంత్ర పార్టీ వ్యవస్థాపకుడు రాజాజీ చేసిన సూచన విపరీతమైనదని కాశ్మీరు ముఖ్యమంత్రి శ్రీ జి. ఎం. సాదిక్ నిన్న విమర్శించారు.

పి.టి.ఐ. విలేకరితో శ్రీ సాదిక్ ప్రసంగిస్తూ "ఇది ఆచరణీయమైన రాజకీయ సూచన కాదు. ఏ ప్రభుత్వము ఇట్టి సూచన గూర్చి తలపోయజాలదు." అని అన్నారు.

గత నాలుగు రోజులలోనూ ప్రధాని, దేశ వ్యవహారాల మంత్రి ప్రణాళికా సంఘాలతో శ్రీ సాదిక్ చర్చలు జరిపారు.

కాశ్మీరులో పరిస్థితి ఇప్పుడు ఎంతో బాగున్నదని, మిగిలిన ప్రాంతాలలో పోల్చి చూస్తే కాశ్మీరులో పరిస్థితి ఇప్పుడు సంతోషదాయకంగా వున్నదని శ్రీ సాదిక్ అన్నారు. 1953 నుండి ఇంతవరకు రాష్ట్ర పరిస్థితి ఇంతబాగుగా ఎన్నడూ లేదు అని ముఖ్యమంత్రి అన్నారు.

కాశ్మీరులో మంత్రి డి. పి. ధర్‌ను సోవియట్ యూనియన్‌లో భారత రాయబారిగా నియమించిన ఫలితంగా రాష్ట్ర మంత్రి వర్గంలో మార్పులు సంభవమా అని ప్రశ్నించగా కాలక్రమేణ కొన్ని ఏర్పాట్లు జరుగక తప్పదనీ, అప్పుడు మంత్రివర్గ పునర్నిర్మాణంపై పరిశీలన జరుగుతుందనీ ఆయన చెప్పారు.

గజేంద్ర గడ్కారి సంఘం చేసిన సిఫార్సులను అమలు చేయటంపై వేసిన ప్రశ్నలకు ప్రముఖంగా సమాధానం చెబుతూ ఆ నివేదికపై ప్రభుత్వంలో పరిశీలన జరుగుతున్నదనీ దీనిపై త్వరలో నిర్ణయం జరుగుతుందనీ శ్రీ సాదిక్ అన్నారు.

ప్రస్తుతం తాము ఢిల్లీలో జరిపిన సంప్రదింపులు పూర్తిగా ఆర్థిక విషయాలకు చెందినవని శ్రీ సాదిక్ చెబుతూ నాల్గవ ప్రణాళికలో కాశ్మీరుకు కేటాయించిన 145 కోట్లు ఏ మాత్రం సరిపోదని ఆయన చెప్పారు.

ఈ చర్చలలో పాల్గొన్న కాశ్మీరు ఆర్థిక మంత్రి శ్రీ జి. ఎల్. డోగ్రా ప్రసంగిస్తూ కొండ ప్రాంతాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

మూలన సంవత్సర సందర్భంగా తంతి తపాలాశాఖ పక్షుల బొమ్మలతో విడుదలచేస్తున్న స్టాంపులు. ఇందులో నీలకంట పక్షిబొమ్మ గల 20 పైసలస్టాంపు, వడ్రంగిపిట్ట బొమ్మగల 50 పైసలస్టాంపు, దవళికబొమ్మగల రూపాయిస్టాంపు, శకర్‌ఖోరపక్షిగల రెండు రూపాయలస్టాంపు వున్నాయి.

కేంద్రంతో కాంగ్రెసు ప్రభుత్వం సుస్థిరత

ప్రధాని ఉద్ఘాటన: ప్రతిపక్షాల ఎత్తులకు పలించేది లేదని హెచ్చరిక

ఆలహాబాద్, డిసెంబరు 29:

తమ ప్రభుత్వం సుస్థిరంగాను, పటిష్టంగాను కిలదని ఎవరూ తమ ప్రభుత్వాన్ని కదిపలేరని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ఇక్కడి జరిగిన బహిరంగ సభలో ప్రకటించారు.

ఎన్నికల ప్రచారం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుచేసిన బహిరంగ సభలో శ్రీమతి గాంధి ప్రసంగిస్తూ ఇంకా ఇలా చెప్పారు.

"వచ్చే ఫిబ్రవరిలో జరుగనున్న మధ్యంతర ఎన్నికలలో రాష్ట్రాలలో ఏ పార్టీ అధికారంలోకి వస్తుందన్న సమస్యలో మాకునిమిత్తం లేదు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ప్రజలకు, దేశానికి సేవ చేయాలి.

"ప్రతి రోజు ఎవరో ఒకరు ప్రదర్శన జరపడం ఒక 'న్యూసెన్సు'గా తయారయింది. ఇది ఒక తమాషాగా మారింది. మనం బ్రతికి ఉన్నంతవరకూ ఇలాంటి దుష్చర్యలను అనుమతించకూడదు.

"కొన్ని ప్రతిపక్షాలు తమ బలాన్ని గురించి అతిగా చెప్పుకుంటున్నాయి. కాని ఇలాంటి ప్రతిపక్షాలలో ఒకటైన ఎస్.ఎస్.పి. కి ఎంత బలం ఉన్నదో ఇంతకుముందే చూచాను. (ప్రధానమంత్రి ఎదుట ఎస్.ఎస్.పి. వారు సత్ల జండాల ప్రదర్శన జరిపారు).

ఈ ప్రదర్శకులలో కొందరు నను కలుసుకుని ఉపాధ్యాయుల కోర్కెల గురించి మాట్లాడారు. వారు నాకు మెమొరాండం ఇస్తామన్నారు. అదే సమయంలో నన్ను ఉద్దేశించి 'వెనక్కి పో, వెనక్కి పో' అంటూ అదే పనిగా నినాదాలు చేశారు. ఈ అరుపులు, కేకలు నిత్యకృత్యమైనాయి. ఈ పరిస్థితి పార్లమెంటులోకూడా దాపురించింది. భారత ప్రజలు ఈ పరిస్థితిని సహించరని నమ్ముతున్నాను.

ఇతర దేశాలలోకూడా ప్రజలు తమ ఇక్కట్లను బహిర్గతం చేస్తున్నారు. కాని ఈపద్ధతిలో కాదు. దేశం పేదరికంలో ఉన్నప్పుడు ప్రజలు పరస్పరం సహకరించుకొని అభివృద్ధికి మార్గం వేయాలి.

ఏది ఏమైనా ఇలాంటి ప్రదర్శనలకు, బెదరింపులకు నేను లొంగేది లేదు. దేశానికి, ప్రజలు ఏది మంచిది అని నేను భావిస్తే అదే చేస్తాను. రుజు మార్గాన్ని విడనాడేది లేదు. ఎన్నటికీ విడనాడబోను.

కేవలం నినాదాలు చేయడంద్వారా విప్లవం తేవచ్చునని కొన్ని పార్టీలు భావిస్తున్నట్లు కనపడుతోంది. వారు పూర్తిగా పొరబడుతున్నారని చెప్పాలి. కష్టించి పని చేయడం, సాహసం, త్యాగంద్వారానే విప్లవాలు వస్తాయి.

సరిపద్దులపై ఏదైనా దాడి చేస్తే మాత్రం సహించేదిలేదు. వెంటనే తగిన సమాధానం చెప్పితీరుతాము.

సత్ల జెండాల ప్రదర్శన

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి "ఆనంద భవన్"వద్దకు రాగానే, సంయుక్త సోషలిస్టు పార్టీ కార్యకర్తలు సత్ల జెండాలతో ప్రదర్శన జరిపారు.

ప్రధాని బహిరంగ సభకు వెడుతుండగా ప్రదర్శకులు రోడ్డుకు అడ్డంగా నిలబడి కార్లను ఆపివేశారు. ఉపాధ్యాయుల జీతనాతుల విషయంలో కొఠారి కమిషన్ సిఫార్సులను ప్రభుత్వం అమలు జరపాలని కోరుతూ ప్రదర్శకులు, ప్రధానికి మెమొరాండం సమర్పించారు. ఈ ప్రదర్శనకు యు. పి. ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ ధరమ్‌వీర గోస్వామి నాయకత్వం వహించారు.

'ఇందిరాగాంధి తిరిగిపో' 'కాంగ్రెసు పాలన నశించాలి' అంటూ ప్రదర్శకులు నినాదాలు చేశారు.

ప్రధాని ఎన్నికల పర్యటన ఖర్చులపై విమర్శ

ఇటీవల ఎన్నికల ప్రచారానికై ప్రధాని చేపిన పర్యటనలో భారీమొత్తాన్ని ఖర్చు పెట్టటాన్ని శ్రీ భూపేష్‌గుప్తా విమర్శించారు.

ఇటీవల పశ్చిమ బెంగాల్‌లోని ఖరగ్‌పూర్‌లో ఎన్నికల సభలో ప్రసంగించటానికి ప్రధాని వెళ్ళినప్పుడు సుమారు 2 లక్షల రూపాయలు ఖర్చుపెట్టినట్లు ఆయన అన్నారు. ఆ సభలో ఆమె 20 నిముషాలసేపు మాట్లాడారు. అయితే 8 వేల మంది పోలీసులు అక్కడ హాజరుగా వున్నారు అని శ్రీ గుప్తా అన్నారు

శ్రీ లోక్‌నాథమిశ్రా (స్వ): సభలో వున్న వాళ్లంతా పోలీసులే అంటారా?

శ్రీ భూపేష్: అలాఅని నేనుఅనటంలేదు. అక్కడ పోలీసులు యితరులు కూడావున్నారు. అయితే ఎన్నికల ప్రచారానికి ప్రధాని వెళ్లి రూపొందడమే అనువూనం అని శ్రీ గుప్తా అన్నారు. వార్షిక ప్రణాళికలు మనకు తప్పవని ఆయన అన్నారు.

శ్రీ మొరార్జీదేశాయ్, శ్రీ కాంతిలాల్ దేశాయ్‌లపై పెట్టిన ఆరోపణపై ప్రధాని ఒక ప్రకటన చేయాలని సీతవాద కమ్యూనిస్టు నాయకుడు కోరారు.

వ్యవసాయధరల సంఘం నిర్ణయించిన ధరలు రైతులకు ఏ మాత్రం లాభసాటి కానంతగా తక్కువగా వున్నాయని శ్రీ జి. ఆర్. గాడ్గిల్ (కాం) విమర్శించారు.

ఢిల్లీనగరం అభివృద్ధికై కేంద్రం తగినంతగా సహాయం చేయటం లేదని డా: భాయ్ మహావీర్ (జనసంఘం) ఆరోపించారు.

ప్రభుత్వం వార్షిక ప్రణాళికలు చేయుతున్నదంటూ తమ పార్టీ చెప్పిన జోస్యం నిజం అవుతున్నదని స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ లోక్‌నాథమిశ్రా అన్నారు.

కాశ్మీరును అమెరికా, రష్యా, బ్రిటన్‌లకు కలసి కొంతకాలం పరిపాలించాలంటూ రాజాజీ చేసిన సూచనను కాంగ్రెస్ సభ్యుడు శ్రీ చంద్రశేఖర్ నిశితంగా విమర్శించారు.

కాశ్మీర్‌పై రాజాజీ చేసిన స్వతంత్రపార్టీ విధానం కాదని శ్రీ లోక్‌నాథమిశ్రా (స్వ) అన్నారు.

ఈ అంశంపై స్వతంత్రపార్టీ ఒక ప్రకటన జారీచేయాలని శ్రీ భూపేష్‌గుప్తా కోరారు

లోకసత్తా, జనసత్తా పత్రికలకు బుణాలు

రాజ్యసభలో నిశిత విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబరు 29: జనసత్తా, లోకసత్తా వారపత్రికలకు నుంజారు కేసిన 25 లక్షల రూపాయల బుణాన్ని ప్రభుత్వం ఉపసంహరించు కున్నదా అన్న ప్రశ్నకు సూటిగా సమాధానం చెప్పాలని న్యాయసభలో నిన్న సీతవాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్‌గుప్తా, ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ ఎ. డి. మణి గట్టిగా కోరారు.

వార్తాపత్రికల స్వాతంత్ర్యానికి భంగం కలుగుతుంది కాబట్టి వార్తాపత్రికలకు ప్రభుత్వం బుణాలను నుంజారు చేయరాదని ప్రెస్‌కౌన్సిల్ నిర్ణయించినట్లు వారు చెప్పారు. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం ఆమోదించిందా లని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

'హితవాద' పత్రిక సంపాదకుడు శ్రీ ఎ. డి. మణి ప్రసంగిస్తూ, ప్రభుత్వం నుండి బుణం పొందటానికంటే పత్రికలను మూసివేయటానికే తాము సంసిద్ధులమని అన్నారు.

జనసత్తా, లోకసత్తా పత్రికలకు బుణాన్ని ముచ్చిచేతాలు కాల్చుకున్న ప్రభుత్వం యికపై ఏపత్రికకు బుణం యివ్వబోమని హామీయిస్తుందా అని శ్రీమణి కోరారు. జనసత్తా పత్రిక ఆర్థిక యిబ్బందులలో పడిందని ప్రభుత్వం ఏ విధంగా అనుకొన్నదని ఆయన ప్రశ్నించారు. బుణసహాయం చేయాలని ఒక పారిశ్రామికవేత్త అనంతరం, దానినిఅమలుచేసే క్లిష్టత బాధ్యతను ప్రెస్‌కౌన్సిల్‌కు ఎందుకు అప్పగించారని ఆయన అడిగారు.

ప్రధానమంత్రికి పత్రికా సంబంధాల సలహాదారుగా పనిచేస్తున్న వ్యక్తిని ఢిల్లీలో ఒక దిన పత్రికకు ప్రధాన సంపాదకుడిగా నియమించే ప్రతిపాదనపై సక్రమంగా విచారణ జరపాలని శ్రీ భూపేష్‌గుప్తా కోరారు

ప్రధాని ఎన్నికల పర్యటన ఖర్చులపై విమర్శ

ఇటీవల ఎన్నికల ప్రచారానికై ప్రధాని చేపిన పర్యటనలో భారీమొత్తాన్ని ఖర్చు పెట్టటాన్ని శ్రీ భూపేష్‌గుప్తా విమర్శించారు.

ఇటీవల పశ్చిమ బెంగాల్‌లోని ఖరగ్‌పూర్‌లో ఎన్నికల సభలో ప్రసంగించటానికి ప్రధాని వెళ్ళినప్పుడు సుమారు 2 లక్షల రూపాయలు ఖర్చుపెట్టినట్లు ఆయన అన్నారు. ఆ సభలో ఆమె 20 నిముషాలసేపు మాట్లాడారు. అయితే 8 వేల మంది పోలీసులు అక్కడ హాజరుగా వున్నారు అని శ్రీ గుప్తా అన్నారు

శ్రీ లోక్‌నాథమిశ్రా (స్వ): సభలో వున్న వాళ్లంతా పోలీసులే అంటారా?

శ్రీ భూపేష్: అలాఅని నేనుఅనటంలేదు. అక్కడ పోలీసులు యితరులు కూడావున్నారు. అయితే ఎన్నికల ప్రచారానికి ప్రధాని వెళ్లి

మైసూరు గవర్నమెంట్ సిల్కు వీవింగ్ ఫ్యాక్టరీ
మానంతోడి రోడ్ :: మైసూరు-4

ప్రకటన

సంక్రాంతి మరియు క్రిస్‌మస్ కొరకు
గొప్ప తగ్గింపు ధరలకు అమ్మకము
ప్రత్యేక రిబేటు 15% నుండి 45% వరకు
మైసూరు-4, మానంతోడి రోడ్ యందలి ఫ్యాక్టరీ ఆవరణలోని షో రూము వద్ద మైసూరు ప్రభుత్వ అసలు సిల్కు చీరలు మాత్రమే లభించును.
మా యితర షో రూముల వద్ద కూడ
15% తగ్గింపు ధరలకు లభించును.
ఈ క్రింది మా షో రూములను దర్శించండి:-
1) మైసూరు గవర్నమెంటు సిల్కు వీవింగ్ ఫ్యాక్టరీ, సేల్సు & షో రూం, మానంతోడి రోడ్, మైసూరు-4.
2) మైసూరు గవర్నమెంటు సిల్కు వీవింగ్ ఫ్యాక్టరీ, సేల్సు & షో రూం, కే. ఆర్. సర్కిల్, విశ్వేశ్వరయ్య బిల్డింగ్, మైసూరు.
3) మైసూరు గవర్నమెంటు సిల్కు వీవింగ్ ఫ్యాక్టరీ, సేల్సు & షో రూం, గుప్తా మార్కెట్, కెంపెగౌడా రోడ్, బెంగుళూరు-9.
4) మైసూరు గవర్నమెంటు సిల్కు వీవింగ్, ఫ్యాక్టరీ, సేల్సు & షో రూం, అజ్ కార్నర్, మైలాపూరు, మద్రాసు-4.
5) మైసూరు గవర్నమెంటు సిల్కు వీవింగ్ ఫ్యాక్టరీ, స్టాల్ నెం. 32, ఆల్ యిండియా ఖాదీ స్వదేశీ & యిండస్ట్రియల్ ఎగ్జిబిషన్ 68-69, తేనాంపేట, మద్రాసు.
జనరల్ మేనేజరు,
గవర్నమెంటు సిల్కు వీవింగ్ ఫ్యాక్టరీ, మైసూరు-4.

ఆర్.ఎస్.ఎస్‌తో సంబంధాలను జనసంఘ్ త్రెంచుకోవాలి

జయప్రకాష్ సూచన: కుల, మత తత్వాలు దేశానికి ప్రమాదకరమని సంజీవయ్య

న్యూఢిల్లీ, డిసెంబరు 29: ఆర్. ఎస్. ఎస్.తో జనసంఘ్‌కు చాలా గట్టి సంబంధాలు ఉన్నాయనీ, ఈ సంబంధాలను త్రెంచుకుంటే తప్ప జనసంఘ్ చెప్పే లౌకిక వాదాన్ని శ్రద్ధగా తీసుకొనడం కుదరదనీ సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాష్ నారాయణ్ చెప్పారు.

మత తత్వానికి వ్యతిరేకంగా సంప్రదాయక విరోధి సంఘం నిన్న ఇక్కడ ఏర్పాటు చేసిన రెండవ జాతీయసభలు శ్రీ జయప్రకాష్ అధ్యక్షత వహిస్తూ ఆధునిక శక్తుల అశ్లేషణం వల్ల ఆర్. ఎస్. ఎస్. ముందంజ వేసినట్లు కనిపిస్తున్నదనీ, కాని ఇప్పుడిది తెరమరుగుకు పోయి, భారతీయ జనసంఘ్‌ను కంట్రోల్ చేసే నిజమైన శక్తిగా అవతరించిందనీ అన్నారు. ఒక రాజకీయ సంస్థను తన ఇష్టం వచ్చినట్లుగా మార్చేశక్తిగా ఉన్నంత కాలం, ఆర్. ఎస్. ఎస్.ను సాంస్కృతిక సంస్థగా పరిగణించే వీలు లేదన్నారు.

ఆర్. ఎస్. ఎస్. నిజంగా దేశ క్షేమాన్నే కాంక్షిస్తే, సంకుచితమైన హైందవ వ్యవస్థ నుంచి, జాతీయ భారతీయ వ్యవస్థగా రూపొందిన అన్ని కులాల వారికి, మతాలవారికి ప్రవేశాన్ని కలుగజేయాలనీ, వారిని ప్రముఖ నాయకులుగాను, భారత దేశానికి విదేయులుగాను ఉండే పౌరులుగా శిక్షణ ఇవ్వాలనీ అన్నారు. కాని ఆర్. ఎస్. ఎస్. తన ప్రస్తుత విధానాలే అనుసరిస్తూ మందదుగ్గునేస పక్షంలో, హిందూ ధర్మాన్ని కాక, జాతీయ పురాణంలో నాశనం చేయగలదన్నారు.

ముస్లింలోని మత తత్వాన్ని ప్రస్తావించి, ఇది ముస్లింలకు, దేశానికి కూడా ప్రమాదకారిగా పరిణమిస్తున్నదని శ్రీ అతను ప్రకాష్ చెప్పారు.

బాలకేశ్వాన్, భారత చరిత్రను హైందవ చరిత్రలో సమానంగా చేయాలని చూడడం, భారతదేశ గొప్పతనాన్ని, భారత చరిత్ర, సాంస్కృతిక గొప్పతనాన్ని లుప్తంగా పట్టించడమే అన్నారు. ఎలాంటి వారు నిజంగానాలాంటి తత్వానికి, హిందువులకు శత్రువులన్నారు.

కుల, మత తత్వాలు: సంజీవయ్య హెచ్చరిక

అంతకు ముందు కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య మాట్లాడుతూ, దేశ ఐక్యతకు, భద్రతకు మత తత్వం ఎంత ప్రమాదకరమో, కులతత్వం కూడా అంత ప్రమాదకరమన్నారు. హిందూ, ముస్లిం [illegible] కెంటికీ గట్టిగా [illegible]

[illegible] కోరుతున్నామంటూ, అయితే మతానికి స్థానం లేదని తమ భావం కాదనీ, లౌకిక విధానం అంటే అన్ని మతాలను గౌరవించడం, పరస్పర విశ్వాసంతో వ్యవహరించడం అన్నారు.

దేశంలో అనైక్యతత్వానికి మత తత్వశక్తులే బాధ్యత అంటూ, ఆ విధంగా దేశ భద్రతకే ప్రమాదం వాటిల్లుతోందన్నారు. దేశంలో చరికలు ఉంటే, బయటి దేశాల దురాక్రమణకు మంచి అవకాశమనీ, ఇది ఈ దశాబ్దంలో రెండుసార్లు—1962 లోను, 1965 లోను— జరిగిందనీ అన్నారు.

మంచి మతాచారాలను, సంప్రదాయాలను కాపాడుకోవాలనీ, చెడు ఆచారాలను నిర్మూలిస్తూ మంచి వాటి బాటికి పోరాడనీ శ్రీ సంజీవయ్య అన్నారు.

మత తత్వం సహజంగా నశించే వాతావరణాన్ని దేశంలో రూపొందించాలన్నారు.

—:—

పరిపాలనా సంస్కరణల సంఘం పని 75 శాతం పూర్తి

హనుమంతయ్య ప్రకటన

బెంగుళూరు, డిసెంబరు 29: పరిపాలనా సంస్కరణల సంఘం తన పనిలో దాదాపు 75 శాతం పూర్తి చేసిందని ఈ సంఘం అధ్యక్షులు శ్రీ కె. హనుమంతయ్య విస్తృత విలేకరుల గోష్ఠిలో తెలిపారు. ప్రభుత్వ సంస్థల ఉద్యోగులు సంబంధించిన వ్యవహారాలపై ఈ సంఘం నివేదిక జనవరి ఆరంభంలో సిద్ధం కాగలదన్నారు. జనరల్ డోరన్ శ్రీ ఆర్. కె. పాటిల్, శ్రీ నగర్ వాట్టల్ నాగప్పల్వాను పరిపాలనా సంస్కరణల సంఘం ఏర్పాటు చేసిన మూడు పరిశీలక బృందాలు ఈ విషయాలను పరిశీలించినవని, శ్రీ ఎ. డి. దేశముఖ్ నాయకత్వాన గల నలుగురు పరిశీలక బృందం సమర్పించిన నివేదిక కూడా ప్రయోజనకరం కాగలదని శ్రీ హనుమంతయ్య అన్నారు. కేంద్ర ప్రభుత్వోద్యోగులు సంయుక్త కార్యాచరణ మండలి, కేబినెట్ కార్యదర్శులు కొందరు కేబినెట్ మంత్రులనుంచి సాధ్యాలను కూడా సేకరించారు.

సత్రాలు శీఘ్రంగా విడుదల అయే విషయంలో ప్రభుత్వోద్యోగులకు సంబంధించిన సంబంధాలపై తమ సిఫార్సులను ఈ సంఘం త్వరలో ప్రభుత్వానికి సమర్పించగలదని శ్రీ హనుమంతయ్య చెప్పారు.

కామన్వెల్తు భవిష్యత్తు

కామన్వెల్తు భవిష్యత్తు దాని సభ్యుల నిర్ణయంపై ఆధారపడి వుంటుంది. కామన్వెల్తులో ఆసియా, ఆఫ్రికా దేశాలే మెజారిటీ సంఖ్యలో వున్నాయి.

కామన్వెల్తునుంచి భారత్ వైదొలగాలని మనదేశంలో కొందరు సూచిస్తున్నారు. ఇది చిన్న సమస్యకాదు. కామన్వెల్తు స్వరూపం ఇప్పుడు మారింది. అంతేకాదు. బ్రిటన్‌తో మనకు అనాదిగా వాణిజ్య సంబంధాలు వున్నాయి. ఒక దేశ బయటకు రావలసివస్తే భారత్ వెనుదీయదు.

రొడీషియా, కెన్యాలో భారతీయుల భవిష్యత్తునంటి కొన్ని సమస్యలున్నా మనకు, బ్రిటన్‌కు అభిప్రాయాభేదాలు వున్నమాట నిజమే. ముఖ్యంగా రొడీషియా సమస్యవల్ల ఆఫ్రికా దేశాలు ఆగ్రహావేశంతో వున్నాయి.

చైనా ప్రమాదం

చైనా మొన్న వాతావరణంలో హైడ్రోజన్ బాంబు ప్రయోగించింది. చైనా ప్రమాదం మనకు రోజురోజుకు హెచ్చుతున్నది. ఈ కొత్త ప్రమాదాన్ని ఎలా ఎదుర్కోవాలన్నది పెద్ద సమస్య. దీన్ని గురించి ప్రభుత్వం తీక్షణంగా ఆలోచిస్తున్నది. ఈ విషయాలన్నీ ఒక్కటి బహిరంగంగా చెప్పనీలేదు.

ఇక పాకిస్తాన్ వ్యవహారం. ఇది భారత్‌పై విషప్రచారం తీవ్రం చేస్తున్నది. హద్దు పద్దు లేకుండా నిందాప్రచారం చేస్తున్నది. ఇదేకాక జాంతో సమ